ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు

శుక్రవారం 4 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



గురి తప్పని బాణం

- జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు

8



10,11

వరలక్ష్మి వ్రతానికి సర్వం సిద్ధం

- మార్కెట్లలో సందడి

కూలిన కొమ్మమూరు కాల్వ వంతెన

తెనాలి వైపునకు వాహనాల మళ్లింపు

3

రోజుకు రూ.ఐదు కోట్లు తాగేశారు

ఇసుకకూ.. ఓ యాప్

- వారంలో అందుబాటులోకి 'మన శ్యాండ్ మొబైల్ యాప్'
- క్యాబ్ తరహాలో స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకునే సౌకర్యం
- ప్రయోగాత్మకంగా రాయపూడి, కస్తల రీచ్‌ల్లో అమలు
- బోట్స్‌మెన్ క్వారీల్లో 3 క్యూబిక్ మీటర్లకు రూ.400 ధర
- ఓపెన్ రీచ్‌ల్లో రూ.300 మాత్రమే వసూలు చేయాలి
- పట్టాభూముల్లో రూ. 150కి మించి వసూలు చేయరాదు
- విధివిధానాలను ఖరారు చేసిన జిల్లా ఇసుక టాస్క్‌ఫోర్స్ కమిటీ

20





అపార్టుమెంట్ మహిళలతో మాట్లాడుతున్న రాజకుమారి

గుంటూరులో సైకో సీఐ

- ఫ్లాటులో ఓ మహిళతో సహజీవనం
- అపార్టుమెంట్ వాసులపై దాష్టీకం
- మూడు నెలల క్రితం అరెస్టు, సస్పెన్షన్...
- తిరిగి వేధింపులు ప్రారంభం కేసు నమోదు.. అరెస్టు

మెయిన్‌లో..

జన్మభూమి కమిటీల రద్దు

- ప్రభుత్వానికి పార్టీకి చెడ్డ పేరు వస్తుందని సీఎం నిర్ణయం
- పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సేవా కార్యక్రమాలు
- పార్టీ సమన్వయ కమిటీలో చర్చించిన సీఎం చంద్రబాబు

9

అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటి సౌకర్యం

భాను వీరప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్ వాడీ కేంద్రాలకు తాగునీటి సౌకర్యం కల్పించడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. కలెక్టర్ శశిధర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలిస్తున్నాం. మొదటి దశలో సొంత భవనాలు ఉన్న అంగన్ వాడీ కేంద్రాలను ఎంపిక చేస్తున్నాం. జిల్లాలో సుమారు 650 - 700 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నివేదికలు ఇచ్చారు. ఈ కేంద్రాలకు ఆయా ప్రాంతాల్లో తాగునీటి వనరులను పరిశీలిస్తున్నాం. ప్రధానంగా మంచినీటి పథకాలు ఉంటే నీటి పంపు ఏర్పాటు చేస్తాం. పైపు లైన్లు లేకపోతే వాటిని ఏర్పాటు చేయడానికి అంచనాలు తయారు చేస్తాం. కేంద్రాల సమీపంలో ఆర్‌వో ప్లాంట్‌లు అందుబాటులో ఉంటే పైపులైను ద్వారా శుద్ధమైన తాగునీరు ఇవ్వడానికి ప్రతిపాదనలు చేస్తున్నాం. మొదటి దశలో జిల్లావ్యాప్తంగా వెంటనే అంగన్ కేంద్రాలను పరిశీలించి తాగునీటి వనరులపై నివేదికలు తెప్పిస్తున్నాం. ఇవి అందిన తరువాత ఆయా కేంద్రాలకు మంచినీటి పథకాలు, పైపులైన్లు, ఇతర వనరుల ద్వారా తాగునీరు అందించడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేస్తాం. ఈ నివేదికలను ప్రభుత్వానికి పంపుతాం. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లో అందుబాటులో ఉన్ననిధులను ఉపయోగిస్తాం.

గ్యాస్ సబ్సిడీకి ఎసరు..!

● జనం నెత్తినే రాయితీ... మండిపడుతున్న వినియోగదారులు

● జిల్లాలో ఏడాదికి రూ. 6.25 కోట్ల భారం

ఇన్నాళ్లు వంటింట్లో గ్యాస్‌ధరల మంట మండింది. ఇప్పుడు ఆ స్థానంలో సబ్సిడీ బండ పడింది. మరో ఎనిమిది నెలల్లో సిలిండర్‌పై ఉన్న సబ్సిడీని పూర్తిస్థాయిలో ఎత్తివేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లావ్యాప్తంగా 13 లక్షల మంది పైగా ఉన్న గ్యాస్‌కనెక్షన్‌దారుల గుండెల్లో సబ్సిడీ మంట మొదలైంది. ఇప్పటికే తెల్లరేషన్ కార్డు నుంచి కిరోసిన్ కోటా తొలగించింది. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది.



చిలకలూరిపేట అర్బన్/సత్తెనపల్లి : ఏడాదికి ప్రతి వినియోగదారునికి వంట నిమిత్తం మొత్తం 12 గ్యాస్ సిలిండర్లు సబ్సిడీపై లభిస్తున్నాయి. అంతకంటే ఎక్కువ వినియోగిస్తే సబ్సిడీ లేకుండా వినియోగదారులు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ సబ్సిడీని పూర్తిగా తొలగించేవరకు లేదా మార్చి 2018 వరకు, లేదా కేంద్రప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు ప్రతి నెలా 4రూపాయల వంతున గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతున్నట్లు కేంద్రమంత్రి ప్రకటించడం విమర్శలకు తావిస్తోంది. 2014 నవంబర్ నుంచి గ్యాస్‌పై కేంద్రం రాయితీ ఇస్తోంది. దీనిని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తోంది. మొదట్లో ఈ సబ్సిడీ సొమ్ము రూ. 200పైబడి ఉండేది. ప్రస్తుత ఆగస్టు నెలకు ఇది రూ. 41కి తగ్గిపోయింది. గ్యాస్ ధర ఆధారంగా సబ్సిడీ నిర్ధారణ కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈ భారాన్ని తగ్గించుకునేందుకు ఇప్పుడు కేంద్రం యత్నిస్తోంది.

◆ ఇబ్బందులే..!

ఇది వరకు కేంద్రప్రభుత్వం సబ్సిడీకి సంబంధించి కొన్ని విధివిధానాలను ప్రకటించింది. అందులోభాగంగా ప్రభుత్వ ఉద్యోగులు, ధనవంతులు స్వచ్ఛందంగా వచ్చి తమ సబ్సిడీని ఉపసంహరించుకోవాలని కేంద్రం కోరింది. అందుకు ఆయా వర్గాల నుంచి సానుకూల స్పందన అంతంతమాత్రంగానే వచ్చింది. ఇదిలావుంటే సబ్సిడీ ఎత్తివేత నిర్ణయానికి సంబంధించిన అంశం అంతటా చర్చనీయాంశంగా మారింది. రూ. 4 ఏవిధంగా పెంచుతారు, సబ్సిడీని ఏ నిబంధనల మేరకు తొలగిస్తారనేది ఎవరికీ అంతుచిక్కని విధంగా మారింది. చివరకు గ్యాస్‌ఏజన్సీ డీలర్లు కూడా ఈ విషయమై చెప్పలేని పరిస్థితి. తాజాగా సిలిండర్ ధర రూ.4 వంతున పెంచడం వల్ల జిల్లాలోని వినియోగదారులపై ప్రస్తుత ఆగస్టు నెలకు రూ. 52లక్షలపైగా భారం పడుతుందని అంచనా. ఈ లెక్కన ఏడాదికి రూ.6.25 కోట్ల పైగా భారంపడనుంది. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం నిరుపేదవర్గాలకు చెందిన తెల్లరేషన్ కార్డుద్వారా చాలా మందికి గ్యాస్ కనెక్షన్‌ను అందించింది. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం మింగుడుపడడం లేదు. ఇన్నాళ్లు గ్యాస్‌రాయితీని ప్రభుత్వం ఖాతాదారుల్లో జమచేసేది. దాంతో కొంత మేర వారికి ఊరట లభించేది. ఇప్పుడు పూర్తిగా సబ్సిడీని ఎత్తివేస్తే నిరుపేదల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది.

ఇప్పటికే భారం..

ప్రస్తుతం రాయితీ వంట గ్యాస్ సిలిండర్ రూ.477.46 ఉం డగా గ్యాస్ ఏజెన్సీలు రూ. 630 కి వినియోగదారులకు అందజేస్తున్నాయి. రూ.153 సబ్బిడీ డబ్బులు వినియోగదారుల ఖాతాలో జమవుతున్నాయి. గ్యాస్ సిలిండర్‌ను ఇంటికి తెచ్చి ఇచ్చి నందుకు అదనంగా రూ.20 నుంచి 30వరకు తీసుకుంటున్నారు. ఇప్పటికే భారంగా భావిస్తున్న సామాన్యులకు గ్యాస్ సిలిండర్లపై సబ్బిడీ ఎత్తివేతతో మరింత భారం పడనుంది.

● నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

మార్చి నుంచి అన్ని ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ తొలగిస్తామని కేంద్రం ప్రకటించడం సమంజసం కాదు. ఇప్పటికే సిలిండర్ పొందాలంటే సబ్సిడీ సొమ్ము కలిపి చెల్లించాల్సిరావడంతో ఇబ్బంది పడుతున్నాం. ఇప్పుడు సిలిండర్‌పై నెలకు రూ.4 చొప్పున ధర పెంచడం మరింత భారమవుతుంది. పేదలకు ఇచ్చే గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ కొనసాగించాలి. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి.

- నాగభైరు రామసుబ్బాయమ్మ, సీపీఐ నాయకురాలు, చిలకలూరిపేట

సబ్బిడీ ఎత్తివేత తగదు



నిరుపేదలకు అందించాల్సిన గ్యాస్ సిలిండర్లపై సబ్బిడీని ఎత్తివేయాలనుకోవటం సరైంది కాదు. మార్కెట్‌లో రేటు అధికంగా పెరుగుతుంది. దీంతో గ్యాస్ సిలిండర్లు కొనడం కష్టమవుతుంది. ఎన్నిక ల కు ముందు అనేక రాయితీలు, వరాలు ప్రకటించి అధికారంలోకి వచ్చి న తర్వాత వాటిని ఎత్తివేసి ప్రజలపై భారం మోపడం సమంజసం కాదు.

- తుమ్మల వెంకటేశ్వరరావు, సత్తెనపల్లి

పేద వర్గాలపై భారం



రేషన్ దుకాణాల్లో ఇప్పటికే పప్పులు, కిరోసిన్, పంచదార, నిత్యావసర వస్తువులు తొలగించి పేదవర్గాలపై భారం మోపారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లపై రాయితీని ఎత్తివేసి మరింత భారం మోపుతోంది. దీని వల్ల నిరుపేదలు ఇబ్బందులు పడతారు. గ్యాస్ సిలిండర్లపై సబ్సిడీ క్రమేణా ఎత్తివేస్తే ఆ భారం పేదలపై మరింత పడుతుంది.


- సుజాత, గృహిణి, సత్తెనపల్లి



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 22వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : బ్రహ్మోత్సవాల సందర్భంగా సేవా టిక్కెట్ల జారీని ఈదర్శన్ కేంద్రాలలో తాత్కాలికంగా నిలుపుదల చేశారు.

కాటేజీలు: సెప్టెంబర్ 7 నుంచి 22వరకు ఖాళీలు ఉన్నాయి. అక్టోబర్ 6 నుంచి నవంబర్ 27 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకువెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



రోజుకు రూ.5 కోట్లు తాగేశారు

- జూన్‌తో పోలిస్తే జూలైలో రూ.47 కోట్లు పెరిగిన మద్యం అమ్మకాలు
- బెల్టు తెగినా తగ్గని తాగుడు
- ఎంఆర్‌పీకే లభిస్తుండటంతో మందుబాబులు ఖుషీ
- అధికారులకు ఆమ్యామ్యాలు నిల్



(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

జూలైలో మందుబాబులు జోరు పెంచారు. అంతకుముందు నెల కంటే ఎక్కువ మోతాదులో మందు పట్టించారు. వాస్తవానికి జూలైలో ఎక్సైజ్ శాఖ ఎన్నో అవరోధాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఒక వంక హైకోర్టు ఆదేశాలతో షాపులు, బార్‌లు చెల్లాచెదురు కావటం... మరో ఒంక బెల్టుషాపులపై ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉక్కుపాదం మోపడం... ఈ నేపథ్యంలో కొత్త ప్రాంతాలలో వైన్ షాపులు, బార్‌లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసేందుకు జూలైలో 10 రోజులు వృథా అయ్యాయి. దీంతో గత నెలలో మద్యం అమ్మకాలు పడిపోతాయని అటు ప్రభుత్వం ఇటు వ్యాపారులు కూడా భయపడిపోయారు. అయితే ఊహించని విధంగా మద్యం విక్రయాలు జూలైలో జరిగాయి. ప్రతి కూల వాతావరణంలోనూ జిల్లాలో మద్యం ఏరులై పారింది. జూలైలో సైతం ఎండలు భగ భగ లాడటంతో వేసవిలో మాదిరిగా బీరు విక్రయాలు జరిగాయి. మద్యం షాపులు పూర్తి స్థాయిలో తెరుచుకునేందుకు జాప్యం జరిగినా, బెల్టు షాపులు మూతపడినా తాగుడు మాత్రం ఏ మాత్రం తగ్గకపోగా అధికారులు ఊహించని విధంగా జూన్ కంటే జూలైలో రూ.47 కోట్ల మద్యాన్ని అదనంగా తాగేశారు. జూన్‌లో జిల్లాలో రూ. 97 కోట్లుగా ఉన్న అమ్మకాలు జూలైలో రూ.144 కోట్లకు పెరిగాయి. అంటే రోజుకు దాదాపు రూ.5 కోట్ల మద్యాన్ని మందుబాబులు తాగారు.

నెలంతా గందరగోళమే...

కొత్త షాపుల ఏర్పాటుకు జూలై 1 నుంచి అనుమతులు ఇస్తూ లైసెన్సులు జారీ చేసినప్పటికీ షాపులు నెలకొల్పడం కష్టంగా మారింది. సుప్రీం కోర్టు నిబంధనల ప్రకారం జాతీయ, రాష్ట్రీయ రహదారుల పక్కన మద్యం షాపులు, బార్‌లు ఉండకూడదు. మున్సిపాలిటీల పరిధిలో ఈ రహదారులకు 500 మీటర్ల దూరంలోనూ, మండలాల్లో 220 మీటర్ల దూరంలో నెలకొల్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మద్యం వ్యాపారులు అప్పటి వరకు రోడ్ల వెంట ఉన్న తమ బార్, వైన్ షాపులను పట్టణాల్లోనూ, గ్రామాలలోనూ ఇళ్ల మధ్య ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మహిళలు అనేక చోట్ల తిరుగుబాటు చేశారు. దీంతో ప్రభుత్వం రాష్ట్రీయ రహదారులను స్థానిక రహదారులుగా మార్చి కోర్టు ఆంక్షల నుంచి మినహాయింపు పొంది ఇళ్ల మధ్యకు మద్యం షాపులు, బార్‌లు రాకుండా కొంత వరకు కట్టడి చేసింది. దాంతో కొంత ఆలస్యం అయినప్పటికీ పూర్తి స్థాయిలో మద్యం దుకాణాల తలుపులు తెరుచుకున్నాయి.

సినిమా క్యూలను తలపించేలా...

గుంటూరు నగరంలో జూలై మొదటి వారంలో మద్యం దుకాణాలు తెరుచుకోలేదు. నిబంధల మూలంగా ప్రస్తుతం ఉన్న ప్రదేశంలో తెరవలేక, కొత్త ప్రదేశంలో మహిళలు అడ్డు పడటంతో అక్కడక్కడ మాత్రమే మద్యం దుకాణాలు తెరుచుకున్నాయి... ఇక ఆ దుకాణాల వద్ద తెలవారక ముందే బారులు తీరి సినిమా హాళ్ల వద్ద క్యూలను గుర్తుకు తెచ్చారు. ఆన్‌లైన్ బుకింగ్ వచ్చాక సినిమా హాళ్ల వద్ద కూడా అంతగా జనం బారులు తీరటంలేదు. అయితే ఆ వారం రోజులు మాత్రం షాపులు తెరవక ముందే బారులు తీరారు.

ఎంఆర్‌పీకే లభ్యం...

ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాలతో గత కొద్ది రోజులుగా మద్యం ప్రభుత్వం నిర్దేశించిన ధరకే లభిస్తుండటంతో మందుబాబులు తాగుడు పెంచారు. గతంలో ఎక్కడా కూడా ఎంఆర్‌పీకి మద్యం విక్రయించేవారు కాదు. ఎక్కడైనా ఉల్లంఘన జరిగితే షాపుకు సీలు పడటంతోపాటు, ఆ ప్రాంత ఎక్సైజ్ అధికారిపై సస్పెన్షన్ వేటు పడే పరిస్థితి ఉండటంతో మద్యం ధరలు దిగి వచ్చాయి. బెల్టు లేకుండా, అధిక ధరకు అమ్ముకోకుండా ఇక అధికారులకు లంచాలు ఎందుకు ఇవ్వాలని మద్యం వ్యాపారులు మొండి చెయ్యి చూపడంతో ప్రస్తుతానికి ఎక్సైజ్ శాఖలో లంచాలకు బ్రేక్ పడింది.

టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

అచ్చంపేట: మండలంలోని వేల్పూరులో గురువారం రాత్రి టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఆర్కే-జీపాలెం గ్రామానికి చెందిన పిట్టల ఏసుబాబు (30) మృతిచెందాడు. అచ్చంపేట ఎస్‌ఐ మౌలా షరీఫ్ తెలిపిన వివరాల ప్రకారం... వేల్పూరు నుంచి క్రోసూరుకు వెళుతున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టింది. బైకు నడుపుతున్న ఏసుబాబు తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుణ్ని సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో యువకుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదస్థలాన్ని సీఐ కోటేశ్వరరావు సందర్శించారు.

గ్యాస్ కార్యాలయంలో నగదు చోరీ

రాజుపాలెం: స్థానిక భారత్ గ్యాస్ కార్యాలయంలో బుధవారం రాత్రి దొంగలు పడి నగదు అపహరించారు. రాజుపాలెం బస్టాండ్ సమీపంలోని భారత్ గ్యాస్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 4 గంటల వరకు లావాదేవీల ద్వారా వచ్చిన రూ.75 వేల నగదును ఆంధ్రాబ్యాంకులో జమచేసినట్లు సిబ్బంది తెలిపారు. ఆ తరువాత మూడు కొత్త కనెక్షన్లు ఇవ్వడంతోపాటు డెలివరీ బాయ్స్ ఇచ్చిన రూ.21,872ను కార్యాలయంలో ఉంచి తాళాలు వేసి వెళ్లిపోయామని చెప్పారు. తెల్లవారు జామున 5.30 గంటలకు వచ్చిన భవన యజమాని కార్యాలయానికి తాళాలు లేకుండా ఉండటం చూసి కార్యాలయ ఇన్‌చార్జి రమణబాబుకు ఫోన్‌లో సమాచారం అందించారు. రమణబాబు ఆ భవనాన్ని పరిశీలించి దొంగతనం జరిగినట్లుగా భావించి వెంటనే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ కె. శివశంకర్ సింగ్ కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగినట్లు భావించి క్లూస్ టీం సభ్యులను పిలిపించి ఆధారాలు సేకరించారు.

స్పెషల్ డ్రైవ్‌లో 20 వాహనాలు సీజ్

వేమూరు: రోడ్డు రవాణా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్టీసీ శాఖ అధికారులు గురువారం వేమూరు రహదారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రభాకరరావు 50 వాహనాలు చెక్ చేసి 20 వాహనాలను సీజ్ చేశారు. దాదాపు రూ.1.60 లక్షల జరిమానాలు విధించారు. రెండు మోటార్ క్యాబ్‌లు, ఒక మ్యాక్సీ క్యాబ్, 12 ఆటోలు, ఒక స్కూల్ బస్సు సీజ్ చేసిన వాటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓవర్ లోడు ఆటోలు, ప్రమాదాలపై ఇటీవల ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తలను ప్రేరణగా తీసుకుని స్పెషల్ డ్రైవ్ చేపట్టామన్నారు.

పాక్షికంగా కూలిన కొమ్మమూరు కాల్వ వంతెన

- కాల్వలో పడిపోయిన ఇసుక లారీ
- డ్రైవర్, క్లీనర్లకు స్వల్ప గాయాలు
- వాహనాల దారి మళ్లింపు



వంతెన కూలడంతో కొమ్మమూరు కాల్వలో పడిపోయిన లారీ

చేబ్రోలు: దాదాపు 120 ఏళ్ల చరిత్ర కలిగిన కొమ్మమూరు కాల్వ వంతెన శిథిలావస్థకుచేరి గురువారం రాత్రి ఓ వైపు కుప్పకూలింది. గుంటూరు నుంచి పొన్నూరు వైపు వెళుతున్న ఇసుక లారీ చేబ్రోలు వద్ద కొమ్మమూరు కాల్వ వంతెనపై నిలిచింది. దీంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. రాత్రి 8.30 గంటల సమయంలో వంతెన ఒక్కసారిగా కుప్పకులడంతో ఇసుక లారీ కాల్వలో పడింది. ఈ ప్రమాదంలో లారీ క్లీనర్, డ్రైవర్లకు స్వల్ప గాయాలయ్యాయి.

20 ఏళ్లుగా మరమ్మతుల్లేవు...

బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన గత 20 ఏళ్ల నుంచి ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. ప్రయాణికులు, వాహనదారులు సంబంధిత అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు, వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ఈ మార్గంలో రోజూ ప్రయాణం చేయడం పరిపాటిగా మారింది. చేబ్రోలు, మంచాల గ్రామాల మధ్య నిర్మించిన వంతెన అధ్వాన స్థితికి చేరుకుని దశాబ్దకాలం దాటుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. వారి నిర్లక్ష్య వైఖరి కారణంగానే వంతెన కూలిపోయిందని స్థానికులు దుయ్యబడుతున్నారు.

వాహనాల దారి మళ్లింపు

కొమ్మమూరు కాల్వపై నిర్మించిన వంతెన కూలిపోవడంతో చేబ్రోలు ఎస్‌ఐ బాబూరావు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గుంటూరు నుంచి పొన్నూరు వైపు వెళ్లే వాహనాలను నారాకోడూరు, వడ్లమూడి మీదుగా తెనాలి, చెరుకుపల్లి, ఇంటూరువైపు మళ్లించారు.

30 పోలీసు యాక్ట్ పొడిగింపు

గుంటూరు: పశ్చిమ సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల దృష్ట్యా ఇప్పటి వరకు అమల్లో ఉన్న 30 పోలీస్ యాక్ట్‌ను ఈ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు డీఎస్పీ సరిత తెలిపారు. ఈ యాక్ట్ ప్రకారం సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల అనుమతి లేకుండా సభలు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన వంటివి చేపట్టరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



భార్యపై గొడ్డలితో దాడి

జెట్టిపాలెం (రెంటచింతల): భార్యను గొడ్డలితో దాడి గాయపరిచిన సంఘటన మండలంలోని జెట్టిపాలెం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ వై కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం మూడావత్ సామ్రాజ్యాన్ని భర్త చంద్ర్యానాయక్ తరచు వేధిస్తూ ఉండేవాడు. భార్య తరపు నుంచి ఎటువంటి ఆర్థిక సాయం అందకపోవడంతో ఆగ్రహం చెందిన చంద్ర్యానాయక్ భార్య సామ్రాజ్యంపై గొడ్డలి విసిరాడు. కుడి కాలుకు గాయమవ్వగా చికిత్స నిమిత్తం గురజాల ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



వసతి గృహం నిర్మాణ పనుల ప్రారంభం

మాచర్ల రూరల్: ఎస్కేబీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల వసతి గృహం నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. యూజీసీ గ్రాంటు రూ.40 లక్షలతో పనులు జరుగుతున్నాయి. ఎక్స్‌కలవేటర్ల సాయంతో గునాదులు తీస్తున్నారు.

ఈద్గాకు దక్షిణం వైపు ప్రహరీ నిర్మించాలి



మాచర్లటౌన్: పట్టణంలోని ఈద్గాకు దక్షిణం వైపున ప్రహరీగోడ నిర్మించాలని ముస్లిం పెద్దలు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్‌ను కోరారు. ఈ మేరకు గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం అందజేశారు. ప్రహరీ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరుకాగా తూర్పు వైపు నిర్మాణం జరిగిందన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో షేక్ జలీల్, అన్వర్, జాని, గంగిజాన్, అబ్దుల్ రసూల్, జానిబాషా, మస్తాన్‌వలి, సుభాని తదితరులు ఉన్నారు.

షిర్డి ఆలయంలో పూజలు

పాలువాయి జంక్షన్(రెంటచింతల): దక్షిణ షిర్డీగా పేరు గాంచిన పాలువాయి జంక్షన్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి నందిగం శ్రీనివాసశర్మ నేతృత్వంలో పాలాభిషేకం, పంచామృతాభిషేకం, హారతులు ఇచ్చారు. ఆలయ ధర్మకర్త బెల్లి విశ్వనాథం నేతృత్వంలో అన్నదానం చేపట్టారు. అన్నదానానికి దాతలు ముందుకు రావాలని కోరారు.



ప్రత్యేక అలంకరణలో షిర్డిసాయి బాబా



మాచర్ల పట్టణం

దొంగ.. దొంగ!!



మాచర్లలో ఎక్కువవుతున్న చోరీలు
చైన్ స్నాచింగ్‌లు, షట్టర్ బ్రేకింగ్‌లు
కొరవడిన పోలీసు నిఘా

(మాచర్ల)

దొంగా పోలీసు ఆటలో ఎప్పుడూ పోలీసే గెలుస్తాడు. కానీ మాచర్లలో మాత్రం దొంగలే గెలుస్తున్నట్లుంది. ఆరు మాసాల నుంచి ఎక్కడో ఓ చోట ఏదో ఒక దొంగతనం జరుగుతూనే ఉంది. దొంగలు ఇప్పటి వరకు పోలీసులకు దొరికారా అంటే లేదనేదే సమాధానం. ఇద్దరు కుర్ర ఎస్ఐలు, అనేక మంది యువ పీసీలు, హోంగార్డులు ఉన్నా దొంగలదే పైచేయిగా మారింది.

● బుధవారం రాత్రి పరాశక్తి సిమెంట్ డీలరు రూ. 5.63 లక్షలను వెంట తెచ్చుకున్న బుట్టలో వేసి టీవీఎస్ వాహన హ్యాండిల్‌కు తగిలించాడు. 13వ వార్డులోని ఇంటికి వెళ్లి బండి ఆపి తలుపు తీసేందుకు ప్రయత్నిస్తుండగా, బైకుపై వచ్చి ఇద్దరు యువకులు బుట్ట తీసుకుని ఉడాయించారు.

● రెండు నెలల క్రితం ఒక ప్రముఖ వ్యాపారి కుమార్తె తెల్లవారుజామున వాకింగ్‌కు బయలేర్లి శ్రీశైలం రహదారిలోని గ్యాస్ గోడౌన్ దగ్గరకు చేరుకోగానే బండిపై వచ్చిన యువకులు ఆమె మెడలోని గొలుసు లాక్కొని పరారయ్యారు. పోయిన బంగారం విలువ రూ. 1.50 లక్షలని బాధితులు చెబుతున్నారు.

● పక్షం రోజుల క్రితం బస్టాండ్ వద్ద గల వెంకటేశ్వరస్వామి దేవాలయం సమీప ఇంటికి చెందిన మహిళ వాకింగ్ కోసం అంబేద్కర్ పార్కు సమీపానికి చేరుకోగానే బైక్‌పై వచ్చిన యువకులు చైన్ లాక్కొని ఉడాయించారు. అదృష్టవశాత్తూ ఈ సంఘటనకు ముందు రోజే బంగారు నగ తీసి రోల్డ్‌గోల్డ్ చైన్ వేసుకోవడం వల్ల ఆర్థికనష్టం వాటిల్లలేదు.

● స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్‌లో రూ. 1.50 లక్షలు డ్రా చేసిన ఖాతాదారుడి బ్యాగు తీసుకుని గుర్తు తెలియని యువకుడు ఉడాయించాడు.

● ఓ కాంట్రాక్టర్ 13వ వార్డులోని తన ఇంటి వద్దకు మోటారు బైకుపై చేరి బండి పార్కు చేస్తుండగా, అతని చేతిలో రూ. 50 వేలు ఉన్న కవర్ లాక్కొని ఓ వ్యక్తి పరారయ్యాడు.

● తహసీల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ హోటల్ షైరేకు తొలగించి రెండుసార్లు నగదు దొంగిలించుకుపోయినట్లు బాధితులు చెబుతున్నారు. కౌంటర్లో సుమారు రూ. 30 వేల వరకు ఉన్నట్లు వాపోయారు.

● రామాటాకీస్ లైనులోని నైమిషా మెడికల్ షాపు తాళాలు పగులగొట్టి దొంగిలించారు. గడియార స్తంభం వద్ద గల మీ-సేవ కేంద్రం తాళాలను కూడా పగులగొట్టి ల్యాప్‌ట్యాప్‌ను అపహరించుకుపోయారు.

● రింగురోడ్డు సమీపంలో బీడీ బంకుల్లో తరచూ దొంగతనాలు జరుగుతున్నాయి.

● సొసైటీ కాలనీ, మరికొన్ని ప్రాంతాల్లో తాళాలు వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని జరుగుతున్న దొంగతనాలకు లెక్కేలేదు.

చోరీలు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలిస్తే దొంగలు కాపు కాసి పక్కా ప్రణాళికతో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. పోలీసులు పెనాల్టీలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ వంటి అంశాలకే పరిమితం కాకుండా దొంగతనాలపై దృష్టి సారించాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

జీఎస్టీతో చిన్న వ్యాపారులకు నష్టం లేదు

ఆడిటర్ రామారావు

రెంటచింతల: జీఎస్టీతో చిన్న వ్యాపారులకు నష్టం లేదని రూ.20లక్షల వరకు జీఎస్టీ రిజిస్ట్రేషన్ అవసరం లేదని ఆడిటర్ యరపతినేని రామారావు అన్నారు. గురువారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయంలో నియోజకవర్గ స్థాయిలో వ్యాపారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వస్త్రవ్యాపారులు, కిరాణా, నాపరాయి, ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు, సిమెంట్‌కు చెందిన ప్రతినిధులు జీఎస్టీపై సందేహాలను వ్యక్తం చేయగా, రామారావు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టం నాగిరెడ్డి, కె చంద్రారెడ్డి, టి వీరబాబు, వీర్నాల వెంకట నారాయణ, రాచమడుగు శ్రీనివాసరావు, నాళం పెదబాబు, ఆగ్రోస్ శ్రీను, ఖండే లక్ష్మీనారాయణ, గుండా వెంకటేశ్వర్లు, గుండా రాము, కోట నాగభూషణం, మండవ శ్రీను, గుండా వెంకటరత్నం, గుండా రామ్మూర్తి, విజయారెడ్డి, గొంటు కోటిరెడ్డి, కట్టమూరి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రయోజనం

ఏడీఏ శివకుమారి

మల్లవరం(రెంటచింతల): ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ శివకుమారి అన్నారు. గురువారం మండలంలోని మల్లవరం గ్రామంలో గ్రామీణ విత్తన పథకానికి సంబంధించి 25 మంది రైతులకు తొలివిడత శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు అధ్యక్షత వహించారు. శివకుమారి రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఆవుపేడ, మూత్రం ఉపయోగించి నాగాస్త్రం, జీవామృతం, బ్రహ్మాస్త్రం, దశపర్ణి కషాయం తయారు చేసే పద్ధతిని వివరించారు. కందికి సంబంధించి 50 శాతం సబ్సిడీపై ఫౌండేషన్ సీడ్ అందచేస్తున్నామన్నారు. కంది సాగులో మెళకువలు, విత్తనాల తయారీ, కేళీలు ఏరివేయడం, సేంద్రీయ ఎరువుల ఉపయోగం, ట్రైకోడెర్మావిరిడి వాడకం, సస్యరక్షణ చర్యలను వివరించారు. కంది పైరు సాగైన తరువాత మరో రెండు సార్లు శిక్షణ ఉంటుందన్నారు. 2 కేజీల ట్రైకోడెర్మావిరిడి, 90కేజీల పశువుల ఎరువు, 10నుంచి 20 కేజీల వేప పిండిని భూమిలో కలిపితే తెగుళ్లను నివారించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు రాంబాబు నాయక్, గోపీ కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఎస్కేబీఆర్ కళాశాల స్థల రికార్డుల పరిశీలన

కొలతలు నిర్వహించి ఇళ్ల స్థలాలకు కేటాయిస్తాం: ఆర్డీవో మురళి

మాచర్ల: పట్టణంలోని ఎస్కేబీఆర్ కళాశాల స్థలం రికార్డులను గురజాల ఆర్డీవో మురళి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జీవోస్ కింద కళాశాల సమీపంలో 21.50 ఎకరాలను కేటాయించింది. ఆ భూమి కళాశాల పరిధిలోనిదని పూర్వ విద్యార్థులు శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఆర్డీవో కళాశాలకు చేరుకొని సంబంధిత స్థలాన్ని పరిశీలించారు. కళాశాలలో రికార్డులను తనిఖీ చేశారు. మాజీ వైస్ ప్రిన్సిపాల్ గుత్తికొండ వెంకట్రామిరెడ్డి గతంలో అధికారులతో సర్వే నిర్వహించి సదరు స్థలం కళాశాల పరిధిలో ఉన్నట్టుగా తేల్చిన మ్యాప్‌ను పరిశీలించారు. ఆ స్థలంలో పీజీ కళాశాల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపినట్లు పూర్వ విద్యార్థి కుర్రి సాయిమార్కొండారెడ్డి తెలిపారు. స్పందించిన ఆర్డీవో మురళి మాట్లాడుతూ త్వరలో కొలతలు నిర్వహించి కళాశాలకు చెందాల్సిన భూమిని అప్పజెప్పి మిగతాది ఇళ్ల స్థలాలకు కేటాయిస్తామన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో మురళి

ప్రభుత్వ భూములను కాపాడతాం..

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకుంటామని గురజాల ఆర్డీవో మురళి అన్నారు. విజయపురిసౌత్ పరిధిలో ఆక్రమణకు గురైన భూములను గురువారం ఆయన పరిశీలించి విలేకరులతో మాట్లాడారు.గతంలో నీటి పారుదల శాఖ 1500 ఎకరాల మిగులు భూములను రెవెన్యూ శాఖకు అప్పగించిందన్నారు. ఆ భూములను పరిశీలించి ఆక్రమణలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించినా, అమ్మినా, కొన్నా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆర్డీవో వెంట ఆర్ఐ వెంకటేశ్వర్లు, సర్వేయర్ గుర్రపుసాల వెంకటేశ్వర్లు, వీఆర్వో కాశీ విశ్వనాథం, వీఆర్ఏ శ్రీను తదితరులు ఉన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

అడిగొప్పలకు రూ. 1.50 కోట్లు ఆర్‌డీఎఫ్ నిధులు

పీఆర్ ఏఈ సురేందర్



దుర్గి: అడిగొప్పలలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.50 కోట్ల ఆర్‌డీఎఫ్ నిధులు మంజూరయ్యాయి. వీటికి మరో రూ. 1.50 కోట్ల ఉపాధి హామీ నిధులు జత చేసి సీసీ రోడ్ల నిర్మాణం చేపడతాం. 15 శ్మశాన వాటికల్లో ఒక్కో దానికి రూ. 10 లక్షలతో మరమ్మతులు జరుగుతున్నాయి. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మండలంలో రూ.కోటితో 20 సీసీ రోడ్ల నిర్మాణ పనులు నిర్వహిస్తున్నారు.

మాచర్ల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	: 9849904027
ఎంపీడీవో	: 7032983499
ఎంఈవో	: 9949510713
మున్సిపల్ కమిషనర్	: 9849905838
మాచర్ల పట్టణ సీఐ	: 9440796240
రూరల్ సీఐ	: 9440796229
పట్టణ ఎస్ఐ	: 8333955962
పట్టణ ఎస్ఐ	: 8333014489
రూరల్ ఎస్ఐ	: 9440796241
ఆర్టీసీ డీఎం	: 9959225432
విద్యుత్ శాఖ డీఈ	: 9440812260
దేవాదాయ శాఖ ఈవో	: 9000756497
ఎక్సైజ్ సీఐ	: 9440902487
అగ్నిమాపక శాఖాధికారి	: 9701368988
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	: 9100121419
ఈవోపీఆర్డీ	: 9848727127
ఏపీవో	: 8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	: 9059190746

సినిమా గైడ్

వెంకటేశ్వర	గౌతమ్‌నంద
నాగార్జున	నక్షత్రం
శ్రీరామ	ఫిదా

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

పల్నాడు ప్రాంతంలో విద్యపై పెరిగిన శ్రద్ధ

పల్లెగుంతలో బాలిక వసతి గృహం ప్రారంభ సభలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పల్లెగుంత (గురజాల): ప్రస్తుతం పల్నాడు ప్రాంతంలో విద్యపై శ్రద్ధ పెరిగిందని శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పల్లెగుంతలో రూ. 1.28 కోట్లతో నూతనంగా నిర్మించిన బాలికల వసతి గృహాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ గతంలో దూర ప్రాంతాల్లో ఒకటో రెండో పాఠశాలలు ఉండేవని, విద్యార్థులు గుంటూరు పరిసర ప్రాంతాల కెళ్లి చదువుకునేవారని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలను చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని వసతులతో పాఠశాలలను నిర్మిస్తుందన్నారు. ఈ సందర్భంగా జన్మభూమి సభ్యుడు జాస్తి ప్రకాష్ ఎమ్మెల్యేను పూలమాలలతో సన్మానించారు.

ఆదర్శ పాఠశాల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదర్శ పాఠశాలల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఎమ్మెల్యే యరపతినేనికి వినతిపత్రం అందించారు. 8 నెలలుగా సరైన సమయంలో జీతాలు చెల్లించకపోవడంతో ఉపాధ్యాయులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పోటునాగేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య, ఎంపీపీ పులుకూరి మంజుల కాంతారావు, వైస్ ఎంపీపీ సకిల బాలకోటిరెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మేరికమలమ్మ, ప్రిన్సిపాల్ నిరంజన్‌కుమార్, తెలుగుయువత అధ్యక్షుడు ఐనాల నాగయ్య, సర్పంచ్ బండి వీరాస్వామి, నెల్లూరి మల్లయ్య, జాస్తి సుందరరామయ్య, ధూళిపాళ్ల వెంకట్రామయ్య,వంకాయలపాటి మల్లికార్జున, కావూరి సైదులు, పోట్ల రామయ్య, సత్యం, రాజు, కావూరి శ్రీనివాసరావు తదితరులున్నారు.

సమాచారమివ్వకుండా సమావేశమా?

వాటర్‌షెడ్డు అధికారులపై సర్పంచ్ ఆగ్రహం

పట్లవీడు (వెల్దుర్తి): గ్రామంలో జరుగుతున్న సమావేశాలకు ముందస్తు సమాచారమివ్వకుండా అప్పటికప్పుడు చెబుతున్నారని వాటర్‌షెడ్డు అధికారిపై సర్పంచ్, వాటర్ షెడ్ కమిటి కన్వీనర్ కోనుగంటి శ్రీనివాసరెడ్డి అసహనం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని పట్లవీడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలో జరుగుతున్న వాటర్‌షెడ్ పనులపై అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని కొందరు కమిటీ సభ్యులతో నిర్వహిస్తుండడంతో అక్కడకు వచ్చిన శ్రీనివాసరెడ్డి, అధికారులను నిలదీశారు. ఇకపై అలా జరగదని, ముందుగానే సమాచారమిస్తామని వాటర్‌షెడ్ ఎగ్జిక్యూటివ్ క్వాలిటీ కంట్రోల్ అధికారి ప్రకాష్‌రెడ్డి హామీ నిచ్చారు. ఈ సమావేశంలో ఈసీ రవీంద్రనాయక్, ఏపీవో మాధురి, టీఏ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరెడ్డి

ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి చిన్నారికి తప్పనిసరి

డాక్టర్ సతీష్

రెంటచింతల: తట్టు, రూబెల్లా తరిమికొట్టడానికి ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి చిన్నారికి తప్పనిసరని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ అన్నారు. గురువారం రెంటచింతలలోని బాలవికాస్, ఫాతిమా విద్యానికేతన్, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ల్లోని 2060 మంది బాల బాలికలకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కందిమళ్ల నాగరాజు, వీ విజయమ్మ, కృష్ణకుమారి, ఎస్‌కె బాలరంజాన్‌బి, మార్తమ్మ, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు అల్లం ఇన్నారెడ్డి, ఏరువ ప్రతాపరెడ్డి, సిస్టర్ వందన, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

650 మంది విద్యార్థులకు..

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని కొప్పునూరు, తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం 650 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యులు తెలిపారు. స్థానిక పీటీజీ పాఠశాల, క్యాంపు-1, లంకమోడు పాఠశాలల్లో కొప్పునూరు పీహెచ్‌సీ వైద్యుడు వెంకయ్య ఆధ్వర్యంలో 400 మందికి వ్యాక్సిన్ ఇచ్చారు. తాళ్లపల్లి పీహెచ్‌సీ వైద్యుడు రామానాయక్ ఆధ్వర్యాన ఎంపీపీ పాఠశాలలో 250 మందికి వ్యాక్సిన్ వేశారు. అనంతరం విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్టుగా సర్టిఫికెట్లు అందించారు. ఆయా కార్యక్రమాల్లో పీటీజీ ప్రిన్సిపాల్ ఎం రాధాకృష్ణ, తాళ్లపల్లి పాఠశాల హెచ్‌ఎం భాస్కరబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ కేశాని వెంకటేశ్వర్లు, ఏఎన్‌ఎంలు విజయకుమారి, డి కుమారి, రాజేశ్వరి తదితరులున్నారు.

చింతలతండాలో మొలకల పండుగ

చింతలతండా (విజయపురిసౌత్): మొలకల పండుగ.. పచ్చని ప్రకృతి, స్వచ్ఛమైన ప్రేమకు చిహ్నం. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని యేటా గిరిజనులు ఈ పండుగ జరుపుకుంటారు. దీన్ని రాజస్థాన్ గిరిజనులు తీజ్‌మేళాగా నిర్వహిస్తారు. తీజ్ అంటే పచ్చని నారు అని అర్థం. గిరిపుత్రుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్, మహాలక్ష్మమ్మను స్మరించుకుంటూ తొమ్మిది రోజులపాటు ఈ వేడుక సాగుతుంది. మాచర్ల మండలం చింతలతండా గురువారం ఈ పండుగను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు..

గ్రామ పెద్ద అనుమతితో..


గ్రామ పెద్ద అనుమతితో ఈ పండుగ మొదలవుతోంది. పెళ్లికాని యువతులకు ప్రత్యేకంగా భావిస్తారు. సుహాసినీ(వివాహితు)ల ఆధ్వర్యంలో బంజారా యువతులు ముందుకు వస్తారు. ఇంట్లో చిన్నారులు, యువతులు ఎంత మంది ఉంటే అన్నేసి బుట్టలు అల్లుకుంటారు. మొదటి రోజు ఇంటింటికి తిరిగి గోధుమలు, ధనం సేకరిస్తారు. మరికొందరు చెరువు మట్టిని తీసుకొస్తారు. సాయంత్రం బావి వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చి గోధుమలు నానపెట్టేప్పుడు యువతులు పాటలు పాడతారు. అనంతరం ఈ బుట్టలను మంచెలకు వేలాడదీస్తారు. నారు ఏపుగా పెరిగేందుకు నీరు పోయడం, రాత్రి భోజనానంతరం పాటలు పాడటం, నృత్యాలు చేయడం వీరి ఆనవాయితి. ఈ ప్రక్రియను 'తీన్ బోరాయేరో' అని పిలుస్తారు. రెండో రోజు కదాన్ పేరుతో దేవతలకు నైవేద్యం సమర్పిస్తారు. మూడో రోజున సేవాలాల్ మహారాజ్, మహాలక్ష్మమ్మ వివాహం జరుపుతారు. దీనిని బంజారా బాషలో గన్‌గోర్‌గా పిలుస్తారు. అనంతరం ఐదు రోజులపాటు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు జరుపుతారు.

తొమ్మిదో రోజుతో వేడుక పూర్తి..

వేడుకలో చివరి రోజైన తొమ్మిదో రోజు సంబరం నిర్వహిస్తారు. ఉద్యోగరీత్యా, ఉన్నత చదువుల కోసం పట్టణాలకు వెళ్లిన గ్రామస్థులందరూ ఆ రోజు ఒక చోటికే చేరుతారు. ముందుగా పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఇంటింటికి తిరిగి యువతులను ఉత్సవానికి ఆహ్వానిస్తారు. వీరంతా బుట్టలను తలపై పెట్టుకొని ఊరేగింపుగా చెరువులు, నదుల వద్దకు చేరుకుంటారు. దీనికి వేరాయెరో అని పేరు. యువతులతోపాటు వివాహితులు సైతం బుట్టలను నెత్తిన పెట్టుకొని చెరువులలో వదిలేందుకు బారులు తీరుతారు. ఈ తీరు ఇంటి ఆడపడుచును అత్తారింటికి పంపుతున్న మాదిరిగా ఉద్వేగంగా ఉంటుంది. బంజారా కుటుంబాల మధ్య అప్యాయత, అనురాగం అనే బంధం బటపడేందుకు మొలకల పండుగ దోహదపడుతుంది.

వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లు తీసివేయాలి

రూరల్ సీఐ శివశంకర్



విజయపురిసౌత్: వివిధ పత్రికలు, టీవీ ఛానల్స్‌లో విధుల నుంచి తొలగించబడిన వ్యక్తులు వాహనాలపై ప్రెస్ స్టిక్కర్లను తొలగించాలని మాచర్ల రూరల్ సీఐ శివశంకర్ సూచించారు. గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌ను ఆయన సందర్శించారు. అనర్హత వ్యక్తులు ప్రెస్, పోలీసు, వివిధ డిపార్టుమెంట్ల పేరుతో వాహనాలపై స్టిక్కర్లు వేయించుకోవడం చట్టరీత్యానేరమన్నారు. అటువంటి వ్యక్తులు తనిఖీలో దొరికితే వాహనాలు సీజ్ చేసి ఆర్టీవో కార్యాలయానికి పంపుతామన్నారు. ముందుగా స్టేషన్‌లోని కేసుల రికార్డులను పరిశీలించి పురోగతిపై తీసుకోవాల్సిన చర్యలను ఎస్ఐ వాసుకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు స్థానిక టీ జంక్షన్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. నాగార్జున కొండపై విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది పనితీరును పరిశీలించినట్టు వివరించారు.

పాతపాటేశ్వరి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

గురజాల: పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి దేవస్థాన కమిటీతో గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ గొల్లపూడి ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్‌గా నల్లబోతుల రామాంజనేయులు, సభ్యులుగా అమ్మిరెడ్డి కోటిరెడ్డి, తవిరి రమేష్‌బాబు, దేవండ్ల వెంకటనారాయణ, గంగిశెట్టి శ్రీనివాసరావు, మాదిరాజు శ్రీనివాసరావు, పిన్నెల్లి సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఈవో అనిత, నవులూరి పుల్లయ్య, బడిదెల శ్రీనివాసరావు, జక్కా వెంకటనారాయణ, పోటు విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

సంగం బోనస్ పంపిణీ

గురజాల: మండలపరిధి మాడుగుల, గంగవరం గ్రామాల్లోని పాల ఉత్పత్తి దారులకు గురువారం సంగం డెయిరీ బోనస్‌లను పంపిణీ చేసింది. మాడుగులలో రూ. 2..17 లక్షలు, గంగవరం 1.33 లక్షలు అందించారు. పట్టణంలోని సంగం డెయిరీలో జరిగిన ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ పులుకూరి శ్రీనివాసరావు, మేనేజర్ కిషోర్, పశువైద్యాధికారి సూర్యరావు, రూట్ సూపర్‌వైజర్ జక్కా కృష్ణ, డెయిరీ అధ్యక్షుడు మందడపు బాబు, చేడయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో వ్యాక్సిన్ అందజేత

గురజాల: పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. సుమారు 250 మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్య సిబ్బంది చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ఉషారాణి, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పంటల మార్కెటింగ్ విధానం అర్థమైంది

● యార్డును సందర్శించిన అరుణాచల్ రైతులు



మార్కెటింగ్ విధానాన్ని అరుణాచల్ ప్రదేశ్ రైతులకు వివరిస్తున్న మన్నవ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: స్పైసెస్ బోర్డు అధ్వర్యంలో అరుణాచల్ ప్రదేశ్ రైతులు స్టడీ టూర్‌లో భాగంగా గురువారం గుంటూరు మిర్చి యార్డును సందర్శించారు. వీరికి మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, యార్డు కార్యదర్శి దివాకర్‌లు యార్డులో జరుగుతున్న బిడ్డింగ్ విధానాన్ని, వేయింగ్ విధానాన్ని, గేటు ఎంట్రీలు ఏ విధంగా జరుగుతాయి, మిర్చి టిక్కీలను ఏ విధంగా ప్యాక్ చేస్తారు తదితర విషయాలను వివరించారు. అనంతరం యార్డులోని చైర్మన్ చాంబర్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మన్నవ మాట్లాడుతూ తిరాప్ జిల్లాలో ఎటువంటి క్రిమిసంహారక మందులు వాడకుండా మిర్చి పంటను పండించటం ఆనందదాయకమన్నారు. ఆసియాలోనే పెద్ద మిర్చి మార్కెట్‌గా గుర్తింపు పొందిన గుంటూరు యార్డులో ఏటా రూ.6 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని వివరించారు. తిరాప్ జిల్లాలో పెద్ద యాలకులు, వరి, అల్లం, పసుపు, దాల్చిన చెక్క, జాపత్రి, జాజికాయ తదితర పంటలు పండిస్తారని అరుణాచల్ ప్రదేశ్ రైతులు తెలిపారు. ఇక్కడికి రావడంతో పంటను ఏ విధంగా మార్కెటింగ్ చేయాలో అర్థమైందన్నారు. కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు గుంటూరు ఫీల్డ్ ఆఫీసర్లు కల్యాణి బొద్దు, విశ్వభూషణ్ జోషి, స్పైసెస్ బోర్డు అస్సాం టెక్నికల్ అసిస్టెంట్ షుజా, యార్డు వైస్ చైర్మన్ కొత్తూరి వెంకట్, యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

రూరల్‌కు మరో రెండు రోడ్డు భద్రతా వాహనాలు

● రాజధాని ప్రాంత పెట్రోలింగ్‌కు రెండు ద్విచక్ర వాహనాలు

● లాంఛనంగా ప్రారంభించిన ఎస్పీ అప్పలనాయుడు



వాహనాలను ప్రారంభిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు

గుంటూరు: రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న గుంటూరు రూరల్ జిల్లాపై పోలీసుశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే గుంటూరురూరల్ జిల్లాకు మూడు రోడ్డు భద్రతా వాహనాలు ఉండగా తాజాగా మరో రెండు వాహనాలను కేటాయించారు. గురువారం ఆయా వాహనాలనురూరల్ ఎస్పీ అప్పలనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ రోడ్డు భద్రతా వాహనాలు, గెట్ ఎవే వెహికల్స్‌ను గుంటూరు రూరల్‌కు కేటాయించిందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించి వారి ప్రాణాలను కాపాడడానికి ఈ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం కేటాయించిన రెండు వాహనాలను నరసరావుపేట - నకరికల్లు, నరసరావుపేట - వినుకొండ రూట్లకు కేటాయించామన్నారు. ఆయా రూట్లలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుండడంతో వాహనాలను అక్కడ కేటాయించినట్లు చెప్పారు. భద్రతా వాహనాల్లో ప్రథమ చికిత్సకు అవసరమైన కిట్ ఉంటుందన్నారు. అందులో పని చేసే సిబ్బందికి ప్రథమ చికిత్సలో శిక్షణ ఇస్తామని వివరించారు. రాజధాని ప్రాంతంలో పెట్రోలింగ్ కోసం రెండు బైకులను కేటాయించామన్నారు. ఈ వాహనాలపై సిబ్బంది 24 గంటల పాటు రాజధాని ప్రాంతంలో తిరుగుతూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తుంటారని చెప్పారు.

డయల్ 100 కాల్స్‌కు సంబంధించి 87 కేసులు నమోదు

రూరల్ జిల్లా పరిధిలో డయల్ 100కు వచ్చిన 87 కాల్స్‌కు సంబంధించి కేసులు నమోదు చేశామని రూరల్ ఎస్పీ తెలిపారు. గత నెలలో డయల్ 100కు వచ్చిన ఫిర్యాదులపై గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలైలో రూరల్ పరిధిలోని డయల్ 100కు 2,275 కాల్స్ వచ్చాయన్నారు. అందులో 370 శారీరక గాయాలకు సంబంధించిన ఘర్షణలు, 178 కాల్స్ మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి వచ్చాయన్నారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించి 969, చోరీలకు సంబంధించి 42, ఆత్మహత్యాయత్నాలకు సంబంధించి 35 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు.

ప్రజలు గౌరవించేలా పనిచేయాలి

● వీడియో కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు



సమావేశంలో ప్రసంగిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ప్రజలు గౌరవించే విధంగా పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన పార్టీ నేతలతో దఅడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా పార్టీ పనితీరు రొటీన్‌గా కాకుండా పార్టీ విధానాలను ప్రజలోకి తీసుకెళ్లి ప్రజలను మెప్పించే విధంగా ఉండాలని సూచించారు. సంక్షేమ పథకాలు 97 శాతం సక్రమంగా అందుతున్నాయని తెలిపారు. చంద్రన్న బీమా పథకంతో ప్రజలు సంతృప్తి చెందుతున్నారని వివరించారు. విపక్షం రాష్ట్రంలో మతాలు, కులాలు, వర్గాల మధ్య సంఘర్షణలు, సమస్యలు సృష్టించేందుకు కుట్రలు చేస్తోందని, నాయకులు అప్రమత్తంగా ఉంటూ ఆ కుట్రలను భగ్నం చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి హయంలో ఎస్సీ కార్పొరేషన్‌ను దాదాపు మూసేశారన్నారు. ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ బాగా పనిచేస్తున్నదని, వైసీపీ నాయకులు కావాలని బురదరజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల అసత్య ఆరోపణలు, విమర్శలను నాయకులు తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు తెలిసేలా పనిచేయాలని చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో ఇంటి స్థలంలేని పేదలకు స్థలం ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. 'జలసిరికి హారతి' కార్యక్రమాన్ని ప్రతి ఏటా ఒక నెలలో నిర్వహించుదామని నాయకులకు పిలుపునిచ్చారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంతో గ్రామాలు, వార్డులు, డివిజన్‌లలో పాదయాత్రలు చేసి ప్రజలను చైతన్యం చేయాలని చంద్రబాబు సూచించారు. గుంటూరు కార్పొరేషన్, మున్సిపాలిటీలో ఇప్పటికే ఇల్లు నిర్మించుకుని ఉంటున్న పేదల ఇళ్లకు పట్టాలివ్వాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ముఖ్యమంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి విశాఖ పట్టణం లోలానే చేస్తామని హామీ ఇచ్చారు. పేదల పక్కా గృహాల నిర్మాణంలో అన్నదమ్ములు నిర్మించుకొంటున్న ఇళ్ల మధ్య జాయింట్ గోడను ఇంటి నిర్మాణంలో భాగంగా చూడాలని జీవీ కోరగా ముఖ్యమంత్రి ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకొని తగు ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు షేక్ లాల్ వజీర్, మానుకొండ శివప్రసాద్, కార్యాలయ సమన్వయ కార్యదర్శి కంచర్ల శివరామయ్యపాల్గొన్నారు.

డీసీఎంఎస్ పాలక వర్గ సమావేశం కోరం లేక వాయిదా

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పాలక వర్గ సమావేశం కోరం లేక వాయిదాపడింది. గుంటూరులోని ప్రధాన కార్యాలయం జాగర్లమూడి చంద్రమౌళి సహకార భవన్‌లో గురువారం ఉదయం 11 గంటలకు చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు అధ్యక్షతన పాలక వర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి చైర్మన్‌తో పాటు పాలక వర్గ సభ్యులు వెలువోలు వెంకట లక్ష్మీ నారాయణ (అమర్తలూరు), ఎలీశమ్మ (అచ్చంపేట) హాజరయ్యారు. వైస్ చైర్మన్ పెరుగు నాగయ్య యాదవ్ (నరసరావుపేట), నాయక్ (వినుకొండ), నారప రెడ్డి (గురజాల), రావిపాటి కోటేశ్వరరావు (సత్తెనపల్లి) గైర్హాజరయ్యారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నలుగురు సభ్యులు హాజరు కాలేదు. దీంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

గైర్హాజరుపై భిన్నస్వరాలు...

జిల్లాలో సహకార రంగంలో ఉన్న డీసీసీబీలో ఇప్పటి వరకు అంతర్గత పోరు, అవినీతి, అక్రమాలపై పాలక వర్గం చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. చైర్మన్ ముమ్మనేని వెంకట సుబ్బయ్య చేస్తున్న కార్యక్రమాల్లో పాలక వర్గంలోని వాసిరెడ్డి జయరామయ్య, వడ్డవల్లి సర్వేశ్వర రావులు కొన్నింటికి అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ సంస్కృతి తాజాగా డీసీఎంఎస్‌కు సోకింది. చైర్మన్ ఇక్కుర్తి సాంబశివరావు ఆధ్వర్యంలో నాలుగున్నరేళ్ల నుంచి పాలక వర్గ సభ్యులు కలిసి పని చేశారు. సుమారు ఏడాది నుంచి చైర్మన్, పాలక వర్గ సభ్యుల మధ్య స్వల్ప విభేదాలు వచ్చాయి. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరా, కార్యాలయంలో షాడోల జోక్యం, కార్యాలయం, గిడ్డంగుల మరమ్మతుల పనులు, బిల్లుల చెల్లింపులో పాలక వర్గ సభ్యులు, చైర్మన్ మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిసింది. కొంత మంది పాలక వర్గ సభ్యులు 3-4 నెలల నుంచి కార్యాలయానికి రావడం లేదని చెబుతున్నారు. దీనిలో భాగంగానే నలుగురు సభ్యులు ఒకే తాటిపై చేరి పాలక వర్గ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసినట్లు తెలిసింది. ఇక్కుర్తి సాంబశివరావు చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాలుగున్నరేళ్లలో మొదటి సారి గురువారం కోరం లేక సమావేశం వాయిదా పడింది. సభ్యులు కావాలని సమావేశానికి హాజరు కాలేదని గ్రహించిన చైర్మన్ గురువారం సాయంత్రం రంగంలోకి దిగారు. పాలక వర్గ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడటానికి ప్రయత్నించారు. కొంత మంది సుముఖత వ్యక్తం చేయడంతో వారి అనుచరుల ద్వారా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నారు. కోడిగుడ్ల వ్యవహారం పాలక వర్గ సభ్యుల మధ్య అభిప్రాయభేదాలకు దారి తీసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.



డీసీఎంఎస్ ప్రధాన కార్యాలయం జాగర్లమూడి చంద్రమౌళి సహకార భవన్

నేటి నుంచి క్రెడాయ్ ప్రాపర్టీ షో

గుంటూరు (కార్పొరేషన్): నవ్యాంధ్ర రాజధాని జిల్లా గుంటూరులో క్రెడాయ్ ఆధ్వర్యంలో ఈ నెల 4,5,6 తేదీల్లో 'ప్రాపర్టీ షో, బిల్టెక్ ప్రదర్శన - 2017' నిర్వహిస్తున్నట్లు అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రారంభ కార్యక్రమంలో అతిథులుగా హోం మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ, పౌర సరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొంటారని ఆయన గురువారం గుంటూరులో మీడియాకు తెలిపారు. గుంటూరు రింగ్ రోడ్డులోని సిద్ధార్థ గార్డెన్స్‌లో 70 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో వివిధ రకాల బిల్డింగ్ మెటీరియల్స్, గృహనిర్మాణం మొదటి దశ నుంచి గృహ ప్రవేశం వరకు, లే అవుట్ అప్రూవల్, అన్ని దశలలో ఆధునాతన టెక్నాలజీతో నిర్మాణం, తదితర అంశాల్లో సులువైన మార్గాలను వివరిస్తారన్నారు. 2017 డిసెంబర్‌లోపు కొనుగోలు చేసిన వారికి 12 శాతం జీఎస్టీ రాయితీ ఇస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి - అందరికీ ఇళ్లు స్కీమ్ కింద రూ. రెండు లక్షల 70 వేల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ పొందటానికి అర్హులన్నారు. క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మద్ది నాగ ప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం గృహ సంబంధ రుణాలు ఇవ్వడానికి ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులు అంగీకరించాయన్నారు.

క్రెడాయ్ గుంటూరు చాప్టర్ సెక్రటరీ ముద్దం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అన్ని తరగతుల ప్రజలకు అందుబాటు ధరల్లో అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. క్రెడాయ్ గుంటూరు చాప్టర్ గౌరవ అధ్యక్షుడు బీసీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ గుంటూరులో క్రెడాయ్ ఆధ్వర్యంలో ప్రాపర్టీ బిగ్‌షో కొనుగోలుదారులకు లబ్ధి చేకూరే విధంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అన్ని తరగతుల వారికి ఉపయోగపడే ఈ ప్రాపర్టీ షో ప్రవేశం ఉచితమని తెలిపారు. ఈ సందర్భంగా 5 వేల మొక్కలు నాటడానికి చర్యలు తీసుకున్నామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనలో సందర్శకులకు ప్రతి రోజు రాత్రి 8 గంటలకు లక్కీడిప్‌లో బహుమతులు పొందే అవకాశం ఉందన్నారు. ఏపీ టెక్స్‌టైల్ ఫెడరేషన్ అధ్యక్షుడు, క్రెడాయ్ సలహాదారుడు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రాపర్టీ షోలో మంత్రులు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిదులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో క్రెడాయ్ గుంటూరు చాప్టర్ వైస్ ప్రెసిడెంట్ పూర్ణ చంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి, ట్రెజరర్ ఏడుకొండలు, జాయింట్ సెక్రటరీ మెట్టు సాంబశివారెడ్డి, షేక్ రఫీ, గుంటూరు క్రెడాయ్ యూత్ సభ్యులు శివనాగేశ్వరరావు, బాబురావు, కార్తీక్, నాగార్జున, రమాకాంత్, ప్రశాంత్‌రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆళ్ల శివారెడ్డి తదితరులు



పవిత్ర సంగమానికి సరికొత్త శోభ

- పర్యాటకులను ఆకర్షించేందుకు వినూత్న ప్రయోగం
- విదేశీతరహాలో నదిలో లగ్జరీ బోటింగ్-స్పీడ్ బోట్ రైడింగ్
- నీటిపై తేలియాడే రెస్టారెంట్లు ● నది మధ్యలో క్యాండిల్ డిన్నర్‌లు

పవిత్రసంగమం(ఇబ్రహీంపట్నం): పవిత్ర సంగమం సరికొత్త శోభ సంతరించుకుంటుంది. మేక్ ఇన్ ఇండియా స్ఫూర్తితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సహంతో ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు చేపట్టిన వినూత్న ప్రయోగానికి పవిత్ర సంగమం వేదికగా మారింది. వాటర్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కలసి చేపట్టిన లగ్జరీ బోటింగ్ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇలాంటి లగ్జరీ బోటింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు ప్రాంతాల్లో ఉన్నప్పటికి ఇంకా పెద్దగా ప్రాచుర్యం లభించలేదు. ఇటీవల జరిగిన సమావేశాల్లో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రాజెక్టులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు విదేశాల్లో నదీతీర ప్రాంతాల్లో పర్యాటకులు లగ్జరీ బోటింగ్, బైక్ రైడింగ్ వాటిపై ఆసక్తిని గమనించి ఇక్కడ కూడ ప్రారంభించాలని తలచి ప్రభుత్వాన్ని సంప్రదించటంతో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీనికోసం అమెరికా నుంచి ప్రత్యేకంగా లగ్జరీ బోట్స్, కియాస్కి-బోట్స్, బంపర్ బోట్స్‌ను దిగుమతి చేసుకుని పవిత్ర సంగమంనకు తీసుకువచ్చారు. ఈనెల రెండవ వారంలో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభించే విధంగా నిర్వాహకులు నిమగ్నమయ్యారు.

లగ్జరీ, స్పీడ్ బోటింగ్

పర్యాటకులు హాయిగా నదిలో విహరించేందుకు సుమారు నాలుగు లగ్జరీ బోట్లను నిర్వహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క బోటులో సుమారు 8మంది కుటుంబసభ్యులు వాటిపై విహరించనున్నారు. యువతీ యువకులు స్పీడ్ బోటింగ్ చేసేందుకు అనువైన కియాస్కి బోట్స్‌ను ఏర్పాటు చేస్తున్నారు.




పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ప్రత్యేకతలు ఇవీ..

- పర్యాటకులను ఆకర్షించేందుకు నది మధ్య రెస్టారెంట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి కొన్ని ఫ్లోటింగ్ రెస్టారెంట్లు, క్యాండిల్ డిన్నర్ లాంటివి ఏర్పాటు చేస్తున్నారు.
- ఉదయం టికెట్ తీసుకుని నదిలోకి వెళ్లిన జంట రాత్రి కూడ అక్కడే బస చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అల్పాహారం, వివిధ రకాల చైనీస్ ఐటెమ్స్, స్నాక్స్ బార్, నూతన దంపతులు ఏకాంతంగా గడిపే విధంగా నీటిపైనే అన్ని వసతులతో కూడిన గదులు నిర్మాణం చేస్తున్నారు.
- నది ఒడ్డున ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన మెరినా ఫిష్ అక్వేరియంను ఏర్పాటు చేస్తున్నారు. నిన్న పిల్లలను ఆకర్షించే విధంగా క్వాడ్ బైక్‌లు ఏర్పాటు చేస్తున్నారు.



స్పీడ్ బోట్



మెరినా ఫిష్ అక్వేరియం



క్వాడ్ బైక్ రైడింగ్

పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం..
జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం

జిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దనున్నట్లు జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం తెలిపారు. పవిత్ర సంగమంలో వాటర్స్ స్పోర్ట్స్ సింపుల్ ఇండియా, ఎన్ఆర్ఐ గుమ్మడపు పాపారావు నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న లగ్జరీ బోటింగ్ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాలువల సుందరీకరణ, రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో ఫుడ్ ప్లాజాలు, షాపింగ్ మాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పవిత్ర సంగమంనకు వచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు లగ్జరీ బోటింగ్, చిన్న పిల్లలకు ట్రంప్ పోలింగ్, క్యాండిల్ లైట్ డిన్నర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంగమంను మరింత పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు.



సంస్థ ప్రతినిధులతో మాట్లాడుతున్న కృష్ణా జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం

'లైట్ మెట్రో'కు డీపీఆర్ !

- ఇంటర్నేషనల్ కంపెనీకి అప్పగించాలని నిర్ణయం
- వారంలో టెండర్లు పిలిచే అవకాశం
- కేఎఫ్‌డబ్ల్యూ సంస్థతో సంప్రదింపులు
- లైట్ మెట్రోకు రుణ కీలక సంస్థగా.. కేఎఫ్‌డబ్ల్యూ
- పీపీపీ విధానంలో లైట్ మెట్రో

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు దిశగా ముందుకెళ్లటానికి అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) రంగం సిద్ధం చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును ప్రస్తుత మెట్రో కారిడార్‌లో సాకారం చేయటానికి ముందుగా డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్)కు రూపకల్పన చేయాల్సి ఉంది. డీపీఆర్ రూపకల్పన జరిగిన తర్వాతే ప్రాజెక్టును ఎలా ముందుకు తీసుకెళ్లాలో, వ్యయంపై పూర్తి స్పష్టత వ స్తుంది. సత్వరం డీపీఆర్ ప్రక్రియకు వెళ్లాలన్న ఆలోచనలో ఏఎం ఆర్‌సీ ఉంది. త్వరగా ప్రాజెక్టును సాకారం చేయాలంటే డీపీఆర్‌ను కూడా అంతే త్వరగా పూర్తి చేయించాల్సి ఉందన్న విషయాన్ని ఏఎంఆర్‌సీ గుర్తించింది. దీనిని దృష్టిలో ఉంచుకుని అంతర్జాతీయ కన్సల్టెన్సీ సంస్థకు బాధ్యతలు అప్పగించాలని భావిస్తోంది. అంతర్జా తీయంగా కన్సల్టెన్సీ ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవనుంది. సమగ్ర ప్రాజె క్టు నివేదిక (డీపీఆర్)ను నెల రోజుల్లోనే రూపకల్పన చేసి అప్పగించేందుకు వీలుగా మార్గదర్శనం చేయనున్నట్టు తెలుస్తోంది. టెండర్లు పిలిచే ముందు జర్మనీ దేశానికి చెందిన రుణసంస్థ 'కేఎఫ్‌డబ్ల్యూ' సంస్థతో సంప్రదింపులు చేయాలని ఏఎంఆర్‌సీ భావిస్తోంది. సరైన ప్రత్యామ్నాయం అధ్యయనం చేయించటం లోనూ, లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టు ఫీజుబిలిటీపై అధ్యయనానికి అంతర్జాతీయ నిపుణుడైన డాట్సన్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందించింది. డాట్సన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర వేసింది. 'కేఎఫ్‌డబ్ల్యూ' సూచనల మేరకు ముందుకెళ్లాలన్న ఉద్దేశంతో ఉన్న ఏఎంఆర్‌సీ డీపీ ఆర్ రూపకల్పనకు కన్సల్టెన్సీ సంస్థ కోసం టెండర్లు పిలిచే ముందు ఆ సంస్థ ఉన్నతాధికారులతో భేటీ కావాలని నిర్ణయించటం విశేషం.

పీపీపీ విధానంలోనే లైట్ మెట్రో

లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టును పీపీపీ విధానంలో టెండర్లు పిల వాలన్న ఆలోచనలో అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎం ఆర్‌సీ) ఉంది. అయితే ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఎంత వర కు ఆమోదిస్తుందన్నది కూడా ప్రశ్నార్థకంగా ఉంది. మెట్రో ప్రాజెక్టును లైట్ మెట్రో రైల్‌గా మార్చుకున్న దాఖలాలు అయితే దేశ వ్యాప్తంగా ఒకటి ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీకి కూడా ఇవ్వవచ్చేమోనన్న ఆశ ఉంది. విభజన నేపథ్యంలో రాష్ట్రానికి మెట్రో రైల్ ప్రాజెక్టును కేంద్రం కేటాయించడంతో దీనికి కేంద్రం ఆమోదముద్ర వేస్తుందా? అన్నది కూడా ఆసక్తికరంగా ఉంది.

సోషల్ ఆడిట్ వేగవంతం చేయాలి

ఉపాధి హామీ రాష్ట్ర డైరెక్టర్ శ్రీకాంత్



ప్రసంగిస్తున్న సామాజిక తనిఖీల డైరెక్టర్ శ్రీకాంత్, వేదికపై సునీల్‌కుమార్ తదితరులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: కూలీల వలసలను అరికట్టి పేద వర్గాలకు మెరుగైన జీవనోపాధి కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో సోషల్ ఆడిట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ విభాగం రాష్ట్ర డైరెక్టర్ జి.శ్రీకాంత్ ఆదేశించారు. గుంటూరు జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో గురువారం 13 జిల్లాల సామాజిక తనిఖీ విభాగం అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ మేనేజర్ ఎంఎన్ సునీల్‌కుమార్ అధ్యక్షత వహించారు.

డైరెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ప్రతి గ్రామంలో పెన్షన్‌లు, ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు జరగాలన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారుల నుంచి సమాచారం సేకరించి దానికి అనుగుణంగా పనులను పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌లు, ఉపాధి హామీ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఉపాధి హామీ కార్యక్రమానికి నిధుల కొరత లేకుండా చేస్తున్నట్లు తెలిపారు. ఆయా జిల్లాలో సామాజిక తనిఖీల అధికారులు, ఉద్యోగులు నిర్ణీత సమయంలో గ్రామ, మండలాల్లో పర్యటించి గ్రామసభలు నిర్వహించాలన్నారు. తనిఖీలలో వచ్చిన వివరాలను ప్రభుత్వానికి నివేదిక రూపంలో పంపాలన్నారు. సామాజిక తనిఖీలలో జాప్యం జరిగితే ప్రభుత్వ నిధులు సక్రమంగా ఖర్చు కావన్నారు. ప్రోగ్రాం రాష్ట్ర కోఆర్డినేటర్లు సి.నాగరాజు, కె.ఆశాలత, ఎం.కోనయ్య, వై.గౌరయ్య, కె.సత్యనారాయణ, లోకేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ అక్టోబర్ - మార్చి వరకు సామాజిక తనిఖీల ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పెన్షన్‌ల పంపిణీలో అనేక లోపాలు జరుగుతున్నట్లు డైరెక్టర్ దృష్టికి తెచ్చారు. లోపాలను సవరించడానికి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 13 జిల్లాల ఎస్‌ఆర్‌టిలు, ఇతర సిబ్బంది 2017 - 18 సామాజిక తనిఖీల ప్రణాళికలను రూపొందించారు.

నిశ్చితార్థ వేడుకకు ఆహ్వానం..

సీఎంకు అందించిన మంత్రి సునీత, తనయుడు శ్రీరామ్



తాడేపల్లి : రాష్ట్ర మంత్రి పరిటాల సునీత దివంగత నేత పరిటాల రవి కుమారుడు పరిటాల శ్రీరామ్ వివాహ నిశ్చితార్థం ఈ నెల 10న హైదారాబాదులో జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మంత్రి సునీత, ఆమె తనయుడు శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసానికి ఉండవల్లి విచ్చేసి నిశ్చితార్థ వేడుకకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పరిటాల శ్రీరామ్‌కు స్వీట్ తినిపించి నిశ్చితార్థ వేడుకకు హాజరవుతానని చెప్పారు. వారి వెంట మరో మంత్రి కాలువ శ్రీనివాసులు ఉన్నారు.

జన్మభూమి రుణం తీర్చుకోవాలని..

ఇనిమెట్లలో అభివృద్ధి పనులు చేపట్టనున్న 'కొండ్రకుంట'



కొండ్రకుంట చలపతిరావు

రాజుపాలెం: ఎక్కడ ఉన్నా.. ఎలా జీవించినా.. జన్మించిన భూమి రుణం తీర్చుకోవాలనే తపనతోనే అభివృద్ధిలో తనవంతు కృషి చేయాలనుకుంటున్నారు కొండ్రకుంట చలపతిరావు. తానా పాలక మండలి అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టిన మండలంలోని ఇనిమెట్ల గ్రామ నివాశి చలపతిరావు గ్రామాభివృద్ధే ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. నేడు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ఇనిమెట్ల, గణపవరం, రాజుపాలెం, అనుపాలెం, అంచులవారిపాలెం తదితర గ్రామాల్లో ఉన్న మొత్తం పది పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ప్రారంభించేందుకు తనవంతు ఆర్థికసాయం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఒక్కో తరగతి గదికి రూ.1.50లక్షలు ఖర్చు అవుతాయని వాటిలో రూ.45వేలు తన సొంత నిధులు ఇవ్వనున్నట్లు చెప్పారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చేపట్టిన మరుగుదొడ్ల నిర్మాణ కార్యక్రమానికి తనవంతు ఆర్థికసహాయంగా రూ.5లక్షలు అందజేశానన్నారు. రాష్ట్రంలో తుపాను వచ్చిన సమయాల్లో ఆర్థికసాయం అందజేసినట్లు తెలిపారు. వీటితో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయటం, రోగులకు ఉచితంగా మందుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేసినట్లు చెప్పారు.

నాట్స్ సహకారంతో పెసర సాగు



పెసర పంట పరిశీలిస్తున్న మోహన్‌కృష్ణ

తెనాలి రూరల్ : తెనాలి ఎన్నారై అగ్రిటెక్, నాట్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న సామూహిక పెసరపంట సాగును గురువారం నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ అధ్యక్షుడు మోహనకృష్ణ మన్నవ, ఎన్నారై అగ్రిటెక్ వైస్ ప్రెసిడెంట్ ఎం.సాంబశివరావు తదితరులు పరిశీలించారు. అనంతరం మోహనకృష్ణ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా సహకారం అందించేందుకు వేసవిలో మూడో పంటగా పెసర సాగును ఎన్నారై అగ్రిటెక్‌తో కలిసి సాగు చేస్తున్నట్లు తెలిపారు. పంటకు అయ్యే ఖర్చు అంతా తామే భరించి వచ్చిన లాభంలో రైతుకు వాటా ఇస్తామన్నారు. ఎన్నారై అగ్రిటెక్ ఉపాధ్యక్షుడు ఎం.సాంబశివరావు మాట్లాడుతూ, పంట నష్టం వాటిల్లినా రైతుపై ఎటువంటి భారం ఉండదని పైగా పాడైపోయిన పంటను రైతులు పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించుకోవచ్చని అన్నారు. ఈ ఏడాది కూడా ఈ పరిసర ప్రాంతంలో వేసిన 500 ఎకరాల్లో పంట బాగా పండిందని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ కె.నరసింహారావు, ఈదర అంకినీడు తదితరులు పాల్గొన్నారు.

పీజీ పరీక్షలో సిబార్ విద్యార్థికి మొదటి ర్యాంక్

అభినందించిన యాజమాన్యం, అధ్యాపకులు



విశ్వచైతన్యను అభినందిస్తున్న యాజమాన్యం

పెదకాకాని : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఈ ఏడాది జూలైలో నిర్వహించిన పీజీ పరీక్షల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో సిబార్ విద్యార్థి విశ్వ చైతన్య మొదటిర్యాంకు సాధించారు. రెండు తెలుగురాష్ట్రాల్లో హెల్త్ యూనివర్సిటీ పీజీ పరీక్షల్లో 82శాతం మార్కులు సాధించి మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారు. గురువారం తక్కెళ్లపాడు సిబార్ దంతవైద్య కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు ఆ విద్యార్థినిని అభినందించారు. డాక్టర్ విశ్వ చైతన్య బీడీఎస్ కోర్సును విష్ణు డెంటల్ కళాశాలలో చదివారు. ఎండీఎస్ (పీజి) కోర్సు చదివేందుకు 2014లో సిబార్ కళాశాలలో చేరారు. తెనాలికి చెందిన నాగేశ్వరరావు, అనురాధ దంపతుల కుమారుడైన చైతన్య చదువులో ప్రథమస్థానంలో నిలుస్తూ వస్తున్నాడు. ఈ ఏడాది జూలై 4,5 తేదీల్లో ఆంధ్రాలో, 8,9 తేదీల్లో తెలంగాణాలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పీజీ విద్యార్థులకు ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ చైతన్యను సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్, చీఫ్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎల్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి కృష్ణ మోహన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

నేడు కృష్ణానది పరిరక్షణ యాత్ర

తుళ్లూరు: కృష్ణానది పరిశీలన - పరిరక్షణ యాత్ర శుక్రవారం తుళ్ళూరు మండలంలో జరుగుతుందని రాజధాని ప్రాంత రైతు, రైతు కూలీ హక్కుల పరిరక్షణ సమితి కన్వీనర్ అనుమోలు గాంధీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ యాత్రలో రామన్ మెగసెసె అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్, నేచురల్ సిటీస్ రూపకర్త ప్రొఫెసర్ విక్రమ్ సోని, ఏక్తా పరిషత్ చైర్మన్ రాజగోపాల్, ఆర్థిక, సామాజిక, పట్టణ పరిశోధన నిపుణులు ప్రొఫెసర్ రామచంద్రయ్య, జలసాధన సమితి అధ్యక్షుడు దూశర్ల సత్యనారాయణ, పర్యావరణ పరిరక్షకుడు గోవిందాచార్యులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో అనేకమంది నదీ పరిరక్షణ కార్యకర్తలు పాల్గొంటారని పేర్కొన్నారు.

గురి తప్పని బాణం



● జ్యోతి సురేఖ పేరు అర్జున అవార్డుకు సిఫార్సు

● ఆనందం వెలిబుచ్చుతున్న క్రీడాకారిణి జ్యోతి సురేఖ, తల్లిదండ్రులు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: అర్జున అవార్డు.. క్రీడల్లో ఆ ఘనత అతి కొద్ది మందికే దక్కుతుంది. ఆ శిఖరాన్ని చేరుకోవాలంటే కఠోర శ్రమతోపాటు ఎంతో ఓర్పు, నేర్పు అవసరం. చిన్న వయసులోనే విజయవాడకు చెందిన విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఆ ఘనత దక్కనుంది. ప్రస్తుతం ఆమె పేరును అధికారులు అర్జున అవార్డుకు సిఫార్సు చేశారు. ఎంపిక ఇక లాంఛనమే. దీంతో నగరంతోపాటు జ్యోతి ఇంట్లో కూడా సందడి వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా జ్యోతి సురేఖ, ఆమె తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. క్రీడలపై తమ కుటుంబానికి ఉన్న మక్కువ కొద్దీ ఆడపిల్ల అయినా.. క్రీడల్లో నిలదొక్కుకోగలదనే నమ్మకంతో ప్రోత్సహించామని తల్లిదండ్రులు సురేంద్రకుమార్, శ్రీ దుర్గాలు తెలిపారు. ఐదేళ్ల వయసులోనే కృష్ణానదిలో ఐదు కిలోమీటర్ల మేర ఈత కొట్టి రికార్డు సృష్టించిన తమ కుమార్తె భవిష్యత్తులో పేరు నిలబెడుతుందని ముందే ఊహించినట్లు తండ్రి సురేంద్ర వివరించారు. 2012లో సురేఖను రెండుసార్లు అమెరికాకు పంపించి శిక్షణ ఇప్పించామన్నారు. రాష్ట్రంలో క్రీడా ప్రతిభకు కొదవ లేదని, అవకాశాలు, సౌకర్యాలు కల్పిస్తే సత్తా చాటగలుగుతారని జ్యోతి తండ్రి తెలిపారు. తన కుమార్తెకు ఇంత పేరు వస్తున్నందుకు ఆనందపడాలో.. తమ రాష్ట్రం నుంచి ఆడనందుకు బాధపడాలో తెలియడంలేదని విచారం వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడలో శిక్షణ తీసుకుంటున్న సమయంలో గోకరాజు గంగరాజుకు చెందిన స్థలంలో ప్రాక్టీసు చేయాల్సిన పరిస్థితిని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఇండియాలో ఆర్చరీ తరఫున రికార్డుల్లో అధిక శాతం తన కుమార్తె పేరున ఉన్నందుకు ఆనందం వ్యక్తంచేశారు. దేశ రికార్డుల్లో ఒకటైన 720 గ్రేడుకు 699 మార్కులు సాధించి ఉత్తమ ర్యాంకును సొంతం చేసుకుందని, అలాగే వరల్డ్ వైడ్‌గా ఉత్తమ ర్యాంకు 12ను సాధించిన తన కుమార్తె కొన్ని పోటీల్లో పాల్గొనని కారణంగా ప్రస్తుతం 22వ ర్యాంకులో కొనసాగుతుందని చెప్పారు.

అమ్మా నాన్న ప్రోత్సాహమే...

జర్మనీలో జరగబోవు వరల్డ్ ఛాంపియన్‌షిప్ వెళ్లబోతున్న కారణంగా న్యూఢిల్లీలో ఉన్న జ్యోతి సురేఖతో 'ఆంధ్రజ్యోతి' ఫోన్లో సంభాషించింది. తన పేరును సిఫారసు చేయడంపై ఆనందం వ్యక్తం చేసింది. తనకు మొదట్నుంచి క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువని, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు ఊతమిచ్చిందని తెలిపింది.

మురిసిన 'నడింపల్లి'

చెరుకుపల్లి: జ్యోతిసురేఖకు అధికారులు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంతో ఆమె స్వగ్రామం చెరుకుపల్లి మండలం నడింపల్లిలో పండగ వాతావరణం కనిపించింది. జ్యోతిసురేఖ గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఆర్చరీలో రాణిస్తూ ఆర్చరీ ఉమెన్స్ కాంపౌండ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 12వ స్థానానికి చేరింది. తమ ప్రాంత క్రీడాకారిణి జ్యోతిసురేఖకు అర్జున అవార్డుకు సిఫారసు చేయడంపై రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, చెరుకుపల్లి ఎంపీపీ మొఖమాటం పార్వతి, జడ్పీటీసీ పిట్టు శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అవ్వారు రామారావు, రేపల్లె మార్కెట్ యార్డు డైరెక్టర్ వెన్నం కిషోర్, తహశీల్దారు ఎ.శేషుకుమార్, ఎంపీడీవో సుభాని హర్షం వ్యక్తం చేశారు.

జన్మభూమి కమిటీల రద్దు

ప్రభుత్వానికి, పార్టీకి చెడ్డ పేరు వస్తుందని సీఎం నిర్ణయం
పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సేవా కార్యక్రమాలు
పార్టీ సమన్వయ కమిటీలో చర్చించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: ప్రభుత్వానికి అప్రతిష్ఠ తీసుకువస్తున్న జన్మభూమి కమిటీలను రద్దు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇకపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతోనే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. గురువారం అమరావతి రాజ ధానిలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి ముందు జరిగిన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఈ అంశాన్ని సీఎం ప్రస్తావిస్తూ ఎమ్మెల్యేలంతా కొత్త వారిని నియమించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పార్టీ నాయకులు, కార్యక ర్తలను ప్రజలకు మరింత చేరువ చేసి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక జన్మభూమి కమిటీలను నియమించారు. గుంటూరు నగరం, మునిసిపాలిటీల్లో ప్రతీ డివిజన్/వార్డులో ఐదుగురు సభ్యులతో కమిటీలను నియ మించారు. స్థానిక ఎమ్మెల్యేలు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జిల ఆదేశాల మేరకు పార్టీకి చెందిన ముగ్గురు పురుషులు, ఇద్దరు పొదుపు సంఘాల మహిళలను కమిటీల్లో నియమించారు. ఆ వివరాలను ఎమ్మెల్యేలు మునిసిపాలిటీ, ప్రభు త్వ శాఖలకు అందజేశారు. అయితే జన్మభూమి కమిటీల్లో కొంతమంది సేవాభావంతో కాకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణ లున్నాయి. అధికారులతో కుమ్మక్కై లబ్ధిదారులను లంచాల కోసం పీడిస్తుండటంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తున్నది. పెన్షన్లు, రుణాలు, ఇళ్లు, కుళాయిలు, భవన నిర్మాణ ప్లాన్‌ల విషయంలో జన్మభూమి కమిటీ సభ్యుల ప్రమేయం మితిమీరిందన్న ఫిర్యాదులు సీఎంకు అందాయి. పంచాయతీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొన్నది. అంతా తమ అదుపు ఆజ్ఞల్లోనే జరగాలన్న రీతిలో వ్యవహరిస్తున్నారు. జన్మభూమి కమిటీలు వ్యవహరిస్తున్న తీరుని అవకాశంగా చేసుకుని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. కమిటీల వలన ఆశించినంత మైలేజ్ రాలేదని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అమలులో ఉన్న కమిటీలన్నింటిని రద్దు చేయాలని నిర్ణయించారు. ఇకపై పార్టీ ద్వారానే ప్రజలకు సేవ చేయాలని ఆదేశించారు. సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్యన వారధిలా ఉండి సంక్షేమ ఫలాలు వారికి అందేలా చూసి మైలేజ్ తీసుకురావాలని స్పష్టం చేశారు. జన్మభూమి కమిటీల రద్దు నిర్ణయం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.

రచయిత్రి విజయశ్రీకి జీవిత సాఫల్య పురస్కారం



గుంటూరు: ప్రముఖ రచయిత్రి, కళాభారతి పోగుల విజయశ్రీని జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేశారు. జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతిమాసం రచన కోసం కార్యక్రమంలో భాగంగా ఈ మాసం పోగుల విజయశ్రీకి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి జీవిత సాఫల్య పురస్కారం అందిస్తారని జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ఎం సుభానీ తెలిపారు. ఏపీ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వెంకట సుబ్బయ్య అధ్యక్షతన ఈ నెల 6న బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి ఆలయంలోని పద్మావతి కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేస్తారని ఆయన తెలిపారు. సారస్వత కళానిధి డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, ఎన్.వెంకట సత్యనారాయణ, సంయుక్తంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. అన్నమయ్య సేవాసమితి అధ్యక్షుడు మస్తానయ్య, సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఎన్.తిరుపతయ్య, గౌరవాధ్యక్షుడు జేపీ వెంకటేశ్వర్లు, నాగపూర్ విశ్వవిద్యాలయం విశ్రాంత గ్రంథపాలకులు డాక్టర్ పోగుల శేషగిరి కుమార్, సీనియర్ సిటిజన్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు గద్దె రామతులసమ్మ తదితరులు హాజరవుతారన్నారు.

ఉద్యోగావకాశాలు

➻ **గృహిణులకు, రిటైర్డ్** ఉద్యోగులకు, గుంటూరులోని ప్రముఖ కంపెనీలో ఉద్యోగావకాశాలు. అ: ఇంటర్ ఆపైన, వ: 25 నుండి 65సం॥, పాన్ కార్డు తప్పనిసరి. ఫోన్ : 9594100003
AJG-400457

➻ **సువర్ణకుటీర్ డెవలపర్స్** ప్రై॥లి॥ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ లేడీస్ / జంట్స్, జీ॥ 7,000/- to 25,000/-. 9/3 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 9000316688, 9000307788
AJG-400458

➻ **విజయవాడ, గుంటూరు** నందు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ సర్వీసు కొరకు అనుభవం గల సిబ్బంది కావలెను. ఫోన్ : 9885506409
SAAA-211

➻ **ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో** పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, లిక్కర్ బాయ్స్, హెల్పర్స్, సప్లయిర్స్ కావలెను. భోజనం + వసతి సదుపాయం కలదు. సంప్ర॥ 70327 84260
AJG-400260

➻ **గుంటూరులోని** నిరుద్యోగులకు, ఉద్యోగులకు మా Wellness Solutions నందు 42 మందికి P/T, F/T అవకాశాలు. సంప్ర॥ 9705258014, 8143888150
AJG-387955

➻ **నూతనంగా ప్రారంభిస్తున్న** మా బ్రాంచిలలో ట్రైనీ మేనేజర్స్‌గా పని చేయుటకు 26 సం॥లోపు యువతీ, యువకులకు అవకాశం కలదు. Q : 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమ, నో ఫీజు, ఫ్రీరూమ్. సెల్ : 7674959546
AJC-397115

➻ **ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు** స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : 94947 86411
AJB-0007

➻ **SP Sunrise (R)** కంపెనీ ఆఫీసులో తెనాలి, పిడుగురాళ్ల, వినుగొండ, సత్తెనపల్లి, మాచర్ల మండలాల్లో పర్మినెంట్ జాబ్ చేయటకు 9th- ఇంటర్, ITI, 17-24 సం॥లోపు యువకులు కావలెను నోఫీజు, రూం ఫ్రీ. సంప్ర: 9177109449
AJW-5932

WANTED

➻ **ప్రముఖ తేజ కమ్యూనికేషన్** ఐడియా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 20 & Sales Executives 10 కావలెను. జీతం : 8000-10,000/-. ఫోన్ : 9603302888, 7288968309
RK-938

స్థలం అమ్మకము

➻ **గుంటూరు సిటీలోని చౌత్రాసెంటర్‌లో,** రామాలయం దగ్గర నూకవారి వీధిలో శ్రీ సత్యసాయి ఐడిల్ స్కూల్ ఎదురు తూర్పు ఫేసింగ్ 220 గజాలు (30X66) అమ్మకానికి కలదు. సంప్ర॥ 9290144299, 8328030353
AJG-387017

రియల్ ఎస్టేట్

స్థలం కావలెను

➻ **అమరావతి రాజధానికి** దగ్గరలో 40 అడుగుల రోడ్డు మార్గం కలిగిన 1 ఎకరం నుండి 20 ఎకరాల పొలములు అమ్మదలచిన. డైరెక్ట్ పార్టీ మరియు మీడియేటర్లు. సంప్ర॥ 8367244499
RK-931

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

➻ **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577
RK-933

PLOT FOR SALE

➻ **గుంటూరు-చిలకలూరిపేట,** కాటూరి మెడికల్ కాలేజీ ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2 లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3 లక్షలకే. సంప్ర॥ 9492553405
NAM-285

FLAT FOR SALE

➻ **శ్రావణమాస మహా ఆఫర్** భారి డిస్కౌంట్ : New 2BHK, 3BHK, 4BHK Duplex Flats గేటెడ్ కమ్యూనిటీ సుగుణ రియల్‌ఎస్టేట్, సంప్ర॥ 9490594855
AJG-387021

➻ **డ్యూప్లెక్స్ విల్లాస్** ఓపెన్ ప్లాట్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సెస్ రోడ్‌ని ఆనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర : 77949 91455
AJB-1713

అమ్మకము

➻ **కొల్లూరులోని 180లోతు** X 90 వెడల్పు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మోడరన్ రైస్ మిల్ & ఖాళీ స్థలం కలిపి 40 సెంట్లు అమ్మబడును. స్థలం డెవలప్‌మెంట్‌కు మిల్లు విడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 8500513758
AJG-387498

➻ **2 BHK Flat** 1060 sft W/F 9 Y Municipal School Road, Pattabhipuram. Cell : 9160088814
AJH-18130

➻ **ఓంకార్ ఆటో ఫైనాన్స్,** ఆటోనగర్, కలేబాయ్ హోటల్ ప్రక్కన 2వ క్రాస్ మంగళగిరి, గుంటూరు. అప్పి పాసింజర్ ఆటోలు 2010, 2011, 2012, 2013, 2014, 2015, 2016 మోడల్స్ గల ఆటోలు అమ్మకం. 99495 58181, 93999 65213
AJB-392231

వెహికల్ ఫర్ సేల్

➻ **కార్లు అమ్మదలచిన/** కొనదలచిన వారు సంప్ర॥ శ్రీ కనకదుర్గా కార్ బజార్, VSR కాలేజి ప్రక్కన, తెనాలి. టాటా సఫారీ VX 2008, GX 2009, టాటా ఇండిగో 2012 LX ECS, 2010 CS, 2009 CS LX, 2008 CL LX, ఇండికా 2005, 2008 DLS, 2009 DLS, 2011 LS CR4, వర్ణ 2007 SX, 2006, Alto 800 2013, 2009 Alto LXI 2011 షిఫ్ట్ డిజైర్, 2009 షిఫ్ట్ LDI, 2002 Zendi Fourd ఫియాస్టా, SX 2007, 2006, Acent హోండాయ్ 2006 DLS, 2002 Zen Petrol VXI, Hondai Elantra 2005, మారుతి 800 2007 A/c, ఇన్నోవా 2009 G4, ఫైనాన్స్ సౌకర్యం కలదు. సెల్ : 8919340904, 7989020400
AJG-387496

అద్దెకు

➻ **తెనాలి ఐతానగర్ NSS** కళ్యాణ మండపం దగ్గరలో ఇండివిడ్యువల్ హౌస్ 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్ లో 2BHK ప్లాట్లు అద్దెకు కలవు. 9291902240.
AJG-400401

➻ **A.T. అగ్రహారం** 7వ లైను చివర నూతనంగా నిర్మించబడిన 3 అంతస్థుల భవనంలో 1వ మరియు 2వ ఫ్లోర్‌లో (2BHK) నార్త్ ఫేసింగ్ అద్దెకు కలదు. ఫోన్ : 9866260557
AJG-387935

కమర్షియల్

➻ **గుంటూరు ఏటుకూరురోడ్డు,** వెంకటేశ్వర వేబ్రిడ్జి ప్రక్కన నవత ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఉత్తర ఫేస్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9885512395, 9885596171
AJG-387957

➻ **గుంటూరు అమరావతిరోడ్డు** భారత్‌పేట 1వ లైను మానసక్లినిక్ ప్రక్క బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ (each 1000sft) కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8790247403, 9701220603
AJG-387949

లీజుకు

➻ **ప్రకాశంజిల్లా గిద్దలూరులో** నంద్యాల-ఒంగోలు హైవే ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన న్యూ ప్రవీణ్ హోటల్ కలదు. ఇందులో 10 డబుల్ రూములు, 11 సింగిల్ రూములు, 4 ఎసి రూములు, 2 ఎసి సూట్ రూములు, కాన్ఫిడెన్స్ హాల్, డైనింగ్ హాలు, వంటరూము, పూర్తి వంట సామాగ్రి కలవు. ప్రతి రూముకు ఎసి, టివి, బెడ్స్, ఫర్నిచర్స్, ఫ్యాన్లు, అటాచ్డ్ బాత్‌రూమ్స్ సదుపాయం కలదు. నీటి బోరు, 30 కార్లు పెట్టుకొనే పార్కింగ్, 2 షాపులు వసతులు గల హోటల్ 2సం॥ లీజుకు ఇవ్వబడును. సెల్ : 94400 65345, 98489 82188
AJO-372442

గోల్డ్ ఫైనాన్స్

➻ **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517
AJB-385927

➻ **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777
AJB-392166

లోన్స్

➻ **DHILLON HERE PURCHASE PVT. LTD.** నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600
AJH-276

సర్వీసెస్

➻ **రొయ్యలు,చేపలు ఆరోగ్యవంతమైన** పెరుగుదలకు కావలసిన అన్ని పోషక విలువలు కలిగిన "మల్లిఖార్జున గ్రోత్ ప్రమోటర్" కొరకు సంప్ర : డి.పాపారావు సెల్ : 94419 54675 ఇది 33 సం. కృషి ఫలితం.
AJB-392453

ఎగ్‌డోనర్ కావలెను

➻ **28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు** IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174
AJB-385896

మ్యారేజ్ సర్వీసెస్

➻ **రాధాకృష్ణ మ్యారేజ్ లైన్స్,** 22 సం॥ అనుభవం వున్న సంస్థ కమ్మవారికి మాత్రమే. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. తెనాలి. నాగళ్ళ రాధాకృష్ణ చౌదరి, సెల్ :9347635086. nagallarkm@gmail.com
AJG-387500

ఎడ్యుకేషన్

➻ **ఆగస్టు 13 నుండి** ఇంటర్ పాస్/ఫెయిల్/పూర్వ విద్య లేకుండా - ఒకే సం॥/ 2 1/2 సం॥రాలలో జరిగే B.Sc, B.Com, BA, B.Tech, MBA లను మార్చి 18కి 1 సం॥లో ఇంటర్, 10th లను పాస్ గ్యారంటీతో అత్యధిక ఫైన్‌తో (7-8-17 లోగా పొందుటకై సంప్ర॥ 9346446079
AJG-387796

స్పోకెన్ ఇంగ్లీష్

➻ **ఛాలెంజ్ !** ఇంగ్లీషు 50 గట్లతో సులభంగా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 Boxes of Spoken English 5/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029
RK-932

ఆరోగ్యం

నేనున్నాను

➻ **విద్యార్థుల సమస్యలు,** నత్తి, గుండెదడ, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, వ్యసనాలు, ప్రేమ, సెక్స్, ఎయిడ్స్, ఫోబియా సమస్యల పరిష్కారానికి సంప్ర॥ డా॥పులి శ్రీనివాసులు, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, శ్రీ మైండ్‌కేర్, గుంటూరు. 9440853277.
AJG-400459

జ్యోతిష్యం

➻ **ఓం శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం,** జ్యోతిష్యరత్నం పండిట్ శ్రీ దుర్గా ప్రసాద్ శాస్త్రి గారు హస్తరేఖ ప్రావిణ్యులు దుర్గాదేవి ఉపాసకులు భక్తుల కోరిక పైన గుంటూరు నగరంలో వచ్చి ఉన్నారు. మీ జాతకం కుండలి హస్తరేఖలు జన్మ పత్రిక మీ ఫోటో చూసి మీ జీవిత భవిష్యత్ శాస్త్రంగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, వ్యాపారంలో లాభనష్టాలు, కుటుంబ, ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా స్త్రీ పురుషుల ప్రేమ వివాహం, మానసిక అశాంతి, ఆర్థిక ఇబ్బంది, భార్యభర్తల గొడవలు, లగ్నం సంతానం లేని వారికి, గృహ వాస్తు, శత్రుబాధలు మొ॥ ఎటువంటి సమస్యలకైన దుర్గాదేవి పూజలు చేసి పరిష్కారం చూపబడును. సంప్ర॥ ఉ.9.00 నుండి సా.7.00PM వరకు శివా అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.7, బ్యాంక్ ఆఫ్ బరోడా వెనుక లైను, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9010376163
AJG-387798

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఆస్తి.. అంకితం

రామకృష్ణ మఠానికి రూ.1.20 కోట్ల ఆస్తి అప్పగించిన చిలుకూరి

ఆస్తి పత్రాలు అప్పగించిన బాలాత్రిపురసుందరి ట్రస్టీలు


బాలాత్రిపుర సుందరి రెండస్తుల భవనం

తెనాలి కల్చరల్: సామాజిక సేవలో నేను సైతం అంటూ కలలుకన్న బాలాత్రిపుర సుందరి సంకల్పం ఊపిరి పోసుకుంది. తాను మృతి చెందిన తర్వాత ఆస్తి మొత్తాన్ని సామాజిక, ఆధ్యాత్మిక సేవలందిస్తున్న రామకృష్ణ మఠానికి అప్పజెప్పాలని వీలునామా రాసి ట్రస్టీలకు అప్పజెప్పింది. మూడేళ్ల క్రితం మృతి చెందిన చిలుకూరి బాలాత్రిపురసుందరి ఆశయాన్ని ట్రస్టీలు రామకృష్ణ మఠ మైలాపూర్, చెన్నై కార్యదర్శి సత్యజ్ఞానానంద స్వామికి గురువారం అధికారికంగా అప్పగించారు. గతంలో రూ.2 లక్షలను వారణాసిలోని కాశీ అన్నపూర్ణ అన్న క్షేత్ర ట్రస్ట్‌కు బాలాత్రిపుర సుందరి విరాళం అందజేశారు.

ఆస్తి సమాజసేవకు..

పట్టణానికి చెందిన చిలుకూరి బాలాత్రిపురసుందరి ఎంఎస్సీ చదివారు. బ్యాంకు ఆఫ్ ఇండియాలో నగదు అధికారిగా బాధ్యతలు నిర్వహించారు. వివాహమైన నాలుగేళ్లకే భర్త కనిపించకుండా పోయారు. ఆమెకు పిల్లలు కూడా లేరు. ఆఖరి దశలో తన ఆస్తి మొత్తాన్ని సమాజాభివృద్ధికి వినియోగించాలని తలంచారు. క్యాన్సర్ వ్యాధితో 57 ఏళ్ల ప్రాయంలో ఆమె మృతి చెందారు. నాజరుపేటలోని అబ్బరాజువారి వీధిలోని 193 గజాల స్థలంలో ఉన్న రెండంతస్తుల భవనాన్ని, దీంతో పాటు బ్యాంకులో నిల్వ చేసుకున్న 12 లక్షల నగదును మఠానికి చెందాలని ట్రస్టీలకు అందజేయాలని వీలునామా రాశారు. సంకా వెంకటేశ్వరరావు, మద్ది రామకృష్ణ, బీవీ లక్ష్మీనారాయణ, చింతలపాటి రామకృష్ణలు ఇప్పటి వరకు ఆమె ఆస్థిని కాపాడుతూ వచ్చారు. 2014లో బాలాత్రిపురసుందరి మృతి చెందారు. ట్రస్టీలో ఒకరైన వెంకటలక్ష్మీనారాయణ కూడా మృతి చెందారు. ఈ క్రమంలో మఠం నుంచి గురువారం పట్టణానికి వచ్చిన సత్యజ్ఞానానంద స్వామికి ట్రస్టీలతో పాటు భక్తులు విశ్వేశ్వరరావు, శివకుమార్‌లు అధికారికంగా ఆస్థి పత్రాలను, నగదును అప్పగించారు.


బాలాత్రిపుర సుందరి

సత్‌కార్యాలకే వినియోగం: కార్యదర్శి సత్యజ్ఞానానంద స్వామి

బాలాత్రిపుర సుందరికి సంబంధించిన ఆస్తి, నగదును రామకృష్ణ మఠం తరపున సత్ కార్యాలకు వినియోగిస్తాం. ఆమె విల్లును మిషన్ చెందిన హెడ్ క్వార్టర్ కలకత్తా వారు పరిశీలించి నిర్ణయం తీసుకుంటారు. తెనాలిలోనూ మిషన్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రతి పైసా సద్వినియోగం అవుతుంది.


ట్రస్టీలతో రామకృష్ణ మఠం కార్యదర్శి సత్యజ్ఞానానంద స్వామి

జోన్‌లో ఐదుగురు ఏవోలకు ఏడీలుగా పదోన్నతులు

● నెల్లూరులో నలుగురికి పోస్టింగ్‌లు


(ఆంధ్రజ్యోతి- గుంటూరు) వ్యవసాయశాఖలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని జోన్‌లో ఐదుగురు ఐదుగురు ఏవోలకు అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)లుగా పదోన్నతులు కల్పిస్తూ గురువారం రాత్రి వ్యవసాయశాఖకమిషనర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ ఉత్తర్వులు ఇచ్చారు. గుంటూరు జిల్లా అచ్చంపేటలో పని చేస్తున్న ప్రవీణ, చిలకలూరిపేటలో పని చేస్తున్న కె.శ్రీనివాసరావు మండల వ్యవసాయశాఖాధికారులు (ఎంఏవో) ఏడీలుగా పదోన్నతులు ఇచ్చారు. నెల్లూరుజిల్లాలో పని చేస్తున్న దేవసేనమ్మ, జి.అనిత, గుంటూరు కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణలు ఏడీలుగా పదోన్నతులు పొందారు. వీరిలో దేవసేనమ్మ, జి.అనిత, ప్రవీణలను నెల్లూరు జిల్లాకు కేటాయించారు. కమిషనర్ కార్యాలయంలో పని చేస్తున్న జయకృష్ణను అక్కడే ఏడీగా నియమించారు. చిలకలూరిపేటలో పని చేస్తున్న ఏవో శ్రీనివాసరావుకు పదోన్నతి కల్పించినా పోస్టింగ్ ఇవ్వలేదు.


శ్రీనివాసరావుకు గుంటూరు ఏడీ పోస్టు ఇవ్వాలనే ప్రతిపాదనలతో ప్రస్తుతం పోస్టింగ్ ఇవ్వలేదని చెబుతున్నారు. గుంటూరు ఏడీ నున్నా వెంకటేశ్వర్లుకు త్వరలో డీడీగా పదోన్నతి రాబోతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని శ్రీనివాసరావు గుంటూరు ఏడీ పోస్టుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు దీనిలో భాగంగానే ప్రస్తుతం పోస్టింగ్‌లు ఇవ్వలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

కుడి, ఎడమ కాలువలకు 50 వసంతాలు

● జాతికి అంకితమిచ్చిన ఇందిరమ్మ

● రైతుల పాలిట కల్పతరువు


నాగార్జున సాగర్ కుడికాలువ


కుడి జలవిద్యుత్ కేంద్రంలోని టర్బైన్లు



కుడి, ఎడమ కాలువలను జాతికి అంకితమిస్తూ ప్రసంగిస్తున్న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ (ఫైల్)

విజయపురి సౌత్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్నపూర్ణగా రైతుల పాలిట కల్పతరువుగా విరాజిల్లుతున్న నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలను జాతికి అంకితమిచ్చి శుక్రవారానికి 50 వసంతాలు నిండుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి తొలిప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 1955 డిసెంబర్ 10న శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు రూపకల్పనకు ఆనాటి ప్రముఖ ఇంజనీర్ కేఎల్ రావు, ముత్యాల జమీందార్ మహేశ్వరప్రసాద్ ఆలోచనలే మూలంగా చెప్పవచ్చు. ప్రాజెక్ట్ నిర్మాణానికి వేలాది మంది కార్మికుల శ్రమశక్తి, వందలాది మంది ప్రాణార్పణలు ఎప్పటకీ గుర్తుండిపోతాయి. ఈ ప్రాజెక్ట్ 1970లో నిర్మాణాన్ని పూర్తిచేసుకుంది. డ్యాం నిర్మాణదశలో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ మొట్టమొదటి చీఫ్ ఇంజనీరుగా పనిచేసిన మీర్ జాఫర్ అలీ నిబద్ధత కొనియాడదగింది. ప్రపంచ రాతి నిర్మాణాల ప్రాజెక్టుల్లోకెల్లా నాగార్జునసాగర్ డ్యాం పొడవు, ఎత్తుల్లో ప్రథమస్థానంలో ఉండడం విశేషం! నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు, ఇది 285చ.కి.మీ. విస్తీర్ణంతో 408 టీఎంసీల నీటి సామర్థ్యాన్ని కలిగివుంది. వరదలకు రిజర్వాయర్‌లో పూడిక చేరడంతో సాగర్‌లో నీటి నిల్వసామర్థ్యాన్ని 312 టీంఎసీలుగా ప్రభుత్వం నిర్ధారించింది. అంటే సుమారు 96 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యాన్ని రిజర్వాయర్ కోల్పోయింది.

జవహర్ కెనాల్

కుడికాలువకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి 1956 అక్టోబర్ 10న శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ కాలువకు అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1967 ఆగస్టు 4న నీటిని విడుదల చేసి జాతికి అంకితమిచ్చారు. దీనిని జవహర్ కెనాల్ అని పిలుస్తారు. రిజర్వాయర్ నుంచి ఈ కాలువకు హెడ్‌రెగ్యులేటర్‌తో కూడిన 9 గేట్లను అమర్చారు. ఈ కాలువ గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో సుమారు 203కి.మీ. ప్రవహిస్తూ రైతన్నల ఆశాజ్యోతిగా వెలుగొందుతోంది. ఈ కాలువ కింద 11.74 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ కాలువ కింద ఆయకట్టును 22 బ్లాకులుగా విభజించారు. వీటికి 9 బ్రాంచ్ కెనాల్స్ కలిగి 5342 కి.మీ. పంటలకు నీటిని అందిస్తోంది. దీనికితోడు ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 14400 కి.మీ. మేర పంటలకు నీరు అందుతోంది.

లాల్‌బహదూర్ కెనాల్

జై జవాన్.. జై కిసాన్ అని నినాదించిన మాజీ ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి జ్ఞాపకార్థం సాగర్ ఎడమ కాలువకు లాల్ బహదూర్ కెనాల్ అని నామకరణం చేశారు. ఈ కాలువకు 1959లో అప్పటి రాష్ట్ర గవర్నర్ బీమ్‌సేన్ సచార్ శంకుస్థాపన చేయగా, ఇందిరాగాంధీ కుడి కాలువతోపాటే ప్రారంభోత్సవం చేశారు. ఈ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. మొత్తం 297 కి.మీ. పరిధిలోని పొలాలకు సాగునీరు అందుతుంది. దీనికున్న 7 బ్రాంచ్ కాలువల ద్వారా 7722 కి.మీ. ఫీల్డ్ ఛానల్స్ ద్వారా 9654 కి.మీ. పంట పొలాలను సస్యశ్యామలం చేస్తుంది. వీటికి తోడు 26 క్రస్ట్ గేట్లద్వారా విడుదలయ్యే నీటితో కృష్ణాడెల్టా ప్రాంత రైతులకు పంటలు పండించేందుకు ఉపయోగకరంగా ఉంది.

జలవిద్యుత్ కేంద్రాలు

నాగార్జున సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్ట్‌గా సేద్యపు నీటినే కాకుండా జలవిద్యుత్ ఉత్పత్తి చేసే కేంద్రంగా కూడా ప్రాముఖ్యాన్ని పొందింది. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌పై నిర్మించిన 410మెగావాట్ల ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, కుడి కాలువపై 90మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రం, ఎడమ కాలువపై 60 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రాలను నిర్మించారు. వీటికితోడు కుడికాలువపై హైడల్ పవర్ ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తూ రాష్ట్రంలో సాగు, తాగునీటితోపాటు విద్యుత్ కొరతను కూడా తీరుస్తోంది. అందుకే దీనిని బహుళార్థ సాధక ప్రాజెక్ట్ అని కూడా అంటారు.

నేడు నెహ్రూకు నివాళులు

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ సీఈ వీర్రాజు ఆధ్వర్యాన శుక్రవారం కుడికాలువ వద్ద ఏర్పాటుచేసిన చాచా నెహ్రూ విగ్రహానికి ఘన నివాళులు అర్పించనున్నట్లు ప్రాజెక్ట్ డీఈ వెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం కుడికాలువ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఎస్ఈ ఎం.వెంకటరమణ, ఈఈలు ఎం.రాజయ్య, జబ్బార్‌లతో పాటు మూడు జిల్లాలకు చెందిన ఇరిగేషన్ ఇంజనీర్లు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఏర్పాట్లను జేఈలు కేశవరావు, వెంకట సుబ్బయ్య, లక్ష్మీనారాయణ, బాబుమియాలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

వరలక్ష్మీ వ్రతానికి సర్వం సిద్ధం

● మార్కెట్లలో సందడి




గుంటూరు నగరంలోని పూలమార్కెట్ వద్ద మహిళల సందడి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: శ్రావణ మాసంలో వచ్చే వరలక్ష్మీవ్రతం నేడు రానే వచ్చింది. లక్ష్మీదేవి ఇంటితలుపు తట్టి లోపలికి వస్తుందని నమ్మకం. అ శుభఘడియల కోసం గురువారం సాయంత్రమే సర్వ సిద్ధమై నగరంతోపాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సందడి కనిపించింది. వీధుల్లో పువ్వులు, కాయలు, పూజ సామగ్రి అమ్మే దుకాణాలు కిటకిటలాడాయాయి. మామిడాకులు, అరటి బొత్తలు, తామర పూలు సహితం అమ్మకానికి రోడ్డుపైకి వచ్చాయి. సంప్రదాయబద్ధంగా వరాలిచ్చే లక్ష్మీదేవిని నయనానందకరంగా తిర్చిదిద్ది వ్రతం జరిపేందుకు తెలుగు లోగిళ్లు సిద్ధమయ్యాయి. తెలుగింటి ఆడపడుచులు సాక్షాత్తు మహాలక్ష్మిల్లా తయారై వరలక్ష్మీ వత్రాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు అన్ని సమకూర్చుకున్నారు. వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని నగరంలోని బంగారు దుకాణాలు వద్ద సందడి కనిపించింది. వస్త్ర దుకాణాలు సైతం కిటకిటలాడాయి. ఇక దేవాలయాల్లో శుక్రవారం నిర్వహించనున్న వరలక్ష్మీ వ్రతం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని దాదాపు అన్ని ఆలయాలను అమ్మవారి పూజ కోసం ముస్తాబు చేశారు. శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు, వరలక్ష్మీ వ్రతాలు, లలితాసహస్రనామ పారాయణం జరిపించేందుకు ఆలయాల నిర్వాహకులు సర్వ సిద్ధం చేశారు.

ఇళ్ల క్రమబద్ధీకరణకు ప్రత్యేక టెక్నాలజీ

● మీ-సేవలో సర్వీసు ఓపెన్ అయింది

● 100 చదరపు గజాల లోపు కట్టడాలు ఉచితంగానే రెగ్యులరైజేషన్

● ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో చర్చించిన జేసీ కృతిక శుక్ల


ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో సమావేశమైన జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 100 చదరపు గజాల లోపు ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నివాసం ఉంటున్న వారికి క్రమబద్ధీకరణ చేయనున్నట్లు జాయింట్ కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. ఇందుకోసం విశాఖపట్నంలో 20 వేల ఇళ్ల రెగ్యులరైజేషన్‌కు వినియోగించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ని ఇక్కడ ఉపయోగిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొనేందుకు ఆన్‌లైన్ సర్వీసుని యాక్టివేషన్ చేశామని, ప్రజలు సత్వరమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో జాయింట్‌కలెక్టర్ కృతిక శుక్ల... ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. వైజాగ్ నుంచి ఫ్రక్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సంస్థ ప్రతినిధులు వచ్చి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.

రెవెన్యూశాఖ ఈ ఏడాది మార్చి 30న జీవో నెంబర్ 135ని జారీచేసింది. పట్టణ ప్రాంతాల్లోని అభ్యంతరం కాని ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న వారి భవనాలను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 2014 జనవరి ఒకటో తేదీకి ముందు ఆక్రమించుకున్న భూమిలో కట్టడం ఉన్నవారు మాత్రమే ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు అర్హులవుతారు. ప్రభుత్వం ప్రకటించిన తేదీ కంటే ముందు కట్టడాలు ఆయా స్థలాల్లో ఉన్నాయో, లేదో అనేది గూగుల్ మ్యాప్స్ ద్వారా పరిశీలించి ఖరారుచేస్తారు. దరఖాస్తులను నవంబర్ 23వ తేదీ వరకు స్వీకరిస్తారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లు క్షేత్ర పరిశీలన జరిపి అవి అభ్యంతరం కాని భూములా, కాదా అన్న విషయాన్ని నిర్ధారిస్తారు. అర్జీదారుడు తప్పనిసరిగా తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండాలి. ఆక్రమించుకొన్న భూమి విస్తీర్ణం 100 చదరపు గజాలకు మించరాదు. అలానే గృహనిర్మాణ పథకాల్లో లబ్ధి పొంది ఉండరాదు. కేంద్రప్రభుత్వ హౌసింగ్ ఫర్ ఆల్ స్కీంలో లబ్ధిదారుడై ఉండరాదు. వారి భూములనే క్రమబద్ధీకరిస్తారు. ఇందుకోసం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని జేసీ శుక్ల తెలిపారు.

కేబినెట్ తాజా నిర్ణయం


గురువారం సాయంత్రం రాష్ట్ర మంత్రివర్గం భూముల క్రమబద్ధీకరణ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నాయి. 100 చదరపు గజాల లోపు భూమిని ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. 101నుంచి 250 చదరపు గజాల వరకు 2013 భూముల విలువలను ఆధారంగా చేసుకొని 15శాతం ఫీజు చెల్లించుకొని రెగ్యులరైజ్ చేస్తారు. 251నుంచి 500 చదరపు గజాలవరకు రిజిస్ట్రేషన్ విలువలో 30శాతం చెల్లించాలి. 500చదరపు గజాలకంటే ఎక్కువ విస్తీర్ణంగల భూములను 2013మార్కెట్ ధరల ప్రకారం నిర్ణయం తీసుకుంటారు.

చుక్కల భూముల సర్వీసు మీ-సేవలో ఓపెన్ అయింది

చుక్కల భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ఆధారంగా జేసీ కృతికశుక్ల ఇటీవలే షెడ్యూల్‌ని ప్రకటించిన విషయం విదితమే. జిల్లాలో 39 మండలాల్లో చుక్కల భూమి సమస్యలున్నాయి. సుమారు 70వేల ఎకరాలను పరిష్కరించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసినట్లు జేసీ తెలిపారు. అన్ని గ్రామాల్లో సభలు నిర్వహించి అవగాహన కలిగిస్తామన్నారు. చుక్కల భూముల బాధితులు నిర్ణీత నమూనా-1,2,3లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి





గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతు న్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్ఆర్ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు వేయండి



బొమ్మ గీయండి



ఔనా!



- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.



శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బోనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం ఫాస్ఫేట్ బి) కాల్షియం ఫాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరేట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) ఘాటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినప్పుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినప్పుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2o_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బోనేట్ బి) సోడియం బైకార్బోనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫీల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజొయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఈథనాల్
సి) సంపూర్ణ ఈథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బోనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్పోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఈథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరాల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు		15) సి	24) బి	33) డి	42) సి
1) సి	8) బి	16) ఎ	25) డి	34) డి	43) డి
2) బి	9) ఎ	17) బి	26) డి	35) డి	44) ఎ
3) డి	10) బి	18) సి	27) సి	36) బి	45) బి
4) సి	11) సి	19) డి	28) సి	37) సి	46) ఎ
5) డి	12) డి	20) సి	29) ఎ	38) ఎ	47) బి
6) బి	13) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
7) బి	14) ఎ	22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4
అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైద్రాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్‌ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1
అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్‌ఐఎం/ బిఎఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101
అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్‌ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్‌ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి
ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా
అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న
పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24
వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు
ఖాళీలు: 6
విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000
అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45
విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్
ఖాళీలు: 18
స్టయిపెండ్: నెలకు రూ.9,000
అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటీస్‌లు **ఖాళీలు:** 20
ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఎసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్‌మన్ మెకానిక్ 1
అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9
దరఖాస్తు హార్డు కాపీ పంపాల్సిన చిరునామా:
The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068
వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్‌ఐఇఎల్‌ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఇఎల్‌ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: విఎల్‌ఎస్‌ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్
కోర్సు వ్యవధి: 24 వారాలు
అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ
కోర్సు ప్రారంభం: ఆగస్టు 21
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటెలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: http://ded.nis.ac.in

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?**
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. **As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?**
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. **The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?**
a) Beedi Workers b) Brick Kiln Workers, c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. **What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?**
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. **Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?**
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. **With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?**
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. **If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?**
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. **The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.**
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. **'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?**
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. **'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?**
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

11. **When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?**
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. **What are the objectives of the Primary Dealers (PD) system?**
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. **At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?**
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. **From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?**
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. **Banks normally issue shares in which method?**
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. **"A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?**
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. **What is "Floating rate loan"?**
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. **What is "Term loan"?**
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. **Interest shall be charged on all advances at which period?**
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. **From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?**
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. **The MCLR shall comprise, which of the following?**
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. **What is "Bulk Deposit"?**
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

23. **What is "Composite Cash Credit?**
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. **What is "Current Account"?**
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. **What is "Daily product"?**
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. **What is "Demand deposit"?**
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. **What is "Notice deposit"?**
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. **What is "Scheduled commercial Bank"?**
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) a 2) e 3) e 4) d 5) e 6) a 7) a 8) a 9) d 10) d 11) b 12) e 13) b 14) b 15) e 16) a 17) a 18) b 19) a 20) a 21) e 22) a 23) b 24) a 25) b 26) b 27) b 28) a

Jobs ఉద్యోగాలు

మిథాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిథాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

అపర పరమేశ్వరుడు..!

కడుపున పుట్టిన బిడ్డలే బరువవుతున్న ఈ రోజుల్లో ఎవరూ లేక బాల కార్మికుడిగా తన పంచన ఓ అనాథకు అన్నీ తానై అద్భుత జీవితాన్ని ప్రసాదించిన ఓ పరమేశ్వరుడి కథ ఈ కథనం.. కల్మషం లేని మనసుకు కులం అవసరంలేదని, మానవత్వానికి మతంతో పనిలేదని నిరూపించాడాయన.. బ్రాందీషాపులో సీసాలు తీసేందుకు వచ్చిన ఏడేళ్ల పిల్లాడికి విద్యాబుద్ధులు నేర్పించి అతడి జీవితంలో నూతన వెలుగులు ప్రసరించేలా చేశాడు.. పది మందికి విద్యాబుద్ధులు నేర్పే గురువుగా తీర్చిదిద్దాడు.. ఆయనే తోటకూర పరమేశ్వరరావు. ఉండేది నాగార్జున సాగర్‌లో..

- ● అనాథను చేరదీసి.. అన్నీ తానై చదివించిన బ్రాందీషాపు యజమాని
- ● బార్ షాపు నుంచి బడి పంతులుగా ఎదిగిన యువకుడు
- ● మానవతకు మచ్చుతునకగా నిలుస్తున్నవైనం..

పిడుగురాళ్ల, మాచర్ల: సమాజంలో ఇంకా మంచి, మానవత్వం బతికే ఉన్నాయనడానికి చక్కని నిదర్శనం ఈ ఉదంతం. మేఘావత్ వెంకటేశ్వరనాయక్ జీవితంలో ఏడేళ్ల వయస్సులో పెనుతుపాను. తల్లి అప్పటికే దూరం కావడంతోపాటు తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. సవతి తల్లి పోరుతో వెంకటేశ్వరనాయక్, అతని చెల్లెలిని అంతమొందిచాలని ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రయత్నంలో వెంకటేశ్వరనాయక్ చెల్లి మరణించింది. ఎలాగో తప్పించుకున్న వెంకటేశ్వరనాయక్ ఇంటి నుంచి పారిపోయి నాగార్జునసాగర్‌లోని బ్రాందీషాపులో సీసాలు తీసేందుకు పనికి కుదిరాడు. ఖాళీ దొరికినప్పుడల్లా పేపర్ చదువుతుండటం, చదువుకు సంబంధించిన మాటలు శ్రద్ధగా వింటుండడం గమనించిన యజమాని తోటకూర పరమేశ్వరరావు ఒక రోజు పిల్లాడిని పిలిచి చదవంటే ఇష్టమా అని అడిగాడు.. దానికి వెంకటేశ్వరనాయక్ అవును సార్.. చదువుకోవాలని ఉంది.. కానీ నన్నెవరు చదివిస్తారంటూ కన్నీటిపర్యంతమయ్యాడు.. చలించిపోయిన పరమేశ్వరరావు వెంటనే ఆ పిల్లాడిని పాఠశాలలో చేర్పించాడు.

అన్నింటా ఫస్టే...

యజమాని సాయంతో వెంకటేశ్వరనాయక్ సాగర్‌లోని గిరిజన పాఠశాలలో విద్యనభ్యసించాడు. చదువు, తెలివితేటల్లోనూ చురుగ్గా ఉండటం గమనించిన ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు. పదో తరగతిలో కూడా మంచి మార్కులు సాధించిన నాయక్ పై చదువులు చదువుకుంటానని చెప్పడంతో పరమేశ్వరరావు ఇంటర్మీడియెట్‌లో చేర్పించారు. ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు టీటీసీలో కూడా సీటు పొందాడు. టీటీసీ అయిన వెంటనే ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ప్రతిభ చూపి ప్రభుత్వ కొలువు సాధించాడు. ప్రస్తుతం వెంకటేశ్వరనాయక్ విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

అతని ఆసక్తే ఇంతటివాడ్ని చేసింది..



ఎందుకో తెలియదు కానీ 2003లో నా షాపులో పనిచేసేందుకు వచ్చిన వెంకటేశ్వరనాయక్‌ను చూడగానే కడుపుతరుక్కుపోయింది. ఏడేళ్ల వయస్సున్న కుర్రాడికి రాకూడని కష్టం వచ్చింది. చూస్తే చదువుపై చాలా ఆసక్తిగా ఉన్నట్లు కనిపించాడు. నేను ముందూవెనుక ఆలోచించలేదు. నాపిల్లల్లో ఒకడిగా భావించా. నేను చేసింది సాయం మాత్రమే. అతను చేసింది సాహసం. సమాజంలో ఇటువంటి వాళ్లకు మనవంతు సాయంగా చేయందిస్తే చాలు. వాళ్లే చక్కని జీవితాన్ని సాధించుకుంటారు.

- తోటకూర పరమేశ్వరరావు

నాకు నిజమైన అమ్మానాన్న ఆయనే..



నేను అమ్మానాన్న ప్రేమకు చిన్నతనంలోనే దూరమయ్యా. అనాథగాఉన్న నన్ను ఆ మహానుభావుడు చేరదీయకపోతే ఏమయ్యేవాడినో ఏమో. ఈ జీవితం పరమేశ్వరరావు పెట్టిన భిక్షే. ఏ రోజూ నన్ను ఆయన పరాయివాడిగా చూడలేదు. భార్యభర్తలిరువురూ వాళ్ల ఇంట్లో పిల్లలతో సమానంగా సొంత పిల్లాడిలేగే చూశారు. నిజమైన అమ్మానాన్న ప్రేమను నేను ఆయన దగ్గర పొందుతున్నా. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందడం కూడా ఆయన చలువే.

- ఎం. వెంకటేశ్వరనాయక్

వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చాలి

● బోయపాలెం చేరుకున్న వాల్మీకి బోయల మహాపాదయాత్ర

బోయపాలెం(యడ్లపాడు) : వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చాలని వాల్మీకి బోయల సంఘం రాష్ట్ర నాయకుడు రేనాటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బోయలను ఎస్టీలలో చేర్చాలంటూ జూన్ 1న కర్నూలు జిల్లా మంత్రాలయం నుంచి అమరావతికి ప్రారంభించిన మహాపాదయాత్ర గురువారం బోయపాలెం చేరుకుంది. మహాపాదయాత్ర బృందానికి స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా అధికారంలోకి వస్తే బోయలను ఎస్టీలలో చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, హామీని నిలబెట్టుకోవాలన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీలలో చేర్చాలని కోరుతూ చేపట్టిన 1,800 కిలోమీటర్ల మహాపాదయాత్రకు ప్రజలంతా మద్దతు తెలపాలని, ఈ నెల 9న విజవాడలో జరిగే మహాసభకు వేలాదిగా బోయలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. జడ్పీటీసీ కె.సాయిబాబు, ఎంపీటీసీ వి శ్రీనుబాబు, సంఘం నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, వై.హనుమంతరావు, నాగమణి తదితరులు మాట్లాడారు. అనంతరం స్థానిక నాయకులతో కలసి పాదయాత్రకు మద్దతుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



బోయపాలెంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వాల్మీకి బోయలు

అచ్చంపేట ఎంపీపీ పిచ్చమ్మ రాజీనామా

ఆంధ్రజ్యోతి - గుంటూరు: పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట ఎంపీపీ రుద్రపోగు పిచ్చమ్మ ఎన్నికల ఒప్పందాల మేరకు పదవి నుంచి వైదొలిగారు. 2014 స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేట ఎంపీపీని ఎస్సీ మహిళలకు కేటాయించారు. చిగురుపాడు ఎంపీటీసీగా గెలుపొందిన రుద్రపోగు పిచ్చమ్మను టీడీపీ అధిష్టానం ఎంపీపీగా ఎంపిక చేసింది. ఆ సమయంలో కుదిరిన ఒప్పందాల మేరకు పిచ్చమ్మ గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం తన పదవికి రాజీనామా చేస్తూ జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్యకు లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎంపీడీవో గబ్రునాయక్, పార్టీ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సీఈవో సోమేపల్లికి రాజీనామా పత్రం అందిస్తున్న పిచ్చమ్మ

రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారం

● ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్



డిజిటల్ తరగతి గదులు ప్రారంభిస్తున్న జయరామ్

ఏబీపాలెం(పెదనందిపాడు): రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. మండలంలోని ఎంఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అమరావతి ఫౌండేషన్ కార్యదర్శి పెద్ది సాంబశివరావు సహకారంతో నిర్మించిన డిజిటల్ తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. డిజిటల్ తరగతులతో హాజరు శాతం మెరుగవుతుందన్నారు. డిజిటల్ తరగతుల ద్వారా విద్యాభ్యాసం సులభతరమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. రాష్ట్రంలో 2,200 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్ఆర్ఐలు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, గ్రామాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన రూ.7 లక్షలతోపాటు రూ.3 లక్షల ఎన్ఆర్ఐ నిధులతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఇందులో గుంటూరులో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్స్‌కు ఎన్ఆర్ఐలు సహకారం ఉంటుందన్నారు. మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో గ్రామస్తుల పర్యవేక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు జయప్రసాద్(జేపీ), ప్రసాద్, చిట్స్ కళాశాల ఛైర్మన్ సుబ్బారావు, డిప్యూటీ డీఈవో రమేష్, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఏపీవో సుధీర్, పెద్ది సాంబశివరావు, పెద్ది శ్రీనివాసరావు, హెచ్ఎం లీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు రూ.6 వేలు గౌరవ వేతనం

● ఆత్మ పీడీ వి.సత్యనారాయణ



కిసాన్ గోష్ఠిలో మాట్లాడుతున్న పీడీ సత్యనారాయణ

వినుకొండరూరల్ : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పీడీ వి.సత్యనారాయణ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 57 మండలాల్లో 497 మంది రైతులకు ఏడాదికి రూ.6 వేలు చొప్పున గౌరవ వేతనం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం కిసాన్ గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ సంస్థలకు జిల్లాలో రూ.2.65 కోట్లు నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖకు రూ.1.09 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1.08 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.27 లక్షలు, ఫిషరీస్‌కు రూ.19 లక్షలు, సెరీకల్చర్‌కు రూ.లక్ష నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. ఆత్మ ద్వారా రైతులతో కిసాన్ గోష్ఠి కార్యక్రమం, ప్రదర్శన క్షేత్రాలు, ఎక్స్‌పోజర్ విజిట్స్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో వినుకొండ ఉద్యాన శాఖకు రూ.5 లక్షలు నిధులు కేటాయించామని, ఈ నిధులతో పండ్ల తోటల సాగు ప్రదర్శన క్షేత్రాలను వీక్షించేందుకు అనంతపురం జిల్లాకు, కూరగాయల పంటల సాగును వీక్షించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాలోని మానేపల్లికి రెండు బస్సుల్లో ఈ నెల 6న రైతులను పంపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి, లాంఫాం శాస్త్రవేత్త జి.డయాన, పశుసంవర్ధక శాఖ ఏడీ మాధవరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు, వైస్ ఛైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, ఏవో జి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కోసం రోడ్డెక్కిన వృద్ధులు



ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆందోళనకు దిగిన వృద్ధులు

మాచర్ల రూరల్ : పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు రోడ్డెక్కి తమ నిరసన తెలిపారు. మాచర్ల పట్టణంలోని 8 వార్డుకు చెందిన సుమారు 50 మంది పింఛన్ దారులు శుక్రవారం శ్రీశైలం రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఆందోళనకు దిగారు. గత మూడు రోజులుగా ఉదయాన్నే ఆలయం వద్దకు చేరుకుంటున్నామని, పింఛన్ ఇచ్చే అధికారి రావడం లేదని అన్నారు. కనీసంగా వస్తారో, రారో అనే సమాచారం కూడా ఇవ్వడం లేదన్నారు. వయసు మీదపడడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు.

నేడు సభాపతి కోడెల రాక

రాజుపాలెం: మండలంలోని రెడ్డిగూడెం, గణపవరం, ఇనిమెట్ల గ్రామాల్లో సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు, కోడెల శివరాం, నార్త్ అమెరికా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి కొమ్మటి జయరాం, తానా బోర్డు పాలకమండలి అధ్యక్షుడు కోంద్రగుంట చలపతి రావు, లు గ్రామాల్లో పర్యటించనున్నట్లు మండలాభివృద్ధి కమిటీ ఛైర్మన్ నర్రాబాబురావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. రెడ్డిగూడెంలో పాడిగేదెల పంపిణీ, గణపవరంలో రామలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శిలాఫలక ఆవిష్కరణ, ఇనిమెట్లలో డిజిటల్ తరగతి గది ప్రారంభం వంటి కార్యక్రమాలకు వారు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమ విజయవంతానికి మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలని అన్నారు.

విద్యా.. మిథ్యా

- గురువులు లేని గురుకులాలు
- ఇబ్బందుల్లో ఎస్టీ విద్యార్థులు
- నాలుగు తరగతులకు ఒకే ఒక్క ఉపాధ్యాయుడు
- పీఈటీ , ఏఎన్ఎంల పోస్టులు ఖాళీ
- ఇదీ కారంపూడిలోని వాటి దుస్థితి



విద్యార్థులు

ఎస్టీ గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలను ప్రభుత్వం గురుకులాలుగా మార్పు చేసింది. మూడు నుంచి ఆరు తరగతుల వరకు విద్యాబోధనకు శ్రీకారం చుట్టింది. ఆదిలోనే అడుగులు తడబడుతున్నాయి. గురుకులాల్లో గురువుల కొరత స్పష్టంగా కనిపిస్తోంది. విద్యాబోధన కుంటు పడుతుండడం, చేసేది లేక విద్యార్థులు క్రీడలకే పరిమితం అవుతుండడం అందుకు తార్కాణం. ఇందుకు కారంపూడి మండలం నిలువుటద్ధం.



బాలుర గురుకులంలో ఒకే ఒక ఉపాధ్యాయుడు

కారంపూడి : గిరిజన బాలుర, బాలికలకు వేర్వేరుగా జిల్లాపరిషత్ హైస్కూల్ వెనుక భాగాన రెండు దశాబ్దాల క్రితం వసతి గృహాలు నిర్మించారు.

● ప్రస్తుత విద్యార్థులకు(బాలుర) కనీస వసతులు లేవు. 137 మంది విద్యార్థులు బాలుర గురుకులంలో ఉండగా, 66 మంది చిన్నారులు మూడు నుంచి ఆరో తరగతిని చదువుతున్నారు. ఈ గురుకులంలో నాలుగు తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడు ఉన్నారు. అందరూ భోజనాలు చేసే రేకుల షెడ్ కిందనే తరగతులు నిర్వహిస్తున్నారు. మిగితా 71 మంది హైస్కూల్లో పది వరకు చదువుతున్న గిరిజన విద్యారులు ఈ వసతి గృహంలోనే నివసిస్తున్నారు. అందరికీ సరిపడా గదులు లేకపోవటంతో అదనపు గదుల నిర్మాణం ఆవశ్యకత ఉందని పలువురు పేర్కొంటున్నారు.

● బాలికల గురుకులంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. 203 మంది విద్యార్థినులు ఉండగా 118 మంది 3 నుంచి ఆరవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. మిగతా 85 మంది హైస్కూల్లో చదువుతున్న వారు ఉంటున్నారు. వారికి టీచర్లు లేరు. ఒకే ఒక్క ప్రిన్సిపాల్ కేడర్‌లో మహిళా ఉపాధ్యాయురాలు ఉన్నారు. ఆమె నాలుగు తరగతులను పర్యవేక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. వీరందరిని ఆరోగ్యపరంగా పరీక్షలు నిర్వహించే ఏఎన్ఎం పోస్టు, క్రీడారంగంలో విద్యార్థులను తీర్చిదిద్దటానికి పీఈటీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి.

ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీగా..



ఎస్టీ బాలుర గురుకులంలో ప్రిన్సిపాల్ సస్పెండ్ కావటంతో అక్కడి ఇన్‌చార్జిగా బాధ్యతలు ఇచ్చారు. బాలికల గురుకులంలో నాలుగు, బాలురులో నాలుగు ఉపాధ్యాయులను ఏఎన్ఎం, పీఈటీ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. బాలుర వసతి గృహంలో వార్డెన్ సస్పెండ్ కావటంతో ఇంతవరకు నూతన వార్డెన్‌ను నియమించలేదు.

- శివపార్వతి , ప్రిన్సిపాల్

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం



గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వసతి గృహాలను గురుకులాలుగా మార్చారు. అయితే ఇంతవరకు ఉపాధ్యాయులను నియమించకపోవటం గిరిపుత్రులకు శాపంగా మారింది. ఈ విషయాలను సంక్షేమశాఖ రాష్ట్ర కార్యదర్శి దేవరవాసు దృష్టికి తీసుకెళ్తాం.

- రామావత్ నాగుల్‌నాయక్, ఎంపీపీ

పత్తిలో తెల్లదోమ ఉధృతి ఎక్కువ

- డాట్‌సెంటర్ శాస్త్రవేత్త నగేష్



ప్రతిపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త ఎం నగేష్, రైతులు, విస్తరణాధికారులు

కారంపూడి: పత్తిపంటలో తెల్లదోమ, గులాబిరంగు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించామని డాట్‌సెంటర్ శాస్త్రవేత్త ఎం నగేష్ తెలిపారు. గురువారం కారంపూడి, నరమాలపాడు గ్రామాల్లో పత్తిపంట పొలాల్లో ఆయన పర్యటించారు. తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉన్న పొలాల్లో పసుపు రంగు డబ్బాకు జిగురుపూసి పొలాల్లో ఉంచితే తెల్లదోమలు దానికి ఆకర్షితమై జిగురుకు అంటుకుంటాయన్నారు. బెట్ట వాతావర ణం ఉన్నందున యూరియా ఎకరానికి రెండు కేజీల చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే గులాబిరంగు పురుగు ఉధృతిని నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు షేక్ ఆరీఫ్, షేక్ సైదా, ఎంపీఈవోలు గోపీకృష్ణ, బ్రహ్మతేజ, హిమామ్‌బి పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు



నందిరాజుపాలెంలో తనిఖీ నిర్వహిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

బెల్లంకొండ: అక్రమంగా మద్యం అమ్మితే కఠినమైన చర్యలు తీసుకుంటామని క్రోసూర్ ఎక్సైజ్ ఎస్సై అశోక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం బెల్లంకొండ మండలంలోని నందిరాజుపాలెం, నాగిరెడ్డిపాలెం గ్రామాల్లో అక్రమ మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావటంతో ఆయా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎవరైనా సరే అక్రమంగా మద్యం అమ్మితే కఠిన మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం, మాచాయపాలెం, పాపాయపాలెం, మన్నెసుల్తానపాలెం గ్రామాల్లోనూ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్ సత్యం, సిబ్బంది రామకృష్ణ, గోపి ఉన్నారు.

గుంటుపల్లికి ఎమ్మెల్యే పరామర్శ

దాచేపల్లి: రాష్ట్ర నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ ఛైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం పరామర్శించారు. ఇటీవల గుంటుపల్లి నాగేశ్వరరావు తల్లి కోటమ్మ మరణ ంచారు. ఈ సందర్భంగా సంతాపాన్ని తెలిపారు. బుధవారం రంగనాయక స్వామి ఆలయంలో నాలుగువేల మందికి అన్నదానం చేశారు.

పిడుగురాళ్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా: 80, వంగ: 30, బెండ: 25, దొండ: 15, క్యారెట్: 60, క్యాబేజి: 20, దోస: 18, పచ్చిమిర్చి: 60, బంగాళదుంప: 20, చిక్కుళ్లు : 20, గోరుచిక్కుళ్లు: 40, బీట్‌రూట్: 50, బీర: 20, మునగ (3): 10, ఆకు కూర కట్ట: 5.

సినిమా గైడ్

అశ్వని డీలక్స్	: నిన్ను కోరి
జయలక్ష్మీ	: దండుపాళ్యం-2
గంగామహల్	: ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

స్థలం పరిశీలించిన ఆర్డీవో

దాచేపల్లి: ఇళ్ల స్థలాల పరిశీలన కోసం గురజాల ఆర్డీవో మురళి గురువారం రికార్డులను పరిశీలించారు. దాచేపల్లి నుంచి మాదినపాడు గ్రామానికి వెళ్లే రహదారికి ఇరువైపులా ఉన్న ఎర్రగుంట నాము స్థలాన్ని పరిశీలించి, స్థలం వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకున్నారు. దాచేపల్లిలోని నిరుపేదలకు స్థలాలు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్డీవో తెలిపారు.

మైనింగ్ క్వారీలో మొక్కలు నాటే కార్యక్రమం

నారాయణపురం మైనింగ్ క్వారీలో గురువారం వడ్డెర కార్మికులు మొక్కలను నాటారు. గురువారం వడ్డెర కో ఆపరేటివ్ సంఘం అధ్యక్షుడు బత్తుల నరసింహారావు ఆధ్వర్యంలో కార్మికులు పాదులు తీశారు. మొక్కల చుట్టు కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

బెల్లంకొండ: బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్‌షరీఫ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో తల్లిపాల వార్సోవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో బలమైన ఆహారమని, ఆ పాలు ఇవ్వటం వలన బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉంటాడని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో భ్రమరాంబ, అంగన్వాడీ సూపర్‌వైజర్ మున్ని, రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు అంకాళమ్మకు బోనాల సమర్పణ

కారంపూడి: శ్రావణమాస రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అంకాళమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించటం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కుంకుమబండ్లు కట్టి మొక్కులు తీర్చుకుంటారు. అమ్మవారికి కుంకుమపూజలను, నైవేద్యాలను సమర్పిస్తారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రి, అమ్మవారికి గ్రామోత్సవం జరుపుతారు.



అంకాళమ్మ అమ్మవారి మూల విరాట్



విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రీనివాసరావు

పాఠశాలలో వైద్యపరీక్షలు

బెల్లంకొండ: మండలకేంద్రంలోని మెయిన్ పాఠశాలలో ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడారు. వర్షాకాల సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు. తొలుత 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు వైద్యపరీక్షలు, ఆపై ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్ర సమాచారం

మార్పు రావాలి..



అవగాహనను కల్పిస్తున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో జరిమానా విధిస్తున్నారు. అయినా పలువురు ఆటోవాలాల తీరు మారటం లేదనడానికి ఈ చిత్రం నిదర్శనం. ఈనెల 2న ఎస్సై రఫీ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద ప్రమాదాలు జరుగు తీరు గురించి, కళ్లకు కట్టినట్లుగా దృశ్యాలతో అవగాహన కల్పించారు. అయినా నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి స్కూలు చిన్నారులను ఎక్కించుకొని ఓ ఆటో డ్రైవర్ తీసుకెళుతున్నాడు. ఇప్పటికైనా ఆటో యజమానుల వ్యవహార శైలిలో మార్పు రావాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - **పిడుగురాళ్లరూరల్**

విద్యార్థులకు కంటి పరీక్షలు



స్థానిక కస్తూర్బా పాఠశాలలో 198 మంది విద్యార్థినులకు గురువారం ప్రముఖ కంటివైద్యులు జీవీ లక్ష్మీనారాయణ వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు అందజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎం. శిరీష, ఏఎన్ఎం ఐ. రమాదేవి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. - **కారంపూడి**

జడ్పీలో మొక్కలు నాటే కార్యక్రమం



బ్రహ్మనాయుడు జిల్లాపరిషత్ హైస్కూల్ ఆవరణలో విద్యార్థినులు పాదులు శుభ్రం చేసి నూతన మొక్కలు నాటి నీరుపోశారు. హైస్కూల్ ఆవరణ పచ్చదనంతో కళకళలాడాలని మొక్కలు నాటించామని హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఉపాధ్యాయులు జేవీడీ నాయక్ పర్యవేక్షించారు. - **కారంపూడి**

ఇంటింటా సర్వే



17 వార్డులో ఇంటింటా సర్వేను కౌన్సిలర్ ఫణితి రవి గురువారం ప్రారంభించారు. వార్డు పరిధిలో ప్రతి ఇంటినీ, వీధులనూ పరిశీలిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకొచ్చేలా శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో కూరపాటి నాగిరెడ్డి, వడ్డవల్లి రమేష్, సదలవాడ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-పిడుగురాళ్ల టౌన్

దళితులు రైతులుగా ఎదగాలి

- **రూ. 60 లక్షల పంపు సెట్ల పంపిణీ**
- **మధ్యాహ్న భోజనానికి రూ.10 లక్షల సాయం**
- **ఎమ్మెల్యే యరపతినేని**



కోటీ 30 లక్షలతో నిర్మించిన బాలికల హాస్టల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

దాచేపల్లి: దళితులు వ్యవసాయం చేసి రైతులుగా ఎదగాలని, పంటలను పండించి అభివృద్ధిని సాధించాలని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. గురువారం దాచేపల్లి, నారాయణపురం జంట గ్రామాలలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రూ. 12 కోట్లు రూపాయలు నిధులతో భూముల కొనుగోలుకు నిధులు మంజూరు చేశామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 369 మందికి రూ. 3 కోట్లా 30 లక్షలా 65 వేలతో నిధులు మంజూరు చేశామన్నారు.

ప్రారంభోత్సవం, పరికరాల పంపిణీ

● నారాయణపురంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 40 మంది రైతులకు 60 లక్షల రూపాయలు విలువ కల్గిన సబ్‌మెర్సిబుల్ పంపుసెట్లను, 250 ఎకరాల భూమి అభివృద్ధి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

● రూ. కోటీ 30 లక్షలతో నిర్మించిన ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మెడల్ స్కూల్‌లో డిజిటల్ క్లాసులను ప్రారంభించారు. ఆరునెలలుగా జీతాలు రావడంలేదని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు.

● ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహాయంతో 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు తన వంతుగా పదిలక్షల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యే శ్రీనివాసరావు ప్రకటించారు. దాచేపల్లిలోని ద్విచక్ర మోటార్ వెహికల్ మరమ్మతు చేసే మైనార్టీ నాయకుడు పూసల హఫీజ్‌ను షాపును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబటి నవకుమార్, యార్డు చైర్మన్ మునగా నిమ్మయ్య, మాజీ సర్పంచ్ తంగెళ్ల శ్రీనివాసరావు, మండల కన్వీనర్ బుర్రి కొండలు, డీసీ ఛైర్మన్ నర్రా పుల్లయ్య, చింతపల్లి హస్సానహ్మద్, జడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, వేముల వినోదరెడ్డి, సర్పంచులు బుర్రి విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

● ప్రతి కుటుంబానికీ అండగా ఉంటా

పిడుగురాళ్లటౌన్: తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కృషిచేస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబానికీ అండగా ఉంటానని ఎమ్మెల్యే యర పతినేని శ్రీనివాసరావు భరోసనిచ్చారు. బుధవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి పల్నాడు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న దామరచర్ల హనుమంతురావును, తుమ్మలచెరువుకు చెందిన నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావులను గురువారం పరామర్శించారు. వారి ఆరోగ్యంపై డాక్టర్ చింతలపూడి అశోక్‌ను ఎమ్మెల్యే యరపతినేని వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట భవనాశి యల్లారావు, ఎంపీపీ యడ్లపల్లినారాయణ, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, నల్లాటి సుబ్బారావు, మేకల సాంబశివరావు, పార్టీమేనేజర్ ప్రవీణ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు


చుక్కల భూములకు 76 అర్జీలు

మాచవరం: చుక్కల భూములు పరిష్కారం కోసం మండల కేంద్రంలో 76 అర్జీలు వచ్చినట్లు ఆర్ఐ మహా లక్ష్మమ్మ తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో 76 అర్జీలను ఫిర్యాదుదారులు అందించారు. అనంతరం ఆర్ఐ మాట్లాడారు. రైతులు గ్రామసభల్లోనే కాకుండా చుక్కల భూముల పరిష్కారం కోసం మీసేవా కేంద్రాల్లోనూ, తహశీల్దారు కార్యాలయంలోనూ అర్జీలు సమర్పించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలి

మాచవరం: గ్రామాల్లో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకొని, సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీడీవో రాంబాబు సూచించారు. బుధవారం మండలంలోని పిన్నెల్లిలో ఉపాధిహామీపైనా, మరుగుదొడ్ల నిర్మాణాలపైనా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్డి నిర్మాణాలు పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్లు, కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సహకరించాలని సూచించారు. సమావేశంలో ఈవోఆర్డీ శేషగిరిరావు పాల్గొన్నారు.

దర్జీగా మారిన ఎమ్మెల్యే



నారాయణపురం (దాచేపల్లి) : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దర్జీగా మారారు. టైలరింగ్ మిషన్‌పై కూర్చుని దుస్తులను కుట్టారు. గురువారం నారాయణ పురంలోని యమ్స్ టైలర్ షాపుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన దర్జీగా మారి దుస్తులు కుట్టారు. కార్యక్రమంలో టైలర్ మందికుంట రామకృష్ణా, కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పెదకొదమగండ్ల జడ్పీలో ఎంఆర్ వ్యాక్సినేషన్



పెదకొదమగుండ్ల జడ్పీ హైస్కూల్లో వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ ప్రియాంక, జడ్పీటీసీ వలపా బాలస్వామి

కారంపూడి: మండలంలోని పెదకొదమగుండ్ల జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గాదెవారిపల్లె పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రియాంక 515 మందికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను గురువారం అందించారు. ఈకార్యక్రమాన్ని జడ్పీటీసీ వలపా బాలస్వామి, గ్రామ సర్పంచ్ అంజలి, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసరావు ప్రారంభించారు.

పొలం పిలుస్తోంది

పిడుగురాళ్లటౌన్: స్థానిక మార్కెట్‌యార్డులో ఆత్మ సౌజన్యంతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈకార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు పి. రామాంజనేయులు అధ్యక్షత వహించి, మాట్లాడారు. పత్తిపైరు పోషక యాజమాన్యం గురించి, సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. మినుము, పెసర పైర్లలో తలమాడు తెగులు గురించి, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. 100 శాతం రాయితీపై జింక్, బోరాన్, జిప్సం సరఫరా, పశుసంవర్ధక వాఖ ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసాల పెంపకం గురించి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల ఏవోలు ఎ. నాగేశ్వరరావు, డి. కృష్ణయ్య, ఆర్ వెంకటేశ్వరరావు, బి. శ్రీనివాసనాయక్, డి. వెంకట్రామయ్య, ఆత్మ అధికారులు జి. హరిబాబు, జి. రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.



వారోత్సవాల ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డ్వాక్రా పొదుపుసంఘాల సంఘం రాష్ట్రఅధ్యక్షురాలు వందనాదేవి

ముర్రుపాలు గంటలోపు తాగించాలి

రాజుపాలెం: పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు గంటలోపు తాగిస్తే ఆ బిడ్డ ఎంతో ఆరోగ్యకరంగా ఉంటాడని డ్వాక్రా పొదుపు సంఘాల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భీమినేని వందనాదేవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డిగూడెంలో ప్రపంచ తల్లి పిల్లల వారోత్సవాలలో భాగంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లిపాలు మూడు నెలల వరకు తాపిస్తే ఎలాంటి అనారోగ్యానికీ గురికాకుండా బిడ్డ పుష్టికరంగా ఉంటాడన్నారు. బిడ్డ పుట్టిన తరువాత ఆరునెలల వరకు తల్లిపాలే తాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ పెంట్‌బుడే, నలమోతుల శ్రీనివాసరావు, ఏసీడీపీఓ ఆర్ ఇందిరా, సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

రెండు మండలాల్లో స్వల్ప వర్షపాతం

ఆంధ్రజ్యోతి - గుంటూరు: జిల్లాలో గురువారం ఉదయం 8 గంటల వరకు రెండు మండలాల్లో స్వల్ప వర్షపాతం నమోదైంది. క్రోసూరులో 2.2 మిల్లీమీటర్లు, బొల్లాపల్లిలో 1.4 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు చెప్పారు. నెలాఖరు వరకు 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 3వ తేదీ ఉదయం 8 గంటల వరకు 11.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 8.4 మిల్లీమీటర్లు కురిసి 26 శాతం తక్కువగా ఉంది. జిల్లాలో 16 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు చెప్పారు.

రేపు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

ఆంధ్రజ్యోతి - గుంటూరు: జిల్లా కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో శనివారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రజని ప్రియ తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ ఫైనాన్షియల్ కంపెనీలకు రిలేషన్‌షిప్ మేనేజర్లు, కస్టమర్స్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌లు పోస్టులకు ఇంటర్వ్యూలు జరుగునని తెలిపారు. డిగ్రీ, ఎంబీఏ ఉత్తీర్ణులు నేరుగా పాల్గొనవచ్చునని, ఎంపికైన వారికి వేతనం రూ.9 వేలు మొదలుకొని అనుభవం బట్టి అంతకుమించి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు, రెజ్యూమ్‌తో జిల్లా ఉపాధి కార్యాలయంలో శనివారం ఉదయం 10.30 గంటలకు హాజరు కావలెనని తెలిపారు. వివరాలకు 0863-2350060కు సంప్రదించాలని కోరారు.

23న హైదరాబాద్‌లో పొగాకు బోర్డు సమావేశం

ఆంధ్రజ్యోతి - గుంటూరు: ఈ నెల 23న హైదరాబాద్‌లో పొగాకు బోర్డు పాలక వర్గ సమావేశం ఛైర్మన్ వెంకటేష్ అధ్యక్షతన జరుగుతుందని కార్యదర్శి పట్నాయక్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2017-18 పొగాకు సాగు, ఉత్పత్తిని ఖరారు చేయడానికి బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గుంటూరులోని బోర్డు కార్యాలయంలో గురువారం పొగాకు వ్యాపారులు, అధికారులతో ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో రైతుల వద్ద ఇంకా సుమారు 15 మిలియన్ కిలోల పొగాకు నిల్వ ఉన్నట్లు చెప్పారు. వ్యాపారులు కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టపల్లి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పది రోజుల్లో ఏపీలో పొగాకు కొనుగోళ్లు పూర్తి చేస్తామన్నారు. ఏపీలో కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన తరువాతనే కర్నాటకలో కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు. పొగాకు ఎగుమతులు పెంచడానికి బోర్డు కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలన్నారు. ఐటీఏ మాజీ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో ఎగుమతులు పెరిగితే రైతులకు ధరలు పెరుగుతాయన్నారు. వేలం కేంద్రాల మేనేజర్ రవి కుమార్ మాట్లాడుతూ పొగాకు సాగు విస్తీర్ణం, ఉత్పత్తి తగ్గితే ధరలు పెరుగుతాయని, పంటలో నాణ్యత పెరగాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి రవికుమార్, ఐటీఏ కార్యదర్శి శాంతి భూషణ్, ట్రెజరర్ అయ్యావారయ్య, ఐటీసీ కంపెనీ ప్రతినిధులు కృష్ణకుమార్, వెంకట రామిరెడ్డి, ఎలియన్స్ కంపెనీకి చెందిన గోపికృష్ణ, లక్ష్మణ్, వెంకటసుబ్బారావు ప్రసంగించారు.

ఏఎన్‌యూ సౌత్‌జోన్ ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం


సమావేశంలో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్లు

మంగళగిరి: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంత అంతర్ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్ల సమావేశం మంగళగిరి వీటీజే ఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగింది. సౌత్‌జోన్ పరిధిలోని 40 మంది పీడీలు హాజరయ్యారు. ఈ ఏడాది ఆటల పోటీలు ఎవరు నిర్వహించాలి, ఎలా నిర్వహించాలి, నిర్వహణా బాధ్యతలను ఎవరు చేపట్టాలి అనే అంశాలపై చర్చించినట్టు సౌత్‌జోన్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు టీ.నిర్మలాకుమారి తెలిపారు. క్రీడాకారులకు డీఏను పెంచాలని నిర్ణయించారు. క్రీడా సమాఖ్య సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో కన్వీనర్ డాక్టర్ రాజా మెర్సిన్‌బాబు, సౌత్‌జోన్ పీడీలు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	73.00,80.00,90.00
చికెన్ విత్ స్కిన్	144.00
చికెన్ స్కిన్‌లెస్	154.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	70.00
రిటైల్ లైవ్	84.00
విత్‌స్కిన్	118.00
స్కిన్‌లెస్	139.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో శుక్రవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 34 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 27 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 34-28, తెనాలి 34-27, మాచర్ల 31-25, బాపట్ల 34-28, నరసరావుపేట 34-26 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శుక్రవారం రాత్రి బయలు దేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 9959061597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 40, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 38, 10.15- గుంటూరు-కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 33, 9.45 - గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ)- 0, 8.30 - గుంటూరు-చెన్నై - సూపర్ లగ్జరీ - 34 ఖాళీలు ఉన్నాయి.

పులిచింతలలో 3.20 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 3.20 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌లను మూసివేసి దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3007 క్యూసెక్కుల నీరు గురువారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 9.4 అడుగు నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్‌కు 110 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 361 క్యూసెక్కులనీరు, పశ్చిమకాల్వకు 211 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 263 క్యూసెక్కులనీరు, రేపల్లెకాల్వకు 892 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 720 క్యూసెక్కులనీరు విడుదల చేశారు.

50,300 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి గురువారం 48,649 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి ఎం దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వ ఉన్న వాటితో కలుపుకొని 50,300 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 28,166 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో గురువారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర్ కనిష్ఠంగా రూ. 1,000, గరిష్ఠంగా రూ. 7,800, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 1,500, రూ. 11,000, తెల్లకాయలు రూ. 500, రూ. 4,500, ఏసీ కామన్ వెరైటీ రూ. 1,500, రూ. 8,000, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 2,000, రూ. 13,500, ఏసీ తెల్లకాయలు రూ. 2,100, రూ. 3,400 ధర లభించినట్లు తెలిపారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో గురువారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావురకం టిక్కీ రూ 500 నుంచి 550. పండుకాయ, సన్న రకం రూ.350 నుంచి 450 ధరలు పలికాయి.

313 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపుమార్కెట్ యార్డుకు గురువారం ఈ-నామ్‌ద్వారా రైతులు వ్యాపారులకు 313 బస్తాల పసుపును విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.3500, గరిష్ఠ ధర రూ.7200, మోడల్ ధర రూ.6400 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 5000, గరిష్ఠ ధర రూ.7075, మోడల్ ధర రూ.7000 పలికింది.

కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ ఖరారు

రేపు పోలీసు కార్యాలయానికి హాజరు కావాలి

గుంటూరు: ఇటీవల ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ తేదీని ఖరారు చేశారు. అభ్యర్థులు ఈ నెల 5న ఉదయం 9 గంటలకు గుంటూరులోని పోలీసు కార్యాలయానికి హాజరుకావాలని రూరల్ ఎస్పీ అప్పలనాయుడు సూచించారు. ఎంపికైన స్త్రీ పురుష అభ్యర్థులకు శిక్షణ నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు, కిట్ ఆర్టికల్స్ అందజేస్తామన్నారు. కుటుంబ సభ్యులను పోలీసు బస్సుల్లో అంగీకరించడం జరగదన్నారు. ఇతర జిల్లాల్లో పరీక్ష రాసి గుంటూరు రూరల్ జిల్లాకు ఎంపికైన అభ్యర్థులు కూడా అదే రోజు హాజరుకావాలన్నారు. హాజరయ్యే అభ్యర్థులు 20 కిలోల బరువు పట్టే ఖాళీ బ్యాగ్, బ్రౌన్ పీటీ బూట్లు, గ్లాసు, స్టీల్ ప్లేటు, వాటర్ మగ్గు, బక్కెట్టు, రన్నింగ్ నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, కిట్ బ్యాగ్, స్వెటర్, దిండు, డర్రి, బ్లాంకెట్, ఆధార్‌కార్డుతో పాటు 8 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, నాలుగు స్టాంప్ సైజు ఫొటోలు, మెస్ అడ్వాన్స్ నిమిత్తం రూ.4వేలు తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

7 నుంచి ఈ-నామ్ విధానం అమలు

● మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు



ఈనామ్ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జేడీ రామాంజనేయులు

తెనాలి రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తెనాలి మార్కెట్ యార్డులో ఆన్‌లైన్ టెండర్ విధానం (ఈనామ్) ఈ నెల 7నుంచి అమలుచేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు (జేడీ) సి.రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం తెనాలి మార్కెట్ యార్డులో ఈనామ్ విధానంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ టెండర్ల విధానం వల్ల చేకూరే ప్రయోజనాలు వివరించారు. రైతుల పంటకు అధిక ధర పలికేందుకు ఈ విధానం ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల్లో పారదర్శకత కోసమే ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈనామ్ విధానం వల్ల రైతులకు అధిక ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. ఏ ప్రాంతం వారైనా అమ్మకాలు, కొనుగోళ్లు చేసుకోవచ్చన్నారు. రైతులకు లాభదాయకమని శాస్త్రీయంగా పరిశీలించే ఈ విధానాన్ని అమలులోకి తెచ్చినట్లు తెలిపారు.

నిమ్మ రైతుల్లో అనుమానాలు


నిమ్మకాయలు పచ్చిసరుకు అవడంతోనే ఎక్కడో ఉన్నవాళ్లు కొనుగోలు చేసేంతవరకు నిల్వ ఉండవని, కాయలు పండితే ధర పలకవని, అంతేకాకుండా కాయలను గ్రేడింగ్‌చేసి రకరకాల ధరలు వచ్చే అవకాశం ఉండటంతో తాము నష్టపోవాల్సి వస్తుందని పలువురు రైతులు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. నిమ్మ కాపు చివరిదశలో చిన్నకాయలు ఎక్కువగా వస్తాయని, అప్పుడు ధర తక్కువగా పడే అవకాశం ఉంటుందని వారు చెప్పారు. అందుకు అధికారులు సమాధానం ఇస్తూ ఆన్‌లైన్ టెండర్ ఏ రకానికి ఏ రకం ధర పలుకుతుందని రైతులకు నష్టం ఉండదన్నారు. కొందరు కమీషన్ ఏజెంట్లు కూడా రైతులు ఈ విధానంపై ఆసక్తి చూపడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం ఈనామ్ విధానం అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చినందున అమలు చేయక తప్పదని అధికారులు తేల్చిచెప్పడంతో పలువురు రైతులు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ ఆన్‌లైన్ టెండర్ల విధానంలో అమ్మకం ఆలస్యమవుతుందని రైతుల్లో సందేహం ఉందని, అటువంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు. మద్దతు ధర విషయం తమ పరిధిలోది కాదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్.శ్రీనివాసరావు, యార్డు కార్యదర్శి షేక్ గౌస్ బాషా, సూపర్‌వైజర్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.



వీసీ రాజేంద్రప్రసాద్‌కి అభినందనలు తెలుపుతున్న లా విభాగ పూర్వ విద్యార్థుల సంఘం

న్యాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుపై హర్షం

ఏఎన్‌యూ: విశ్వవిద్యాలయ ప్రాంగణంలో న్యాయపరిశోధనా కేంద్రం ఏర్పాటుపై లా విభాగ పూర్వ విద్యార్థుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. గురువారం వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, రెక్టార్ ఆచార్య సాంబశివరావు, రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్‌ను కలిసి సంఘం అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా నూతన హంగులతో పరిశోధన కేంద్రం నిర్మిస్తామని పూర్వవిద్యార్థుల సంఘం గౌరవాధ్యక్షుడు ఆచార్య ఎల్ జయేంద్ర తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నర్రా శ్రీనివాసరావు, చందు శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆచార్య శంకరపిచ్చయ్య తదితరులు

లక్ష్య సాధన కోసం విద్యార్థులు కృషి చేయాలి

ఏఎన్‌యూ: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధన కోసం కృషి చేసినప్పుడు జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని వీసీ ఆచార్య రాజేంద్రప్రసాద్ తెలిపారు. వర్సిటీ దూరవిద్యా కేంద్రం ఆధ్వర్యంలో గురువారం డైక్‌మెన్ ఆడిటోరియంలో సర్టిఫికెట్స్ కోర్సు ఆన్ లైఫ్ స్కిల్స్ (జీవన నైపుణ్యాలు)పై జరిగిన అవగాహన సదస్సులో వీసీ మాట్లాడుతూ వర్సిటీలోని విద్యార్థులందరూ సర్టిఫికెట్ కోర్సును పూర్తిచేయాలని కోరారు. జీవిత సాఫల్యానికి ఉపయోగపడే ఇలాంటి కోర్సులను విశ్వవిద్యాలయం ప్రోత్సహిస్తోందన్నారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య సాంబశివరావు మాట్లాడుతూ లైఫ్ స్కిల్స్‌పై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలన్నారు. జీవితంలో ఉన్నతంగా ఎదగడానికి కోర్సు దోహద పడుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జాన్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడానికి జీవన నైపుణ్యాలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. సదస్సు కన్వీనర్, దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య శంకరపిచ్చయ్య మాట్లాడుతూ ఈ కోర్సు ప్రతి ఒక్కరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ విద్యార్థి కౌన్సెలింగ్ సైకాలజిస్టు డాక్టర్ విమల పాల్గొన్నారు.

బీఈడీ ఫలితాల విడుదల

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన బీఈడీ రెగ్యులర్ 4వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి షేక్ రహమాన్ తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 2,438 మంది హాజరు కాగా 2,079 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. రీవ్యాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఈ నెల 11 లోగా అందజేయాలన్నారు. ప్రతి పేపర్‌కు రూ.925 చొప్పున ఫీజు చెల్లించాలన్నారు.

రాష్ట్ర విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ నియామకం

ఏఎన్‌యూ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీ(ఏపీవీజేఏసీ) నూతన కమిటీని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాయపాటి జగదీష్ తెలిపారు. కమిటీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా భూమిరెడ్డి ఫణీంద్ర, వర్సిటీ కన్వీనర్‌లుగా ప్రతాప్, రెడ్డి నరసింహారావు ఉన్నారన్నారు.

అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల ప్రారంభం

నరసరావుపేట టౌన్: ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ, ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో ఏసీఏ అండర్ - 16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీలలో ప్రారంభ మ్యాచ్‌లో విజనగరం, కర్నూలు జిల్లా జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు 146 పరుగులకు ఆల్ అవుట్ అయింది. కర్నూలు జట్టులోని హరిహరన్ 40 పరుగులతో అజేయంగా నిలిచాడు. విజయనగరం జట్టులో వై వాసు ఆరు వికెట్లు సాధించాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన విజయనగరం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి మూడు వికెట్లు నష్ట పోయి 96 పరుగులు చేసింది. ఈ కార్యక్రమంలో కోచ్ వీ కృష్ణారావు, కమిటీ సభ్యులు కృష్ణ మోహన్, టీ అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలో తల పడుతున్న విజయనగరం, కర్నూలు జట్లు

ఇసుకకూ.. ఓ యాప్



- వారంలో అందుబాటులోకి 'మన శ్యాండ్ మొబైల్ యాప్'
- క్యాబ్ తరహాలో స్మార్ట్‌ఫోన్ ద్వారా బుకింగ్ చేసుకునే సౌకర్యం
- ప్రయోగాత్మకంగా రాయపూడి, కస్తల రీచ్‌ల్లో అమలు
- బోట్స్‌మెన్ క్వారీల్లో 3 క్యూబిక్ మీటర్లకు రూ.400 ధర
- ఓపెన్ రీచ్‌ల్లో రూ.300 మాత్రమే వసూలు చేయాలి
- పట్టాభూముల్లో రూ. 150కి మించి వసూలు చేయరాదు
- విధివిధానాలను ఖరారు చేసిన జిల్లా ఇసుక టాస్క్‌ఫోర్స్ కమిటీ

ఆంధ్రజ్యోతి - గుంటూరు: ఎక్కడికైనా వెళ్లాలంటే స్మార్ట్‌ఫోన్ ఆన్ చేసి వోలా, ఊబర్ యాప్‌ల నుంచి ఫెచ్ అనే బటన్ నొక్కితే నిమిషాల వ్యవధిలో క్యాబ్ వినియోగదారుడి చెంతకు వస్తుంది. అతను ఎక్కడికి కోరుకుంటే అక్కడ దిగబెట్టి నిర్ణీత చార్జీని వసూలు చేస్తారు. అలాంటి విధానాన్నే జిల్లాలో ఇసుక సరఫరాలో అమలు చేయాలని జిల్లా యంత్రాంగం నిర్ణయం తీసుకున్నది. మన శ్యాండ్ పేరుతో వారంలో మొబైల్ యాప్‌ని జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతో ఇసుక కావాల్సిన వారు ఆ యాప్‌లో లాగిన్ అయి బుక్ చేస్తే వారు కోరిన చిరునామాకు ఇసుకను తీసుకొచ్చి అన్‌లోడ్ చేస్తారు. ఇసుక విధానంలో సాంకేతికంగా విప్లవాత్మకమైన ఈ నిర్ణయాన్ని కలెక్టర్ కోన శశిధర్ అధ్యక్షతన గురువారం జిల్లా ఇసుక టాస్క్‌ఫోర్స్ కమిటీ తీసుకున్నది.

● ఎక్కువ సంఖ్యలో క్వారీల ప్రారంభం

జిల్లాలో సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో ఇసుక క్వారీలను ప్రారంభించాలని కమిటీ నిర్ణయం తీసుకున్నది. దీని వల్ల మాఫియా ఏకచత్రాధిపత్యం తగ్గడంతో పాటు ప్రజలకు చౌకగా ఇసుక అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. క్వారీల్లో ఇసుక తవ్వకం, వాహనాల్లోకి లోడింగ్‌కు సంబంధించి గతంలో ఉన్న ధరలను కూడా తగ్గించారు. బోట్స్‌మెన్‌లకు రిజర్వేషన్ చేసిన క్వారీల్లో 3 క్యూబిక్ మీటర్‌లకు అన్ని పనులకు కలుపుకుని లోడింగ్ చేసినందుకు రూ.400, ఓపెన్ కాస్టింగ్‌లో రూ.300, పట్టాభూముల్లో డీకాస్టింగ్‌కు రూ.150 ధరని నిర్ణయించారు. సవరించిన ధరలను సత్వరమే అమలులోకి తీసుకొచ్చారు. అలానే ట్రాక్టర్, లారీలు ఇసుకను గమ్యస్థానం చేర్చేందుకు రీచ్‌లవారీగా రవాణా చార్జీలను నిర్ణయించారు.

బోట్స్‌మెన్ క్వారీలు: అచ్చంపేట మండలంలోని కోనూరు-3. 4, 5, కస్తల-3, 4, 5. ఈ ఆరు ప్రస్తుతం ఓపెన్ అయి ఉన్నాయి. వీటిల్లో మూడు క్యూబిక్‌మీటర్లకు కేవలం రూ.400 మాత్రమే బోట్స్‌మెన్‌లకు చెల్లించాలి. తుళ్లూరు మండలంలోని వెంకటపాలెం, ఉద్ధండ్రాయుని పాలెం, లింగాయపాలెం, రాయపూడి-1, 2, తాళ్ళాయపాలెం, పెనుమాక, రేపల్లె మండలంలోని పెనుమూడి క్వారీలు కూడా బోట్స్‌మెన్ కేటిగిరీకి చెందినవే అయినప్పటికీ హరిత ట్రిబ్యునల్ ఆదేశాలు, సీఆర్‌డీఏ అవసరాల కోసం వాటిని మూసి వేశారు.

ఓపెన్ ఎక్స్‌కవేషన్ క్వారీలు: అమరావతి మండలంలోని మునుగోడు, దిడుగు, వైకుంఠపురం, కొల్లిపర మండలంలోని బొమ్మువానిపాలెం, మున్నంగి, వల్లభాపురం-4, పాతబొమ్మువానిపాలెం, దుగ్గిరాలలోని పెదకొండూరు, కొల్లూరులోని పోతార్లంక-1, 2, 3, చింతల్లంక, జువ్వలపాలెం క్వారీల ఓపెన్ ఎక్స్‌కవేషన్ కేటిగిరీలో ఉన్నాయి. వీటిల్లో ప్రస్తుతం మునుగోడు, బొమ్ముvానిపాలెం, మున్నంగి, వల్లభాపురం-4, పాత బొమ్ముvానిపాలెం, పెదకొండూరు వర్కింగ్‌లో ఉన్నాయి. మిగతావి కూడా త్వరలో తెరుస్తారు. వీటన్నింటి వద్ద మూడు క్యూబిక్‌మీటర్ల ఇసుకకు రూ.300 మించి వసూలు చేయరాదు.

పట్టాభూములు: అచ్చంపేటలోని చామర్రులో రెండు, అమరావతిలో ధరణికోట, మునుగోడు, కొల్లిపర మండలంలోని అన్నవరంలో రెండు, మున్నంగిలో ఏడు, కొల్లూరు మండలంలోని ఈపూరులో ఒకటి, పోతార్లంకలో మరొక చోట పట్టాభూముల్లో ఇసుకమేటల తొలగింపునకు అనుమతి ఇచ్చారు. వీటిల్లో చామర్రు, ధరణికోట, పోతార్లంకలో మినహా అన్ని చోట్ల ఇసుక మేటల తొలగింపు ప్రారంభమైంది. వీటన్నింటిలో మూడు క్యూబిక్ మీటర్లకు రూ.150 మాత్రమే చెల్లించాలి.

● మండల స్థాయిలో టాస్క్‌ఫోర్సు బృందాలు

ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్సు బృందాలను కలెక్టర్ నియమించారు. సబ్ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్, మైనింగ్ రాయల్టీ ఇన్‌స్పెక్టర్లకు కేసులు నమోదు చేసే అధికారాన్ని కల్పించారు. రిజర్వాయర్లు, రైల్వే బ్రిడ్జీలకు 500 మీటర్ల లోపు ఎవరైనా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే వారి వద్ద రూ.లక్ష పెనాల్టీని వసూలు చేయడం, వాహనాలు సీజ్ చేసి క్రిమినల్ చర్యలు చేపడతారు. అనుమతి లేకుండా తవ్వకాలు జరుపుతుంటే ఒక్కో క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ.2 వేల పెనాల్టీని వసూలు చేస్తారు. దీనితో పాటు జైలు శిక్షలుంటాయి. ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి ఫిర్యాదులనైనా టోల్‌ఫ్రీ నెంబర్‌లు 1100, 18004254099కు చేస్తే సత్వరమే చర్యలు చేపడతారు.

రవాణా చార్జీలు ఇలా...

అచ్చంపేటలోని క్వారీల నుంచి ట్రాక్టర్‌కు కిలోమీటర్‌కు రూ.28 చొప్పున, ఆరు క్యూబిక్ మీటర్ల లారీకి రూ.80, 12 క్యూబిక్‌మీటర్ల లారీకి రూ.100 మాత్రమే వసూలు చేయాలి. అచ్చంపేట(కోనూరు) నుంచి గుంటూరుకు వచ్చే ట్రాక్టర్‌కు రవాణా చార్జీల నిమిత్తం రూ. 2,200, చిన్నలారీకి రూ.6 వేలు, పెద్దలారీకి రూ. 8,100 చెల్లిస్తే సరిపోతుంది. కస్తల నుంచి వచ్చే వాటికి గుంటూరులో ట్రాక్టర్‌కు రూ. 2,080, లారీకి రూ.5,600, పెద్దలారీకి రూ.7,600 చెల్లించాలి. అమరావతి మండలంలోని మునుగోడు నుంచి వచ్చే ట్రాక్టర్లకు రూ.1,728, లారీకి రూ.4,680, పెద్ద లారీకి రూ.6,300 చెల్లించాలి. కొల్లిపర నుంచి వచ్చే ట్రాక్టర్లకు రూ.1,476, లారీలకు రూ.3,960, పెద్ద లారీలకు రూ.5,400 చెల్లించాలి. దుగ్గిరాల నుంచి వచ్చే ట్రాక్టర్‌కు రూ.1,588, లారీకి రూ.4,280, పెద్దలారీకి రూ.5,800 చెల్లించాలి.

గతం... గతః

- ఇసుకు అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు
- సమావేశంలో అధికారులకు తేల్చి చెప్పిన కలెక్టర్ శశిధర్

'ఇసుక అక్రమ తవ్వకాల వ్యవహారంలో ఎవరున్నారనేది అందరికీ తెలుసు. ఇప్పటివరకు ఏమి జరిగిందో అనవరం. ఈ విషయంలో సీఎం చాలా స్పష్టంగా ఉన్నారు. ఏటా రూ.వెయ్యి కోట్ల సీనరేజ్ సెస్సుని ప్రభుత్వం వదులుకుంటున్నది. ఈ ఫలాలు ప్రజలందరికి అందాలి. ఏ కొద్దిమందో లబ్ధి పొందుతామంటే ఏ స్థాయి వారినైనా ఉపేక్షించేది లేదు. నా తరుపున ఇప్పటికే స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చేశాను. ఇందులో ఎలాంటి అతి క్రమణలు జరిగినా సంబంధిత అధికారిని బాధ్యుడిగా చేసి చర్యలు చేపడతాం.' అని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో గురువారం జరిగిన ఇసుకు విధానం అమలు కమిటీ తొలి సమావేశంలో కలెక్టర్ శశిధర్ అధికారుల కు తేల్చి చెప్పారు. ఇసుకును అక్రమంగా రవాణా చేసే వాహ నాలను సిజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించా రు. పేద ప్రజలకు ఉపయోగపడేలా, సామాన్యుడి సొంత ఇంటి కల నెరవేరేలా ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మైనింగ్ పాలసీ అధ్భుతంగా ఉందన్నారు. సామాన్యులకు అవసరమైన ఇసుక, ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అవరమైన ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా సంబంధిత శాఖల సిబ్బందితో క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ఇసుక విధానంలో ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా అక్రమ రవాణా అరికట్టే విధంగా మొబైల్ తనిఖీలు, మైనింగ్ కేంద్రాల వద్ద నిఘా వ్యవస్థను, ఇసుకు రవాణా జరు గుతున్న వాహనాల రాకపోకలను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా జీపీఎస్ వ్యవస్తను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడానికి పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉంటుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, పోలీసు, రవాణా, మైనింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న కలెక్టర్ శశిధర్



కౌన్సెలింగ్ పాల్గొన్న ఉపాధ్యాయులు

ముగిసిన ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్

గుంటూరు(విద్య): ఉపాధ్యాయుల బదిలీ కౌన్సెలింగ్స్ గురువారంతో ముగిసింది. జులై 22 నుంచి ప్రారంభమైన బదిలీ కౌన్సిలింగ్ దాదాపు 15రోజుల పాటు సాగింది. జిల్లాలో హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్స్ , పండిట్స్, పిఇటి, పిడి, ఎస్‌జిటి తదితర కెడర్ల నుంచి తప్పని సరి బదిలీ దరఖాస్తులు 4689 రాగా, బదిలీ కోసం అభ్యరిస్తూ దరఖాస్తు చేసిన వారి సంఖ్య 3917తో కలిపి మొత్తం 8606 దరఖాస్తులు వచ్చినట్లు విద్యాశాఖ రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇందులో దాదాపు 8వేలమందికిపైగా బదిలీ అయ్యారు. ఇప్పటికే హెచ్ ఎం, స్కూల్ అసిస్టెంట్స్ విధుల్లో చేరగా ఎస్‌జిటిలు ఈనెల 5న విధుల్లో చేరాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. గురువారం చివరి సారిగి సిరియల్ నెంబర్ 3001 నుంచి 4400 వరకు నిర్వహించిన కౌన్సిలింగ్‌తో ప్రక్రియ దాదాపు పూర్తి అయింది. కౌన్సెలింగ్‌లో కొన్ని అడ్డంకులు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఉపాధ్యాయులు ఇబ్బంది పెట్టినా ప్రక్రియ విజయవంతంగా పూర్తిచేశారు. బదిలీల ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన డీఈవో రఘుకుమార్‌ను స్కౌట్స్‌అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు గురువారం సత్కరించారు.

అయ్యో.. ఇదేం మోత!?



అయ్యవార్లు బదిలీపై రావడమేమో కాని పిల్లలకు మాత్రం రోజువారీ పుస్తకాల మోతకు బోనస్‌గా బీరువా మోత పడింది. చిలకలూరిపేట పట్టణంలోని శారదా జడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వచ్చిన రెండో హెచ్‌ఎంకు కేటాయించిన గదిని గురువారం విద్యార్థులతో శుభ్రం చేయించారు. గదిలోని ఫర్నిచర్‌ను విద్యార్థులు మోసుకుంటూ వేరే గదికి తీసుకెళుతున్న సమయంలో తీసిన చిత్రమిది. దీంతోపాటు పాఠశాలలోని స్టోర్‌రూమ్‌ను విద్యార్థులచేతనే శుభ్రం చేయించడం గమనార్హం!

- చిలకలూరిపేట అర్బన్

నేను కాని ఊదితే...



పాము కనిపిస్తే చాలు.. వామ్మో అంటూ పరుగు పెడ తాం. వీరికి మాత్రం పాములు పట్ట డమే జీవ నాధారం. రాజు పాలెం జయంతి కాలనీలో బూర ఊది పామును ఆడిస్తున్న కోటయ్యది మాచ వరం మండలం మోర్జంపాడు. ఈ విద్య పూర్వీకుల నుంచి సంక్రమించింది. పదేళ్ల వయసు నుంచి పాములు పట్టడం.. వాటిని ఆడించడం చేస్తున్నా. ఎక్కడ పామున్నా పట్టుకుంటా. పెద్ద పామును పడితే రూ. 5వేలు, అదే చిన్న పాము అయితే రూ.2 వేల వరకు తీసుకుంటా. పట్టుకున్న పామును చంపం. అడవుల్లో వదిలేస్తాం.

- రాజుపాలెం

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత





వనం-మనంలో మొక్కలు నాటుతున్న, గంగానమ్మపేటలో ఏర్పాటు చేసిన గార్డెన్స్‌లో చైర్మన్ వెంకట్రావు, కమిషనర్ శకుంతల

తెనాలి రూరల్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు తెలిపారు. 3వ వార్డులో వనం-మనంలో భాగంగా నారాయణ స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో కమిషనర్ శకుంతలతో కలిసి గురువారం ఆయన పాల్గొన్నారు. వనం - మనం ప్రతిజ్ఞ చేసిన అనంతరం పాల్యాద్రి కాల్వ కట్ట పక్కనే మొక్కలు నాటారు. చైర్మన్ వెంకట్రావు మాట్లాడుతూ వనం-మనంలో విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. కమిషనర్ కె.శకుంతల మాట్లాడుతూ వనం-మనంలో భాగంగా పురపాలక సంఘం పట్టణంలో అనేక ప్రాంతాలలో మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. నారాయణ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు భాగస్వాముల వడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుమ్మడి రమేష్, మాదల కోటేశ్వరరావు, ఎంహెచ్‌వో రమణ, సూపర్‌వైజర్ బషీర్‌అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం..

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు తెలిపారు. స్థానిక 6వ వార్డులోని ఆలపాటి వెంకట్రామయ్య మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో ఎన్నారై టి.రవికాంత్, కౌన్సిలర్ మాదల కోటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేసిన బెంచీలను ప్రారంభించారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు దాతలు కూడా పాఠశాలల అభివృద్ధిలో బాగస్వాములు కావాలని అన్నారు. కమిషనర్ శకుంతల మాట్లాడుతూ పురపాలక సంఘ పాఠశాలను మరింత అభివృద్ధి చేసి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. పురపాలక సంఘంతో పాటు దాతలు ముందుకు వస్తే విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించవచ్చన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల పట్ల శ్రద్ధ కలిగి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దాతలతో బెంచీలు ఏర్పాటు చేయించిన పాఠశాల హెచ్‌ఎం నాయక్‌ను అభినందించారు. అనంతరం చైర్మన్ వెంకట్రావును ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ సూపర్‌వైజర్ బషీర్ అహ్మద్, ముద్దాభక్తుని రమణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుందరీకరణలో భాగస్వాములు కావాలి..

పట్టణ సుందరీకరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఆంధ్రా ప్యారిస్ పేరును నిలబెట్టాలని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల తదితరులు కోరారు. గంగానమ్మపేట రైతుబజార్ కూడలిలో అపరిశుభ్ర ప్రాంతాన్ని డాక్టర్ గుత్తా ప్రసాద్ అతని స్నేహితుడు రంగనాథ్ తదితరులు శుభ్రం చేయించి ఏర్పాటుచేసిన గార్డెన్‌ను గురువారం చైర్మన్, కమిషనర్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ స్ఫూర్తితో నిత్యం చెత్తమయంగా ఉండే ప్రాంతంలో స్థానికులు పచ్చదనం కోసం మొక్కలు నాటడం, స్వచ్ఛభారత్ బొమ్మలు వేయించడం అభినందనీయమన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రంగా ఉంచడంతో పట్టణం సుందరంగా తయారవుతుందని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడవర్తి సుబ్బయ్య, కౌన్సిలర్లు పెండేల సుబ్బారావు, ఎంహెచ్‌వో డాక్టర్ రమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణ, సిబ్బంది జయరావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐకి దరఖాస్తుల ఆహ్వానం

తెనాలి క్రైం : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ఆగస్టు 2017 విద్యా సంవత్సరానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చినరావూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ జె.సత్యనారాయణ గురువారం పేర్కొన్నారు. మొదటి విడతలో మిగిలిన సీట్ల భర్తీ చేపట్టామన్నారు. ఈనెల 15 సాయంత్రం లోపు సంబంధిత ఐటీఐలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అందజేయవచ్చని పేర్కొన్నారు. కాల్ లెటర్లు పంపరని, అన్ని ప్రభుత్వ ఐటీఐలలో ఆగస్టు 17వ తేదీన, ప్రైవేట్ ఐటీఐలలో 18న కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

రైల్వేస్టేషన్‌లో పటిష్ట బందోబస్తు

తెనాలి క్రైం : కాపుల రిజర్వేషన్‌కు రాష్ట్ర కాపునేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన పాదయాత్రకు కాపు సంఘీయులు వెళ్లకుండా స్థానిక రైల్వేస్టేషన్‌లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జీఆర్పీ ఎస్ఐ కె.వెంకటయ్య తెలిపారు. గురువారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ కిర్లంపూడి నుంచి అమరావతి వరకు కాపు నేత ముద్రగడ పాదయాత్ర చేపట్టిన నేపథ్యంలో కొందరు కాపు సంఘీయులు ఆ ప్రాంతానికి వెళతారన్న సమాచారం మేరకు బందోబస్తు, తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వ అనుమతి లేనందున ఎవరూ అటు వెళ్లే సాహసం చేయవద్దని ఆయన సూచించారు.

మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

తెనాలి రూరల్: స్థానిక ఐతానగర్‌లోని ఎన్‌ఎస్‌ఎస్‌ఎం హైస్కూల్లో గురువారం మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం అలివేలు మంగమ్మ మాట్లాడుతూ బాలబాలికలు అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎక్కువ శాతం తెలిసిన వారే ఈ అక్రమ రవాణాకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. పేద మహిళలను వలలో వేసుకుని అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని, ఇటువంటి చర్యలను సమాజం ఖండించాలని కోరారు. కార్యక్రమంలో చందు సాంబశివరావు, అనసూయ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికలో ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ యశఃపాల

తెనాలి రూరల్ : స్థానిక గంగానమ్మపేటలోని గుప్తా డిగ్రీ కళాశాలలో గురువారం ఐసీఐసీఐ బ్యాంకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో గుప్తా కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ యశఃపాల తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు సాధించిన వారిని కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు నంబూరు వెంకటకృష్ణమూర్తి, కార్యదర్శి నూకల వెంకట వేణుగోపాలరావు తదితరులు అభినందించారు. కార్యక్రమంలో రావూరి సుబ్బారావు, ఎం.శివప్రసాద్, ఈ.సాయికృష్ణకుమారి, ఎం.సత్యప్రసాద్, వి.దీప్తి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలి

ఫుడ్ అండ్ న్యూట్రిషన్ అధ్యాపకురాలు హేమలత

తెనాలి రూరల్ : తల్లిపాల వల్ల శిశువులకు కలిగే ప్రయోజనాలు, తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకతను అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు గర్భవతులకు వివరించాలని జేఎంజే కళాశాల ఫుడ్ అండ్ న్యూట్రి షన్ అధ్యాపకురాలు కె.హేమలత కోరారు. స్థానిక స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో గురువారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆమె మాట్లాడుతూ కాన్పు అయిన తర్వాత తొలి గంటలో పట్టే తల్లి పాలతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రతి గర్భిణికి ముందుగానే తల్లిపాల విశిష్టతను తెలియజేయాలన్నారు. తల్లిపాలు సమృద్ధిగా ఉండాలంటే గర్భవతులు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. పాలిచ్చే తల్లులు పండ్లు, ఆకుకూరలు, గుడ్లు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అపోహలకు తావివ్వక ప్రతి తల్లి బిడ్డకు విధిగా తల్లి పాలు ఇవ్వాలని అన్నారు. సీడీపీవో శైలజ మాట్లాడుతూ, తల్లి పాల ప్రత్యేకతను తెలియజేసేందుకే స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి ఏడాది తల్లి పాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు వంటివి అందిస్తుందన్నారు. అనంతరం గర్భవతులకు సీమంత కార్యక్రమాలు నిర్వహించి పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సుజన, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, శేషుకుమారి, సౌజన్య, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



గర్భవతులకు సీమంతం నిర్వహిస్తున్న అధికారులు

తెనాలి — రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-38, వంకాయ-24, బెండ-18, మిర్చి-28, కాకర-12, బీర-8, క్యాబేజి- 18, క్యారెట్-54, దొండ-12, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-21, గోరుచిక్కుడు-24, దోస-16, పొర-08, పొట్ల-6, అరటి(1)-5, చామ-24, పెద్దచిక్కుడు-28, ములక్కాయ-7, ఆకుకూర- కట్ట-3, బీట్ రూట్- 32, కీర-28, బీన్స్-62, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-12



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 5.00 గంటలకు అభిషేకం, 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి — సినిమా గైడ్

పెమ్మసాని- గౌతమ్‌నంద, **స్వరాజ్-** నక్షత్రం , **వీనస్-** నక్షత్రం 2, **గెయిటీ** - రభస, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - సింహాద్రి, **లక్ష్మి-** దర్శకుడు, **శ్రీలక్ష్మి -** వైశాఖం, **సంగమేశ్వర-** గౌతమ్‌నంద, **మినీ సంగమేశ్వర-** వాసుకి

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 08644-225900

ఇసుకను అధిక ధరలకు అమ్మితే చర్యలు

ఆర్డీవో నరసింహులు



కొల్లిపర : ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇవ్వాలని ఆర్డీవో నరసింహులు అన్నారు. గురువారం మండలంలోని మున్నంగి, వల్లభాపురం గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్‌లను ఆయన పరిశీలించారు. ఇసుక ధరల విషయంపై వాహనదారులతో చర్చించారు. ఇసుకను ఎక్కడకు తరలిస్తున్నారు... ఎంత ధరకు అమ్ముతున్నారు అని తెలుసుకున్నారు. నరసింహులు మాట్లాడుతూ వాహనదారులు ఇసుకను అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. ఇసుకను గుట్టలుగా పోసి అమ్మితే వారిపై కూడా కేసులు బనాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. వాహనదారుల దగ్గర ఇసుక ముఠా కూలీలు ఎక్కువ ధర వసూలు చేస్తే వారిపైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఇసుకను ఉచితంగా ఇవ్వాలనే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. సమయపాలనను తప్పని సరిగా పాటించాలని సూచించారు. పట్టా భూముల్లో కొన్ని ప్రాంతాల్లో మాత్రమే ఇసుకను తీయడానికి పొక్లెయిన్‌కు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణమూర్తి, ఎస్‌ఐ అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ సాంబిరెడ్డి



పిడపర్రు(కొల్లిపర) : రాష్ట్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని దుగ్గిరాల మార్కెట్‌యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పిడపర్రులో రూ.50 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి టీడీపీ సీనియర్ నాయకుడు ఆళ్ళ వీరారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో యార్డు చైర్మన్ సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ సహాయ సహకారాలతో మండలం అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నట్లు వివరించారు. పంచాయతీరాజ్ డీఈఈ తాడిపర్తి బాపిరెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేశారని తెలిపారు. అనంతరం అన్నవరంలంకలో రూ.50 లక్షలతో నిర్మించనున్న రోడ్డు నిర్మాణానికి యార్డు చైర్మన్ సాంబిరెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, సర్పంచులు ఇస్సాక్, నల్లయ్య, టీడీపీ నాయకులు కంచర్ల అమృతరాజు, ఆరే శేఖర్, వేమూరి మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఈనామ్‌పై భిన్న అభిప్రాయాలు



గుమిగూడిన రైతులు

తెనాలి రూరల్ : మార్కెట్ యార్డులో నిమ్మ, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ టెండర్ల విధానంపై నిమ్మ రైతులలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్కువ శాతం మంది రైతులు ఈ విధానం వల్ల మేము నష్టపోతామని, టెండర్ల ప్రక్రియలో ఆలస్యం జరిగితే కాయలు పండి పోతాయని, తద్వారా ధర పడిపోతుందని రైతులు అంటున్నారు. ఆన్‌లైన్ విధానం వల్లే రైతు నష్టపోకుండా ఉంటారని, స్థానిక మార్కెట్‌లో కమిషన్ ఏజెంట్లు నిర్ణయించిన ధరలకే విక్రయించాల్సి వస్తుందని ఆరోపిస్తున్నారు. నిమ్మ కొనుగోలులో ఆన్‌లైన్ టెండర్ విధానం అమలుపై గురువారం రైతులకు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకుడు సి.రామాంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు ఆన్‌లైన్ టెండర్ విధానం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. కాగా అధికారుల మాటలను రైతులు వ్యతిరేకించారు. ఆన్‌లైన్ విధానం వల్ల నష్టపోతామని ఒక వర్గం, కాదు లాభదాయకంగా ఉంటుందని మరొక వర్గం వాదనకు దిగింది. మెజారిటీ రైతులు మాత్రం ఈ నామ్ విధానం వద్దంటూ అధికారులతో వాదనకు దిగారు. కాగా చివరకు అధికారులు మాత్రం ఈ నెల ఏడో తేదీ నుంచి ఈనామ్ విధానం ప్రభుత్వ ఆదేశానుసారం కచ్చితంగా అమలు చేస్తామని తేల్చి చెప్పారు.

పచ్చి సరుకు నిల్వ ఉంటే నష్టపోతాం



నిమ్మకాయలు పచ్చిగా ఉన్నప్పుడు కోసి యార్డు తీసుకు వస్తాం. ఆన్‌లైన్ విధానంలో సరుకు అమ్ముడుపోక నిలబడితే కాయలు పండిపోయి రైతులు నష్టపోతాం. ఆన్ లైన్ టెండర్ల విధానంపై రైతులకు అవగాహన లేదు. మార్కెట్ యార్డుకు కాయలు తీసుకు వచ్చి అమ్ముడు పోయిందాకా ఇక్కడే ఉండాలి. వ్యవ సాయ పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది. పాత పద్ధతి అమలుచేయాలి. **- పూర్ణచంద్రరావు, రైతు, వేమూరు**

ఈనామ్‌తో రైతులకు ప్రయోజనం



ఆన్‌లైన్ విధానంతో రైతుకు అధిక ధర వచ్చే అవకాశం ఉంది. ఏ ప్రాంతం వారైనా కొనుగోలు చేసే అవకాశం ఉన్నందున పోటీ ఉంటుంది. పైగా సొమ్ము ఇప్పించే విషయంలో అధికారుల బాధ్యత తీసుకుంటుందన్న ఇబ్బంది ఉండదు. సరుకు తక్కువగా ఉన్నప్పుడు కిలో రూ.20-30 ఉన్న నిమ్మ ధర రైతులు ఒకేసారి కోసి యార్డుకు తెస్తే కిలో రూ.4, 5 అంటున్నారు. దీని వల్ల రైతు నష్టపోక తప్పదు. **- పాటిబండ్ల సుబ్బారావు, రైతు, మూల్పూరు**

ప్రజాసమస్యలపై పోరాటమే వైసీపీ లక్ష్యం

వైసీపీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త శివకుమార్



పత్రాన్ని అందజేస్తున్న వైసీపీ సమన్వయకర్త శివకుమార్

వల్లభాపురం (కొల్లిపర): ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటమే వైసీపీ లక్ష్యమని పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లభాపురంలో గడపగడపకు వైసీపీ నిర్వహించారు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. శివకుమార్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆ పార్టీ వారికే చెందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ నేరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంవీ శివరామకృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు భట్టిప్రోలు వెంకటలక్ష్మి, సర్పంచులు కనపాల సుశీల, కట్టా భారతి, ఎంపీటీసీ సభ్యులు పచ్చవ రమేష్, బొల్లిముంత పోతురాజు, నలుకుర్తి రత్నకుమారి, వైసీపీ నాయకులు భీమవరపు సంజీవరెడ్డి, లంకిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, అవుతు పోతురెడ్డి, వంగా భూషిరెడ్డి, ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాసరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, కల్లం వీరారెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, మంద్రు రాజు, పిల్లి గంగాధర్ పాల్గొన్నారు

పోస్టల్ జీవిత బీమాలో బోనస్ ఎక్కువ



చెక్కు అందజేస్తున్న హరికృష్ణప్రసాద్

తెనాలి టౌన్ : పోస్టల్ జీవిత బీమాలో బోనస్ ఎక్కువ అని తెనాలి పోస్టల్ సూపరింటెండెంట్ హరికృష్ణప్రసాద్ అన్నారు. గురువారం దుగ్గిరాల మండలం ఈమనిలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ తీసుకున్న రెండు సంవత్సరాలకు దురదృష్టవశాత్తు చనిపోవడం ఆయన భార్య దివ్యకు 11,66,219లకు పోస్టల్ చెక్కును అందించామన్నారు. ఎండోమెంట్ పాలసీ ద్వారా రూ.5800లు బోనస్ ఉంటుందని, మిగిలిన పాలసీలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో చేరే వారు 19-55 మధ్య వస్సు కలిగి ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు జాతీయ బ్యాంకు ఉద్యోగులు మరియు గుర్తింపు పొందిన కాలేజీ ఉద్యోగులు, ఒక వ్యక్తి రూ.50 లక్షల వరకు ఎన్ని పాలసీలైనా తీసుకోవచ్చన్నారు. ఇంటిలో ఉండి ప్రీమియమ్‌కు కట్టుకోవాలంటే ఒకసారి పోస్టాఫీసుకు వచ్చి ఈమెయిల్ ఐడీ, ఫోన్ నెంబర్ ఇస్తే వారి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఇస్తామన్నారు. ఇంటర్‌నెట్‌తో పరిచయం లేని వాళ్ల దేశంలో ఏ పోస్టాఫీసులో అయినా తమ ప్రీమియం చెల్లించావచ్చన్నారు. ఒకసారి కట్టి మానివేసిన పాలసీదారులు తమ పాలసీలను పునరుద్ధరించుకోవచ్చని, ఇది పాలసీ వ్యవధిలో రెండు సార్లు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. గ్రామ సర్పంచ్ సాయికృష్ణ, అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, పోస్టుమాస్టర్ రామారావు, పోస్టల్ సిబ్బంది బలరామ్, జ్ఞానపాల్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టరేట్ అందుకున్న జార్జి



డాక్టరేట్ అందుకుంటున్న జార్జి

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన దొడ్డా జార్జి ఇంగ్లీష్ పొయిట్రి విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. విశాఖపట్నంలో ఆంధ్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ నాగేశ్వరరావు నుంచి ఈ నెల 29న పీహెచ్‌డీ పట్టా పుచ్చుకున్నారు. డిలాన్ థామస్ థిమేటికల్ స్టడీస్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. జార్జిని బీజేపీ కార్యాలయంలో గురు వారం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యడ్లపాటి రఘునాథబాబు, వై.స్వరూపరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కాట్రగడ్డ విజయ్‌కుమార్, నాయకులు శంకరరావు, కనకదుర్గ, లక్ష్మి, బాబాప్రకృద్దీన్, రమణ, రాజు, రవీంద్ర అభినందించారు.

విత్తన ఉత్పత్తిపై శిక్షణ

తెనాలి రూరల్ : రూరల్ మండలం నందివెలుగులో గురువారం బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం కింద రైతులకు శిక్షణ ఏర్పాటు చేశారు. బాపట్ల రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి కేవీ రమణ ముఖ్య అతిథిగా విత్తన ఉత్పత్తిపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఏడీఏ కృష్ణదేవరాయలు విత్తనం ప్రాముఖ్యత, జన్యు, భౌతిక, స్వచ్ఛత వివరించారు. కార్యక్రమంలో ఏవో వెంకటనరసయ్య, సర్పంచ్ శివన్నారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రాఘవరావు, ఎంపీఈవో, ఏఈవో పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

తెనాలి క్రైం : స్థానిక రామలింగేశ్వరపేటకు చెందిన జొన్నాదుల ప్రత్యూష అనే యువతి గురువారం ఉదయం తెల్లవారు జాము నుండి కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదు చేయగా వన్ టౌన్ ఎస్‌ఐ శివాజీ యువతీ అదృశ్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ రైటర్ కృష్ణ తెలిపారు.

బైక్ ఢీకొని ఏఎన్‌ఎంకు గాయాలు

తెనాలి క్రైం: మోటార్ బైక్ ఢీకొని ఏఎన్‌ఎం గాయాలపాలైన ఘటన గురువారం త్రీ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. కొలకలూరుకి చెందిన వేజండ్ల రాజకుమారి అనే ఏఎన్‌ఎం గురువారం పట్టణ పాత బస్టాండ్ వద్ద బస్సు కోసం నిలుచుని ఉంది. అంగలకుదురు నుంచి తెనాలి వస్తున్న బైకిస్టు ఆమెను ఢీకొట్టాడు. బాధితురాలు స్థానిక తెనాలి జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతుంది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

తెనాలి టౌన్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకుల 10వ రోజు నిరాహార దీక్షలో దయ (దళిత యాక్టివిటిస్ అసోసియేషన్) సెక్రటరీ పులివర్తి వీరయ్య పాల్గొన్నారు. 24 సంవత్సరాలుగా మాదిగల ఉద్యమాన్ని మరింత ఉధృతం కానివ్వకుండా పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని కోరారు. మాదిగల ఆత్మగౌరవాన్ని కించపరిచిన ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ క్షమాపణలు చెప్పాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుల పోరాటాన్ని క్రమపద్ధతిలో పరిష్కరించకుంటే తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరిక చేశారు. శిబిరంలో ఉన్నం ధర్మారావు, కొండమూది బోసుబాబు మాదిగ, పొన్నెకంటి రమేష్, కసుకుర్తి సుధాకర్, తెనాలి రాజేష్, గొరికపూడి బాలరాజు, భూషణం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రూరల్ సీఐ చినమల్లయ్య

తెనాలి క్రైం : రోడ్డు ప్రమాదాల నివారణకు గురువారం తెనాలి-విజయవాడ రహదారిలో నందివెలుగు సెంటర్‌లో తాలూకా పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పించారు. రూరల్ సీఐ చినమల్లయ్య ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. హెల్మెట్ వాహకం, డ్రైవింగ్ లైసెన్స్, సక్రమ రికార్డులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ టి.అనీల్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్స్ శ్యాం, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

16

వేమూరు

గుంటూరు । శుక్రవారం 4, ఆగస్టు 2017

వేమూరు । కొల్లూరు । దుగ్గిరాల । అమృతలూరు । చుండూరు

హౌసింగ్ పీడీ పర్యటన

వేమూరు : మండలంలోని మూడు గ్రామాల్లో జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ నాగేశ్వరరావు పర్యటించారు. అక్కడ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. గృహ లబ్ధిదారుల సమస్యలు తెలుసుకున్నారు. జంపనిలో గృహ లబ్ధిదారులు బిల్లుల చెల్లింపులో జాప్యాన్ని పీడీ దృష్టికి తీసుకురాగా బ్యాంకు అధికారులు బిల్లుల చెల్లింపు తర్వాత మ్యాపింగ్ వేయకపోవడంతో జాప్యం జరుగుతుందని దీనిపై బ్యాంకు అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధి నిధులు కూడా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఈఈ బసవయ్య, డీఈ మురళి, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువును మింగేస్తున్న ఆక్రమణదారులు



ఆక్రమణకు గురవుతున్న వలివేరు చెరువు

చుండూరు : అధికారుల అలసత్వం ఆక్రమణదారులకు రాచబాటలు వేస్తుంది. ఇప్పటికే పొలం డొంకలు, కాల్వ కట్టలు, బల్లబాటలు అగ్రభాగం మండలంలో ఆక్రమణదారుల వశం కాగా, గ్రామ చెరువులను కూడా వదలకుండా పూడ్చి మరీ ఆక్రమించుకుంటున్నారు. వలివేరులో పది ఎకరాల విస్తీర్ణం గల పంచాయతీ చెరువులో కొంత భాగం లారీలు, ట్రాక్టర్లతో మట్టి తోలించి ఆక్రమించుకుంటున్న గ్రామ పంచాయతీ అధికారులు గాని, ఎంపీడీవో కాని చర్యలు తీసుకోకపోవడంతో గ్రామస్థులు అధికారుల అలసత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఎకరాల కొద్ది ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నా వాటికి అడ్డుకట్ట వేసి చర్యలు తీసుకోకపోవడంతో ఇది ఆక్రమణదారులకు ప్రోత్సాహకరంగా మారాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వలివేరులో చెరువు ను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని ఆక్రమణలను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అక్రమ మోటార్ల తొలగింపు



వేమూరు : మండలంలోని వరహాపురం గ్రామంలో పంచాయతీరాజ్ శాఖకు చెందిన మంచినీటి ట్యాప్‌లకు 10 మంది గ్రామస్థులు మోటార్లు ఏర్పాటు చేసి అక్రమంగా నీటిని వినియోగిస్తున్నారు. విషయాన్ని గ్రామస్థులు నేరుగా రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఈఈపీఆర్‌డీ సత్యకుమార్ స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ సిబ్బంది సాయంతో అక్రమంగా ఏర్పాటు చేసిన మోటార్లను తొలగించి, వాటి స్థానంలో ప్రజల సౌకర్యార్థం కుళాయిలు ఏర్పాటు చేయించారు. ఈ చర్యలకు గ్రామస్థులు కమిషనర్‌కు అభినందనలు తెలుపుకున్నారు.

గృహాల మంజూరుకు గ్రామసభలు

చుండూరు : ఎన్టీఆర్ గృహ మంజూరు, స్మార్ట్ పల్స్ సర్వేపై తహసీల్దార్ ఎడ్వర్డ్ గురువారం మండూరు, ఆలపాడు గ్రామాలలో సభలు నిర్వహించారు. మండూరులో ఎన్టీఆర్ గృహాలు 17, ప్రధాని యోజన పథకం 16, మండూరులో ఎన్టీఆర్ గృహాలు 10, ప్రధాని యోజన పథకం 28 గృహాలకు ధృవీకరణ పత్రాలు అందించడం జరిగిందని తహసీల్దార్ ఎడ్వర్డ్ తెలిపారు.

తపాలాశాఖలో ఏటీఎం లావాదేవీలు

దుగ్గిరాల: తపాలా శాఖలో ఉచితంగా ఏటీఎం కార్డు ఇవ్వడంతో పాటు, ఎలాంటి చార్జీలు లేకుండా ఉచితంగా సేవలను పొంద వచ్చని తపాలా శాఖ సూపరింటెండెంట్ కె. హరికృష్ణప్రసాద్ తెలిపారు. స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ 2014 తపాలా బీమా పథకం కింద పాలసీ చేశారు. గ్రామీణ తపాలా జీవిత బీమా 18 నుంచి 55 ఏళ్ళ వరకూ చేసుకోవచ్చు. ప్రీమియం ఇంటర్నెట్ ద్వారా కూడా చెల్లించవచ్చు. తపాలా ఏటీఎం వినియోగించే వారికి ఎలాంటి మెసేజ్ చార్జీలు ఉండవన్నారు. సొమ్ము ఖాతాలో జమచేసినప్పుడు, నగదు తీసుకున్నప్పుడు ఖాతాదారుడు ఇచ్చిన మొబైల్ నెంబరుకు సంక్షిప్త సమాచారం కూడా ఉచితంగా వస్తుందన్నారు. పోస్టల్ శాఖలో లావా దేవీలు పూర్తిగా కంప్యూటరీకరించారని వివరించారు. రిజిస్టర్ పోస్టు, లేదా స్పీడ్‌పోస్టు చేసేవారికి ఆ వస్తువు చిరునామాకు అందిందా లేదా అనే విషయం కూడా సంక్షిప్త సమాచారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసే బ్లాక్ అండ్ వైట్ ప్రతులను పోస్టల్ కార్యాలయాల్లో రూ.10కు అందిస్తున్నామని తెలియజేశారు. 2016 ఆగస్టులో ప్రమాదానికి గురైన ఉపాధ్యాయుడు సూరగాని రామారావు భార్య దివ్యకు రూ.11,66,210 నగదు చెక్కును గురువారం అందజేశారు. పోస్ట్‌మాస్టర్ ఎన్.రామారావు, యడ్ల సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పసుపు దువ్వ వేలం వాయిదా

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో పసుపు దువ్వ వేలం సరైన ధర లభించకపోవడంతో అధికారులు పాటను తాత్కాలికంగా వాయిదా వేశారు. యార్డుపాట రూ.50 వేలని సూపర్‌వైజర్ ఆంజనేయులు ప్రకటించారు. రూ.లక్షకు పైగా వస్తుందని భావించామని, రూ.100 మించి ఒక్కరు కూడా ధర పెట్టకపోవడంతో, సిండికేట్ అయ్యారేమోనన్న అనుమానంతో వేలంను తిరస్కరించినట్లు కార్యదర్శి బ్రహ్మయ్య తెలిపారు. తదుపరి దువ్వ వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. యార్డుకు ఆదాయం వచ్చేతెచ్చే విధంగా మరికొందరిని పాటకు వచ్చేలా చేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. కొత్తయార్డు ఆవరణలో గడ్డిపాట రెండు నెలలకు గానూ రూ. 13,300కు మేడిబోయిన రమేష్ వేలంలో పాడుకున్నట్లు తెలిపారు.

గృహ లబ్ధిదారుల ఎంపిక

కొల్లూరు : నూతన గృహ నిర్మాణాలకు అధికారులు గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేపట్టారు. గురువారం మండల పరిధిలోని అనంతవరం, క్రాప గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు నిర్వహించారు. స్మార్ట్ పల్స్ సర్వే జాబితా ప్రకారం అనంతవరంలో 450, క్రాపలో 250 మంది లబ్ధిదారులను ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఎంపిక చేసినట్లు ఎంపీడీవో జీవీ సత్యనారాయణ తెలిపారు. సర్వే జాబితాలో నివేశన స్థలాలు లేని కుటుంబాలను అధికారులు పరిశీలించారు. గ్రామ సభల్లో హౌసింగ్ ఏఈ రామమోహనరావు, సర్పంచ్‌లు వీర రాఘవయ్య, శ్రీనివాసరావు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యార్థులకు టీకాలు

కొల్లూరు : ప్రైవేట్ విద్యా సంస్థలలోని విద్యార్థినీ విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వైద్యుడు రవిబాబు వేయించారు. గురువారం చైతన్య విద్యావిహార్, వివేక, సాయి వాసవి విద్యా సంస్థల పిల్లలకు తట్టు, రూబెల్లా వ్యాధి నిరోధక టీకాలను ఆరోగ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో చైతన్య విద్యావిహార్ డైరెక్టర్ పావులూరి వెంకటేశ్వరరావు, ఉషారాణి, భరత్‌కుమార్, సాయి వాసవి విద్యా సంస్థ డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, వివేక సంస్థ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్బారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక క్వారీలు తనిఖీ

కొల్లూరు : రెవెన్యూ అధికారులు ఇసుక క్వారీలు తనిఖీ చేశారు. గురువారం తహసీల్దార్ ఎ.శేషగిరిరావు మండల పరిధిలోని ఈపూరు, చిలుమూరు మధ్య ఇసుక క్వారీని సందర్శించారు. అక్రమ తవ్వకాలకు పాల్పడినా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి అధిక ధరలకు విక్రయాలు జరిపినా చట్టారీత్యా చర్యలు చేపడతామని క్వారీ నిర్వాహకులకు తహసీల్దార్ హెచ్చరికలు జారీ చేశారు. తనిఖీల్లో ఆర్ఐ ప్రమీలాదేవి, వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్

పెదపూడి (అమృతలూరు) : మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాలు కొనసాగుతున్నాయి. గురువారం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అమృతలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి స్టాలిన్‌బాబు ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి పరిశీలించారు. కూచిపూడిలో మూల్పూరు పీహెచ్‌సీ వైద్యాధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు.

పేదలందరికి ప్రభుత్వ పథకాలు

కూచిపూడి (అమృతలూరు) : పేదలందరికి ప్రభుత్వ పథకాలు వర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందం అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటున్నా సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నారని ఆమె తెలిపారు. ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్, ఎన్టీఆర్ హౌసింగ్ (రూరల్) పథకాల ద్వారా 70 మంది లబ్ధిదారులకు అనుమతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు. ఇంటూరులో ఎంపీడీవో శ్రీనివాసులు, సర్పంచ్ భట్టు మోషే తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పకడ్బందీగా భవనాల సర్వే

వేమూరు : మండల పరిధి గ్రామాల్లో భవనాల సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. ఇంటి పన్ను వేసే నివాస గృహాలు 17 గ్రామాల్లో 12349 ఉన్నాయి. వాటిని సర్వే చేసి డిజిటల్ చేస్తున్నారు. ఈ నెల 15 నాటికి సర్వే పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. దేవాలయాలు, పాఠశాల భవనాలు, కోళ్ల ఫారాలు, సైనికోద్యోగులు, మాజీ సైనికోద్యోగుల భవనాలకు పన్ను మినహాయింపు ఉంది. భవనాలకు డోర్ నెంబర్లు వరుస క్రమంలో డిజిటల్ ద్వారా గుర్తిస్తారు. ప్రతి ఇంటి నిర్మాణం, స్థలం, కాల్వలు, చెట్లు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు సమాచారం ఇందులో పొందుపరుస్తారు. తద్వారా ప్రభుత్వం భవిష్యత్‌లో ప్రజలు చేపట్టాల్సిన మౌలిక వసతులకు ప్రణాళికను సిద్ధం చేసుకోగలుగుతారు.

తల్లి పాలు ఎంతో విలువైనవి

- సీడీపీవో అనూరాధ

గోవాడ (అమృతలూరు) : తల్లిపాలు ఎంతో విలువైనవి, వెల కట్టలేనివి అని సీడీపీవో అనూరాధ గురువారం పేర్కొన్నారు. అమృతలూరు ప్రాజెక్టు పరిధిలో గోవాడ అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుగుతాయని వివరించారు. పుట్టిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టాలని సూచించారు. ఇందువల్ల బిడ్డలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలు సందర్శించిన ఎంఈవో



హాజరు పరిశీలిస్తున్న ఎంఈవో సురేష్‌బాబు

వేమూరు : మండల విద్యా శాఖాధికారి కె.సురేష్‌బాబు గురువారం మండలంలోని జంపని, వెల్లబాడు, పోతుమర్రు గ్రామాల్లోని పాఠశాలలు సందర్శించారు. అక్కడ బయోమెట్రిక్ విధానం అమలు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం అమలు, మంచినీరు, మరుగుదొడ్ల వనరులను గుర్తించారు. రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. జంపని 8వ వార్డు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు యోగా శిక్షణ పొంది ధ్యానంలో ఉన్న తీరు, వారి క్రమశిక్షణకు ముగ్ధులయ్యారు. ఇందుకు కృషిచేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయురాలిని అభినందించారు.

గృహ లబ్ధిదారులకు ఆమోదపత్రాలు



ఆమోద పత్రాలు అందిస్తున్న ఎంపీపీ రాఘవరావు

వేమూరు : గ్రామసభల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహ నిర్మాణ శాఖల నుంచి గృహ నిర్మాణాలకు ఆమోదం పొందిన లబ్ధిదారులకు ఆమోద పత్రాలు అందిస్తున్నట్లు ఆ శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని బలిజేపల్లి, అబ్బనగూడవల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. హాజరైన ఎంపీపీ చవ్వాకుల రాఘవరావు చేతుల మీదుగా ఆమోద పత్రాలు అందించారు. ప్రధాని యోజన పథకం ద్వారా రూ.2 లక్షలు, ఎన్టీఆర్ గృహ పథకం ద్వారా రూ.1.50 లక్షలు మంజూరు లభించినట్లు ఏఈ తెలిపారు. ఎంపీడీవో కె.నరసింహరావు, ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, జన్మభూమి కమిటీ సభ్యులు హాజరయ్యారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో సురేష్‌బాబు

వేమూరు : మండలంలోని పోతుమర్రు ప్రాథమికోన్నత పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు రాజకుమారి, కె.రంగాజీ, శ్రీకాంత్ శర్మ, జాకబ్‌లను గురువారం పాఠశాలలో సన్మానించారు. గ్రామ, సంఘ పెద్ద కూచిపూడి ప్రసాద్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం డేవిడ్‌రాజు అధ్యక్షత వహించారు. ఎంఈవో సురేష్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామ సర్పంచ్ కూచిపూడి ఏసురత్నం వారి సేవలను కొనియాడారు. బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. కె.దేవికారాణి సన్నాన పత్రం సమర్పించారు. సహ ఉపాధ్యాయులు, సీఆర్పీలు, గ్రామస్థులు హాజరయ్యారు.

నేడు లింగారావుపాలేనికి రానున్న మంత్రులు గంటా, ప్రత్తిపాటి

యడ్లపాడు : మండలంలోని లింగారావుపాలేనికి శుక్రవారం మంత్రులు గంటా శ్రీనివాసరావు, ప్రత్తిపాటి పుల్లారావు రానున్నారు. ఎన్ఆర్ఐల సహకారంతో గ్రామంలోని జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఏర్పాటు చేసిన 3 డిజిటల్ క్లాస్‌రూంలను వారు ప్రారంభించనున్నారు. ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మంత్రులతోపాటు ఎమ్మెల్సీ రామకృష్ణ, జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్, రాష్ట్ర విద్యాశాఖ, పంచాయతీరాజ్ శాఖల కమిషనర్‌లు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎన్ఆర్ఐ ప్రత్యేక ప్రతినిధి, పంచాయతీరాజ్ శాఖ జాయింట్ కమిషనర్ వరప్రసాదరావు తదితరులు హాజరు కానున్నారు.

ఆఫీసర్స్ వాయిస్

ప్రత్యేక ఓటరు నమోదులో 2,604 దరఖాస్తులు

పీసీ హెచ్ వెంకయ్య, తహసీల్దార్



ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో జూలై 1 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో 2,604 దరఖాస్తులు అందాయి. ఓటు హక్కు కోసం ఫారం-6 ద్వారా 746 మంది విద్యార్థులు నూతనంగా దరఖాస్తు చేసుకున్నారు. అలాగే మరో 803 మంది దరఖాస్తులు అందించారు. ఫారం- 7 కింద 314, ఫారం-8 672, ఫారం-8ఏ 69 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులపై విచారణ జరిపి, వివరాలను సేకరించిన అనంతరం ఆన్‌లైన్‌లో అను సంధానం చేసి గ్రామంలో లేని, చనిపోయిన వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తాం.

- చిలకలూరిపేట అర్బన్

డయల్ యువర్ చైర్‌పర్సన్‌కు 13 ఫిర్యాదులు



డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, ఇతర అధికారులు

చిలకలూరిపేట టౌన్ : మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమానికి పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన 13 మంది ఫోన్‌లో సమస్యలను విన్నవించారు. శారదా హైస్కూలు రోడ్డులో కుళాయిల నుంచి తాగునీరు కలుషితమై వస్తోందని, చెత్త సక్రమంగా తీయడం లేదని స్థానికుడు నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు. 12వ వార్డులో మాజీ కౌన్సిలర్ రజనీ ఇంటి వద్ద నీటి సమస్యపై పరమేశ్వరరావు, సుభానిగర్‌లో తాగునీటి సమస్యపై కొండలు, బావనారుషినగర్‌లో పందులు, దోమల సమస్యపై నాగేశ్వరరావు, చార్లెస్ కాన్వెంటురోడ్డులో తాగునీటి సమస్యపై హరిబాబు, వీధిదీపాలు వెలగడం లేదని హనుమంతరావు, గుర్రాల చావిడి రేష్మా కిరాణాషాపు వద్ద కల్వర్టు కట్టడంలేదని కౌన్సిలర్, జాగుపాలెంలో నూతన తాగునీటి పైపులువేసి గుంతలు పూడ్చలేదని స్థానికులు, పాత మార్కెట్‌యార్డు ఎదురుగా డ్రెయిన్లు పూడికలు తీసి మురుగుపారుదల ఉండేలా చేయాలని షేక్ రసూల్, సంజీవనగర్‌లో కాల్వలు తీయడం లేదని, దోమల సమస్యపై కిషోర్, పురుషోత్తమపట్నంలో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని ఫిర్యాదులు అందాయి. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని చైర్‌పర్సన్ సంబంధితశాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ కనకారావు, డీఈ శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అమరనాథ్, టీపీవో రవికుమార్, ఆర్వో ఫణికుమార్, ఏఈ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామచంద్రరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

వాతావరణ సమతౌల్యాన్ని కాపాడాలి : ఎంపీపీ



ఉన్నవలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, జీడీసీసీబ్యాంకు డైరెక్టర్, సర్పంచి అధికారులు

ఉన్నవ(యడ్లపాడు) : మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతౌల్యాన్ని కాపాడాలని ఎంపీపీ స్టీఫెన్ కరుణాకర్ కోరారు. మండలంలోని ఉన్నవలో వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో రహదారుల వెంట (ఎవెన్యూప్లాంటేషన్) మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ పథకం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో కిలోమీటరు మేర రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలన్నారు. మొక్కలను నాటడం, సంరక్షణ చేసినందుకు డ్వాక్రా మహిళలకు ఆదాయం లభిస్తుందన్నారు. ఎంపీడీవో సీహెచ్ సువార్త మాట్లాడుతూ మొక్కలను నాటి, సంరక్షణకు డ్వాక్రా సంఘంలోని ఒకరిని వృక్షసేవక్‌గా నియమిస్తామన్నారు. ఈ సేవకులకు మొక్కలను సంరక్షించినందుకు నెలకు రూ.6వేల చొప్పున 3 సంవత్సరాలపాటు వారికి వేతనం చెల్లిస్తామన్నారు. అనంతరం ఉన్నవ నందుల రోడ్డు నుంచి వంకాయలపాడు పంచాయితీ రోడ్డు వరకు మొక్కలను నాటారు. కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కుర్రా రత్తయ్య, సర్పంచి ప్రత్తిపాటి బసవమ్మ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎం సుబ్బారావు, ఏపీఎం నాగేశ్వరరావు, ఏపీవో, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ముని్సపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు శ్రీనివాసరావు

చిలకలూరిపేట అర్బన్ : దీర్ఘకాలికంగా మున్సిపల్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఎస్టీయూ రాష్ట్ర నాయకుడు పి శ్రీనివాసరావు కోరారు. గురువారం చిలకలూరిపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్‌కు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులలో ఉన్న అసంబద్ధాలను సవరించాలని కోరారు. ఉపాధ్యాయుల కోసం రూపొందించిన సర్వీసు రూల్స్ ఇంకా అమలులోకి రాలేదన్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో అవసరమైన స్కూల్ అసిస్టెంటు పోస్టుల మంజూరు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు సీపీఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపడంతోపాటు పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందించాలన్నారు.

అనంతరం మున్సిపల్ మేనేజర్ అమరనాథ్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, అక్కయ్య, కోటేశ్వరావు, అంకమ్మరావు, బాలునాయక్, శ్రీనివాసరావు, సాగర్‌బాబు, ఏడుకొండలు, వెంకటస్వామి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శుక్రవారం ఉదయం యడ్లపాడు పీహెచ్‌సీ పరిధిలోని ఉన్నవ, సాయంత్రం బోయపాలెం, ఉప్పరపాలెంలో వైద్యసేవలు అందిస్తుంది.

చిలకలూరి పేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.46, వంకాయ - రూ.44, బెండకాయలు - రూ.28, పచ్చిమిర్చి - రూ.45, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.22, దొండకాయలు - రూ.36, గోరు చిక్కుళ్లు - రూ.30, దోసకాయలు - రూ.20, పొట్లకాయ - 1రూ.25, సొరకాయ - 1రూ.10, మునగకాయ - 1రూ.5, అరటి - 1రూ.8, బంగాళదుంప - రూ.18, క్యారెట్ - రూ.60, క్యాబేజి - రూ.18, క్యాలీఫ్లవర్ - రూ.32, బీట్‌రూట్ - రూ.40, చేమదుంప - రూ.36, ఉల్లిపాయలు - రూ.15

సినిమా గైడ్

కృష్ణమహల్	రారండోయ్ వేడుకచూద్దాం
విజయభాస్కర్	గౌతమ్‌నంద
కేఆర్ మినీ	బాహుబలి-2
భాస్కర్	నిన్నుకోరి
మంగాడీలక్స్	ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్
శ్రీనివాసా	పటేల్‌సార్
విజయలక్ష్మి	కదిలే బొమ్మలు
విశ్వనాథ్	దేవుడు చేసిన మనుషులు
రామకృష్ణ	దువ్వాడజగన్నాథం
కళామందిర్	మాయామహల్
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్ర్కీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్ర్కీన్-2	వాసుకి
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	గౌతమ్‌నంద

గ్రంథాలయాల పూర్వ వైభవానికి కృషి చేయాలి

శాఖాగ్రంథాలయాధికారి వల్లూరు వెంకటరమణ

చిలకలూరిపేట : గ్రంథాలయాల పూర్వ వైభవానికి రచయితలు, కళాకారులు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, స్థానిక శాఖాగ్రంథాలయాధికారి వల్లూరు వెంకటరమణ అన్నారు. గురువారం గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంథాలయాల ఆర్థిక పరిస్థితి బాగోలేదన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు వసూలు కావడంలేదని, అడ్వాన్స్ శాలరీ, పెన్షన్ గ్రాంట్ కోసం చెస్‌ను మళ్లించారని దీనితో గ్రంథాలయాలకు పుస్తకాల కొనుగోలు తగ్గిపోయిందన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో బుధవారం ప్రముఖ కవి, పాటల రచయిత సుద్దాల అశోక్‌తేజ, నాయకట రచయిత గంగోత్రి సాయిలను కలసి వినతిపత్రం అందించినట్టు పేర్కొన్నారు.

ప్రధాన పైపులైనుకు మరమ్మతులు



పైపులైను లీకుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలోని మంచినీటి చెరువు రహదారిలో చర్చి ఎదురు ప్రధాన తాగునీటి పైపులైనుకు ఏర్పడిన లీకుకు మున్సిపల్ సిబ్బంది మరమ్మతులు నిర్వహిస్తున్నారు. వారం రోజులుగా లీకేజి కారణంగా రక్షితనీరు వృథా అయ్యింది. మరమ్మతుల సందర్భంగా మోటార్లతో నీటిని బయటకు పంపింగ్ చేస్తున్నారు. చెరువు నుంచి పండరీపురం పంప్‌హౌస్‌కు నీటిని తీసుకువచ్చే పైపులైను కావడంతో మరమ్మతుల కారణంగా పట్టణంలోని సుభానినగర్, రాగన్నపాలెం ప్రాంతంలో నీటి విడుదలలో ఆలస్యం జరుగుతుందని ఏఈ శ్రీనివాసరావు పేర్కొన్నారు.

బొప్పూడిలో వనం-మనం



చిలకలూరిపేట మండలంలోని బొప్పూడిలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా గురువారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచి పూసల హరిబాబు ఆధ్వర్యంలో 3వేల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **- చిలకలూరిపేట**

బోనస్ పంపిణీ



నాదెండ్ల : మండలంలోని కనపర్రులోగల పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు రూ.4.70 లక్షల బోనస్‌ను గురువారం పంపిణీ చేశారు. సంఘంలోని 170 మంది సభ్యులకు ఈ మొత్తాన్ని సంగం డెయిరి మేనేజర్ సింగారావు, డైరెక్టర్‌లు ఆంజనేయులు, జగన్మోహనరావు, సంఘం అధ్యక్షుడు నాతాని నాగేశ్వరరావులు పంపిణీ చేశారు.

ఆర్వీఎస్‌లో ఎంఆర్ వ్యాక్సిన్‌లు

చిలకలూరిపేట : ఆర్వీఎస్‌సీవీఎస్ హైస్కూల్లో గురువారం విద్యార్థులకు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. వైద్యులు ఎస్ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు బృందాలుగా ఏర్పడి విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతలకు సత్కారం

చిలకలూరిపేట : పేద విద్యార్థులకి, అనారోగ్యంతో బాధపడుతు న్న వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకున్న చిలకలూరిపేట రోటరీక్లబ్ కార్యదర్శి గల్లా సాంబశివరావు, కోశాధికారి కారుమంచి శివరావులను రోటరీక్లబ్ సభ్యులు గురువారం సత్కరించారు.

ఉద్దానం కిడ్నీ బాధితులకు

కార్మిక సంక్షేమ బోర్డు నిధులు మళ్లించడం దారుణం

● ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఆరాధ్యుల రామకృష్ణ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

చిలకలూరిపేట అర్బన్ : శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కిడ్నీ బాధితులకు పించన్లను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులు నుంచి ఇవ్వాలని జారీ చేసిన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఆరాధ్యుల రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గాంధీపార్కు ఎదుట నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం వినియోగించాల్సిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించరాదని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా అమలు చేయకపోవడం దారుణమన్నారు. ఏఐటీయూసీ అధ్యక్షుడు పేలూరి రామారావు మాట్లాడుతూ కిడ్నీ బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు నుంచి నిధులు మళ్లిస్తే కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. ముందుగా పట్టణ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి తన్నీరు వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తూబాటి సుభాని, కాసా సాంబయ్య, నాయకులు వీరయ్య, సాంబయ్య, దాసరి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగంతో ప్రజాసేవకు అవకాశం : డీఎస్పీ


అందుకున్న ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను చూపుతున్న డీఎస్పీ, చిలకలూరిపేట అర్బన్, రూరల్ సీఐలు, ఎస్ఐలు

చిలకలూరిపేట టౌన్ : పోలీసు ఉద్యోగంతో ప్రజలకు సేవచేసే అవకాశం లభించడం తమ అదృష్టమని డీఎస్పీ కె.నాగేశ్వరరావు అన్నారు. ఇటీవల కాలంలో చిలకలూరిపేట ప్రాంతంలో నకిలీ నక్సలైట్లను చాకచక్యంగా పట్టుకోవడంతోపాటు యడ్లపాడు ప్రాంతంలో ఆయిల్ ట్యాంకర్ బోల్తా సంఘటనలో అప్రమత్తంగా వ్యవహరించి నష్ట నివారణలో తమ వంతు పాత్ర పోషించిన పోలీసులకు రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. ఈ సందర్భంగా గురువారం చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, సమాజ రక్షణ కోసం పాటుపడుతున్న పోలీసులు విధినిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తే గుర్తింపు వస్తుందన్నారు. పోలీసు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విధులు సక్రమంగా నిర్వర్తించిన పోలీసులను ప్రోత్సహిస్తూ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించడం ఇదే మొట్టమొదటి సారి అన్నారు. ఎస్పీ సూచనలతోనే ఎప్పటికప్పుడు తాము లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు పాటుపడుతున్నట్టు వివరించారు. ఇదే స్ఫూర్తితో ఆదర్శవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందుకున్న వారిలో డీఎస్పీ కె నాగేశ్వరరావు, అర్బన్ సీఐ బి సురేష్‌బాబు, రూరల్ సీఐ యు శోభన్‌బాబు, చిలకలూరిపేట రూరల్ ఎస్ఐలు పి ఉదయ్‌బాబు, ఎం పవన్ కుమార్, నాదెండ్ల ఎస్ఐ కె చంద్రశేఖర్, యడ్లపాడు ఎస్ఐ పి కోటేశ్వరరావు, నాదెండ్ల హెడ్ కానిస్టేబుల్, చిలకలూరిపేట రూరల్ కానిస్టేబుల్, హోంగార్డులు ఉన్నారు.

రహదారులకు ఇరువైపులా 13కి.మీ మేర మొక్కలు

గణపవరం(నాదెండ్ల) : మండలంలోని అన్ని గ్రామాలకు వెళ్లే రహదారులకు ఇరువైపులా 13కి.మీ మేర మొక్క లు నాటనున్నామని వెలుగు ఏపీఎం ప్రియదర్శిని అన్నా రు. మండలంలోని గణపవరంలో గల అప్పాపురం డొంక లో ఒక కి.మీ మేర 400 మొక్కలను నాటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13 పంచాయతీల పరిధిలో ఈ మొక్కలు నాటే కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తామన్నారు. గ్రామ సర్పంచి జాన్‌బాబు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మాలెంపాటి లక్ష్మీనారాయణ, వెలుగు సీసీ జి జ్ఞానసుందరి, టీడీపీ నాయకులు కాట్రు సుధాకర్, యానిమేటర్లు, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న సర్పంచి, ఏపీఎం తదితరులు

పట్టణంలో శ్రావణ శుక్రవారం సందడి


దత్తసాయి అన్నదాన సమాజం ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి పూజావిధానం కరపత్రాల ఆవిష్కరణ

చిలకలూరిపేట అర్బన్ : శ్రావణమాసం రెండో శుక్రవారం రోజు మహిళలు భక్తిశ్రద్ధల తో నిర్వహించే వరలక్ష్మి వ్రతం సందర్భంగా గురువారం పట్టణంలోని మెయిన్ బజారు, చౌత్రా సెంటర్, మార్కెట్ సెంటర్లలో రద్దీ నెలకొంది. మహిళలు వ్రతం వద్ద ఉంచే అమ్మ వారి ప్రతిమలు కొనుగోలుకు ఆసక్తి చూపా రు. పూలు తదితర సామగ్రికి ఒక్కసారిగా ధరలు పెరిగాయి. ఆషాడమాసం, జీఎస్టీ సందర్భంగా అంతంతమాత్రంగా ఉన్న వ్యాపారం శ్రావణమాసంతో ఊపందుకోవడం తోపాటు వివాహాలు కూడా అధిక సంఖ్యలో ఉండటంతో పట్టణంలోని వర్తక, వాణిజ్య ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పట్టణంలోని ప్రముఖ దేవాలయాలను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ముదిరాజ్ కల్యాణమండపం సమీపంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని 108 మంది మహిళలతో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. సుబ్బయ్యతోటలోని శ్రీదత్తసాయి అన్నదాన సమాజం ఆధ్వర్యంలో గురువారం ఏకాదశి సందర్భంగా బాబాకు విశేష పూజలు జరిపారు. శ్రావణ పౌర్ణమి రోజున నిర్వహించే పూజా కార్యక్రమాల కరపత్రాలను విద్యా సంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దత్తసాయి అన్నదాన సమాజం అధ్యక్షులు పి బాలాజీ, వి రవిశంకర్, సత్యనారాయణ, ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి


ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న నడికట్టు రామిరెడ్డి

చిరుమామిళ్ల(నాదెండ్ల) : ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని గోల్కొండ గ్రూపు సంస్థల చైర్మన్ నడికట్టు రామిరెడ్డి అన్నారు. చిరుమామిళ్ల గ్రామంలోని నడికట్టు రామిరెడ్డి ఉన్నత పాఠశాలలో బదిలీపై వచ్చిన నూతన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుమామిళ్లను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా అభివృద్ధి చేస్తున్నానన్నారు. విద్యార్థులు కూడా జిల్లాలో ఉత్తమ ఫలితాలు కనబరచి పాఠశాలకు, గ్రా మానికి గుర్తింపు తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్రం పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
16
పెదకూరపాడు
గుంటూరు । శుక్రవారం 4 ఆగస్టు 2017
పెదకూరపాడు । అచ్చంపేట। క్రోసూరు

శ్రీవాసవి క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వీరవల్లి సాయిబాబా



అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలో శ్రీవాసవి క్లాత్‌మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వీరవల్లి సాయి బాబాను ఏకగ్రీవంగా క్లాత్ మర్చంట్స్ ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా గుండా ఉపేంద్ర, కార్యదర్శిగా గుండా బసవలింగ స్వామి, కోశాధికారిగా కె.సాంబశివరావు ఎంపికైనట్లు సాయిబాబా తెలియజేశారు.

నూతన భవనాల ఊసేది..?



శిథిలమైన సిబ్బంది క్వార్టర్

శిథిల భవనంలోనే విధుల నిర్వహణ

కాలం చెల్లిన కెనాల్స్ కార్యాలయం



శిథిలమయిన కార్యాలయ భవనం

క్రోసూరు : మండల కేంద్రం క్రోసూరులో మూడు మండలాల కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఎన్ఎస్ కెనాల్స్ డివిజన్ కార్యాలయ భవనం శిథిలావ స్థకు చేరుకుంది. సిబ్బంది క్వార్టర్స్, కార్యాలయ భవనా నికి కాలం చెల్లినప్పటికీ అధికా రులు నూతన భవనాలను నిర్మించే ప్రయత్నం చేయడంలేదు. శిథిల భవ నంలోనే సిబ్బంది విధులు నిర్వహిస్తు న్నారు. కార్యాలయ ఆవరణంతా పిచ్చిమొక్కలతో నిండిపోయి కీకారణ్యాన్ని తలపిస్తోంది. ఇటీవల ప్రపంచ బ్యాంకు నిధు లు విడుదలైనప్పటికి అవి కాల్వల మరమ్మతులకు, షాపుల నిర్మాణానికి ఉపయోగించారే తప్ప కార్యాలయంలేని భవనానికి మాత్రం చిన్నచిన్న మరమ్మతులు నిర్వహించి మమా అనిపించారు. ఈ భవనాన్ని సుమారు 7 దశాబ్దాలక్రితం నిర్మించినట్లుగా చెబుతున్నారు. క్రోసూరు నడిబొడ్డున సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో కార్యాలయ ఆవరణ నెలకొని ఉంది. క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలా లకు చెందిన ఎన్ఎస్ కెనాల్స్ నిర్వహణకు సంబంధిం చిన అన్ని రకాల రికార్డులు ఈ కార్యాలయంలోనే ఉంటాయి. సిబ్బంది పరంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ముగ్గురు అసిస్టెంట్ ఇంజనీర్లు, పలువురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు కాల్వలపై విధులు నిర్వహించే పలు వురు లష్కర్లు ఈ కార్యాలయంలో ప్రతినిత్యం విధులు నిర్వహించాల్సి ఉంది. శిథిల భవనంలో విధులు నిర్వ హించాలంటే ఇబ్బందిగా ఉంటోందని సిబ్బంది చెబు తున్నారు. కార్యాలయ పరిధిలో సుమారు 20 సాగు నీటి సంఘాల నిర్వహణ పనులు కూడా నిర్వహిం చాల్సి ఉంది. అతి ముఖ్యమైన రైతులకు సంబంధిం చిన కెనాల్స్ కార్యాలయ భవనాన్ని నూతనంగా నిర్మాణం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623

క్రోసూరు మండలం

ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏడీఏ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామగ్రి అందజేత



మండలంలోని బలుసుపాడు అంగన్ వాడీ కేంద్రాలకు అమృతహస్తం పథకా నికి సంబంధించి వంటసామగ్రి అందజే స్తున్న ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, ఎంపీడీవో కావూరి గీతారాణి, మాజీ వైస్ ప్రెసిడెంట్ మద్దినేని కోటేశ్వరరావు

- పెదకూరపాడు

వ్యాధినిరోధక శక్తి పెరుగుదలకి తల్లిపాలు

పెదకూరపాడు : తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని ఎంపీటీసీ షేక్ ముంతాజ్ అన్నారు. పెదకూరపాడులో గురువారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. డబ్బాపాలు పిల్లల కు అనారోగ్యం కలిగిస్తాయని, బిడ్డకు తల్లిపాలు ఎక్కు వ సార్లు ఇస్తే వారికి తెలివితే టలు ఎక్కువగా వస్తాయని ఎంపీటీసీ షేక్ మస్తాన్‌షరీఫ్ అన్నారు. ర్యాలీలో అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మిల ట్రీ మౌలాలి, ఉపసర్పంచి షేక్ మస్తాన్‌షరీఫ్, అంగన్ వాడీ కార్యకర్తలు షేక్ ఆషా, షేక్ గౌసియా, జీ కుమారి ఉన్నారు.



పెదకూరపాడులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ

పశుగ్రాస క్షేత్రాలపై అవగాహన సదస్సు



పశుగ్రాస క్షేత్రాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ కీర్తి

క్రోసూరు : స్థానిక వెలుగు కార్యా లయంలో గురువారం పశుగ్రాస క్షేత్రాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పశు వైద్యాధికారి డాక్టర్ కీర్తి ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పశుగ్రాసాన్ని పెంచుకోదలచిన రైతులకు ఎకరా నికి 20 వేల రూపాయలు కౌలు ధర చెల్లిస్తామన్నారు. జొన్న, మొక్క జొన్న పండించే రైతులకు 13 వేల రూపాయ లు, సైలేజి గడ్డి పండించే రైతులకు 40 వేల రూపా యలు ఒక్కొక్క ఎకరానికి పెట్టుబ డిగా చెల్లిస్తామన్నారు. అంతేకాక రైతులుపెట్టే ప్రతి పైసాకు రసీదులు చూపితే నగదు చెల్లించస్తామని చెప్పారు. పాడి పరిశ్రమను అభి వృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రైతాంగానికి ఈ అవకాశం కల్పించిందన్నారు. క్రోసూరు మండలంలోని రైతులందరూ అవకాశాన్ని సద్వినియోగింకో వాలని ఆమె చెప్పారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సలీం, వెలుగు సీసీ ఉమామహేశ్వరరావు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చుక్కల భూములకు 76 అర్జీలు

మాచవరం: చుక్కల భూములు పరిష్కారం కోసం మండలకేంద్రంలో 76 అర్జీలు వచ్చినట్లు ఆర్ఐ మహా ల క్ష్మమ్మ తెలిపారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో 76 అర్జీలను ఫిర్యాదుదారులు అందించారు. అనంతరం ఆర్ఐ మాట్లాడారు. రైతులు గ్రామసభల్లోనే కాకుండా చుక్కల భూముల పరిష్కారం కోసం మీసేవా కేంద్రాల్లోనూ, తహశీల్దారు కార్యాలయంలోనూ అర్జీలు సమర్పించుకోవచ్చని తెలి పారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

కొండూరులో తల్లిపాల వారోత్సవాలు



అచ్చంపేట : మండలంలోని కొండూరు గ్రామంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవం ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త కె.పద్మ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాల విశిష్టత గురించి గర్భిణులకు, బాలింత లకు వివరించారు. తల్లిపాల వల్ల బిడ్డకు అన్నిరకాల పోషక పదా ర్థాలు అందుతాయని అవే బిడ్డకు శ్రేయస్కరమని తెలిపారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం



పెదకూరపాడులో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అంబేద్కర్

పెదకూరపాడు : ఆరోగ్యవంతమైన సమాజం కోసం చిన్నారు లకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని 75 తాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి మేడికొండ అంబేద్కర్ అన్నారు. పెదకూర పాడులో గురువారం తట్టు, రూబెల్లాను 9 నెలల నుంచి 15 సంవ త్సరాలలోపు చిన్నారులకు స్థానిక కాకతీయ స్కూల్, జేబీ పాఠశా లలో చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. ఎంఈవో ఏకుల ప్రసాదరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులకు వ్యాక్సిన్ వేయటంలో సహకరించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బేబిలత, సయ్యద్ బేగం, విజయకుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఎంపీపీగా పొన్నెకంటి రామారావు



అచ్చంపేట : అచ్చంపేట మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడిగా, ఉపాధ్య క్షుడిగా కొనసాగుతున్న పొన్నెకంటి రామారావు బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో డీజీ నాయక్ తెలియజేశారు. వేల్పూరు నుంచి రామారావు ఎంపీటీసీగా గెలుపొందారు.

వేల్పూరులో కోతుల బెడద

అచ్చంపేట : మండలంలోని వేల్పూరులో కోతులబెడద పెరి గింది. వీటి వీరంగంతో గ్రామంలోని అనేక మంది ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. పలువురు కోతులవల్ల గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. వందలాది కోతులు ఉండటం వల్ల గృహాల్లో వీరవి హారం చేస్తున్నాయి. దీనివల్ల స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కోతులబెడదను తగ్గిం చాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వేల్పూరులో రోడ్డుపక్కన వరుసగా కూర్చున్న కోతులు

జైభారత్ విద్యార్థులకు ప్రతిభా అవార్డులు



మంత్రి అచ్చెనాయుడు నుంచి ప్రతిభా అవార్డును స్వీకరిస్తున్న విద్యార్థులు

క్రోసూరు : క్రోసూరులోని జైభారత్ విద్యార్థులు అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించినందుకుగాను వారికి ప్రతిభా అవార్డులు లభించాయి. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన అవార్డుల వేడుకలో బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడు నుంచి వీరు అవార్డులు అందుకున్నారు. 2016-17 సంవత్సరంలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చినందుకు విద్యార్థులు కోట రవితేజ, కె.ఆంజనేయులు, బత్తుల రమేష్, కుంభా మదనగోపాలకృష్ణలకు అవార్డులు లభించాయి. బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు విద్యార్థులను ప్రతిభ గల వారిగా తీర్చిదిద్దినందుకు పాఠశాల ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించారు. తమ విద్యార్థులకు అవార్డులు లభించటంపై జైభారత్ టెక్నోస్కూల్ డైరెక్టర్ జయనేంద్రారెడ్డి, ప్రధానోపాధ్యాయులు షేక్ ఖదీర్‌బాబా, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఇల్లు మంజూరైన వారు నిర్మాణాలు చేపట్టాలి

గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి



కంభంపాడులో మాట్లాడుతున్న గృహ నిర్మాణశాఖ ఏఈ ఓబుల్‌రెడ్డి

పెదకూరపాడు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద గృహాలు మంజూరైన వారు ఇల్లు నిర్మించుకోవాలని గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని కంభంపాడు గ్రామంలో గురువారం గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాసాధికార సర్వేలో గృహాలు లేనివారిని గుర్తించామని, ఒక్కో గృహ నిర్మాణానికి ప్రభుత్వం 2 లక్షల రూపాయలను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, గ్రామసర్పంచి అత్తోట బాలశౌరి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఏపీవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి పథకాల నిధులు ఎన్‌ఆర్‌ఈజీఎస్‌కు జత

ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్



గ్రామీణాభివృద్ధి కమిషనర్ రామాంజనేయులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : నియోజకవర్గంలో వివిధ పథకాల కింద మంజూరు చేసే నిధులను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంతో జతచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి సహకరించాలని పెదకూరపాడు శాసన సభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ కోరారు. విజయవాడలోని గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బి రామాంజ నేయులును కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. అనంతరం కొమ్మాలపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో వందశాతం ఉపాధి హామీ నిధులతో అంతర్గత సీసీరోడ్లు, 25 పనులు జీవో నెంబర్ 389లో మంజూరు చేశారని, కానీ పనులు పురోగతిలో ఉండగా జీవోను రద్దు చేశారన్నారు. దీనిపై అప్పటి వరకు పనిచేసిన వారికి బిల్లులు సొమ్ము కాకపోవడంతో పనులు మధ్యలోనే ఆగిపోయాయని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా మరికొన్ని పనులు మొదలు పెట్టడానికి కావలసిన ముడిసరుకులు పని చేసే ప్రాంతానికి చేరవేయడానికి అవి వృధాగా పోతున్నాయని అందువల్ల ఆ జీవోలో మంజూరు చేసిన పనుల వరకు వందశాతం ఉపాధి పనులు చేపట్టడానికి అనుమతి మంజూరు చేయాలని కోరారు. దీనిపై కమిషనర్ రామాంజనేయులు స్పందిస్తూ ఈ విషయం గతంలో కూడా తన దృష్టికి వచ్చిందని, గుంటూరు జిల్లా కలెక్టర్ నుంచి ఈ విషయమై నివేదిక తెప్పించుకున్నాని ఈ సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొమ్మాలపాటి తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు ఈసీటీఏ పోస్టుల నియామకాలను చేపట్టాలని కోరారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పై అధికారుల సమీక్షలు



అచ్చంపేట పంచాయతీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు

అచ్చంపేట : ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పై అధికారులు సమీక్షలు నిర్వహించి పనులు సక్రమంగా జరిగేందుకు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన అచ్చంపేట పంచాయతీ కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌పై గ్రామసభ నిర్వహించారు. గ్రామసర్పంచి సందెపోగు వెంకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొన్నెకంటి రామారావు మాట్లాడుతూ కూలీలకు రావాల్సిన డబ్బుకు తక్షణమే పే స్లిప్పులు అందించాలన్నారు. కూలీ లు అధికంగా పనిలోకి వచ్చేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బంది అంతా బాధ్యతతో పనిచేయాలన్నారు. ఎన్‌ఆర్ ఈజీఎస్ అభివృద్ధి ద్వారా మాత్రమే గ్రామాభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. అచ్చంపేటలో ఎన్‌ఆర్‌ఈ జీఎస్ సమస్యలు పరిష్కరించేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. అచ్చంపేటలో 60 గ్రూపులు ఉండగా 900 మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి. సమావేశంలో అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ఈఓపీఆర్‌డీ ప్రసాద్ బాబు, ఈవో ఏవీ సుబ్బారావు, యాంపొంగు ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాలు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శివమ్మ

పెదకూరపాడు : మరుగుదొడ్లు లేనివారు తప్పనిసరిగా నిర్మించుకోవాలని ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ అన్నారు. మండలంలోని బలుసుపాడులో గురువారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మద్దినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా చేసేందుకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తుందన్నారు. ఎంపీడీవో కావూరి గీతారాణి మాట్లాడుతూ మరుగుదొడ్లు లేని వారందరికి అనుమతి పత్రాలను ఇస్తున్నామని త్వరగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ఏఈ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

పెదకూరపాడు : ఎస్సీ వర్గీకరణ చేయాలంటూ పెదకూరపాడులో రిలే నిరాహారదీక్షలు ఎమ్మార్పీఎస్ నాయకులు చేశారు. దీక్షలను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకులు మన్నవ రామారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తాళ్ళూరి బుజ్జిబాబు, జి.శ్యామల, తాళ్ళూరి చింతయ్య, బంకా చక్రయ్య తదితరులు పాల్గొన్నారు.



పెదకూరపాడులో రిలే దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు

కస్తూర్బా పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్



ఎంఆర్ వ్యాక్సిన్ చేయించుకున్న బాలికలతో వైద్య సిబ్బంది

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని కస్తూర్బా పాఠశాలలో గురువారం వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్‌ను బాలికలకు అందించారు. ఈ వ్యాక్సిన్ వల్ల తట్టు, రూబెల్లా వ్యాధులు దరిచేరవని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, ఎంపీటీసీ ఎస్‌కే రసూలు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కె.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యానికి సహకరించాలి

మాచవరం: గ్రామాల్లో నూటికి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించుకొని, సంపూర్ణ పారిశుధ్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎంపీడీవో రాంబాబు సూచించారు. బుధవారం మండలంలోని పిన్నెల్లిలో ఉపాధిహామీపైనా, మరుగుదొడ్ల నిర్మాణాలపైనా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 15వ తేదీ నాటికి అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్డి నిర్మాణాలు పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్లు, కూలీలకు ఎక్కువ పనిదినాలు కల్పించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సహకరించాలని సూచించారు. సమావేశంలో ఈవోఆర్డీ శేషగిరిరావు పాల్గొన్నారు.

ముర్రుపాలు గంటలోపు తాగించాలి

రాజుపాలెం: పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు గంటలోపు తాగిస్తే ఆ బిడ్డ ఎంతో ఆరోగ్యకరంగా ఉంటాడని డ్వాక్రా పొదుపు సంఘాల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు భీమినేని వందనాదేవి పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డిగూడెంలో ప్రపంచ తల్లిపిల్లల వారోత్సవాలలో భాగంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లిపాలు మూడు నెలల వరకు తాపిస్తే ఎలాంటి అనారోగ్యానికీ గురికాకుండా బిడ్డ పుష్టికరంగా ఉంటాడన్నారు. బిడ్డ పుట్టిన తరువాత ఆరునెలల వరకు తల్లిపాలే తాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ పెంటబుడే, ఏసీడీపీఓ, సూపర్‌వైజర్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
బాపట్ల
గుంటూరు ● శుక్రవారం 4, ఆగస్టు 2017
బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం

పేపర్‌కు బైబై.. డిజిటలైజేషన్‌కు వెల్‌కమ్

- పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దడానికే..
- అభివృద్ధికి కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో నమోదు
- ఇదీ డిజిటలైజేషన్ తీరుతెన్నులు



పిట్టలవానిపాలెం : గ్రామపంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దటానికి పరిపాలన సౌలభ్యానికి పంచాయతీరాజ్ శాఖ డిజిటలైజేషన్ కార్యక్రమం చేపట్టింది. నూతనంగా పీఆర్ఎస్ఏపీ, పీఆర్ఎస్‌సర్వే అనే రెండు మొబైల్ అప్లికేషన్‌లు ప్రవేశపెట్టింది. పంచాయతీ కార్యదర్శులు పంచాయతీల్లో పూర్తిసమాచారాన్ని ఈ అప్లికేషన్‌లలో నమోదు చేస్తారు. ఆ వివరాలు...

గ్రామ పరిపాలనకు.. పీఆర్ఎస్ఏపీ

ఈ అప్లికేషన్‌లో గ్రామపంచాయతీ పరిపాలనకు సంబంధించి గృహ నిర్మాణం, ఆస్తులవిలువ, ధ్రువపత్రం, కుళాయిలు, వ్యాపార లైసెన్సులు, ప్రకటనలు, వేలంపాటలు, పారిశుధ్యం, గ్రీవెన్స్ వివిధ ధ్రువీకరణ పత్రాల జారీ తీర్మానాలను డిజటలైజేషన్ చేస్తారు. ఈ డిజిటలైటేషన్‌తో కాగితం పని తగ్గి, పరిపాలనలో పారదర్శకతకు అవకాశం ఉంటుంది.

గృహ నిర్మాణాలకు.. పీఆర్ఎస్ సర్వే

గ్రామపంచాయతీ పరిధిలోని గృహనిర్మాణాలన్ని జీయోట్యాగ్, డిజటలైజేషన్ ద్వారా అనుసంధానం చేస్తారు. పంచాయతీ కార్యదర్శి గృహ నిర్మాణాలను కొన్ని బ్లాక్‌లుగా విభజిస్తారు. ప్రతి బ్లాక్‌లోనూ 200 గృహాలు ఉంటాయి. మొదటి నివాస గృహాన్ని ఫొటోతీస్తారు. ఇంటి నిర్మాణ రకం, స్థలం, బిల్డింగ్ కొలతలు నమోదు చేస్తారు. అనంతరం ఇంటి యజమాని పేరు, ఆధార్ కార్డు నంబర్, ఆ ఇంటికి నీటి సరఫరా, వ్యక్తిగత మరుగుదొడ్డి, ఇంకుడు గుంతలు, కులవృత్తి, జీవవిధానం, ఆర్థికవనరులు, డ్రైనేజీ, రహదారి సౌకర్యం తదితర వివరాలను సేకరించి నమోదు చేస్తారు. ఈ సర్వేపై ఇంటి మౌలిక సదుపాయాలు, పన్నులు అందుబాటులో ఉంటాయి.

పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి

పంచాయతీ పరిధిలోని పీఆర్ఎస్ ఏపీ ద్వారా పంచాయతీ కార్యదర్శి అన్ని డ్రైనేజీ కాల్వలనూ రిజిస్టర్ చేయాలి. ఈ నమోదు సమయంలో డ్రైనేజీ కాల్వ రకం (పక్కా అండర్ గ్రౌండ్) పొడువు, వెడల్పు, కాల్వ ప్రారంభం, ఒక ఫొటో, చివరిగా ఇంకో ఫోటోతో జీయోట్యాగ్ చేస్తారు. అలాగే కాల్వల పరిశుభ్రతనూ నమోదు చేస్తారు. డ్రైనేజీ కాల్వలను జీయోట్యాగ్ చేస్తారు. దీంతో పంచాయతీల పారిశుధ్యం మెరుగుపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

పరిపాలనలో పారదర్శకత : కాళీవరప్రసాద్, ఎంపీడీవో



గ్రామ పంచాయతీలను డిజిటలైజేషన్ చేయటం ద్వారా పాలనలో పారదర్శకత పెరుగుతుంది. పంచాయతీ వివరాలన్నీ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

త్వరితగతిన పూర్తిచేస్తాం : సుజాత, ఈవోపీఆర్డీ



మండంలోని ప్రతి గ్రామంలోనూ ప్రతి ఇంటినీ జీయోట్యాగ్‌కు చర్యలు తీసుకున్నాం. ఈ విధానం ద్వారా పారిశుధ్యం నిర్వాహణ సక్రమంగా సాగుతుంది.

అమ్మ పాలు అమృతం

- డాక్టర్ భాస్కర్
- ఐసీడీఎస్ కార్యాలయంలో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియావైద్యశాల వైద్యులు డాక్టర్ భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి, సీడీపీవో గీతాంజలి

బాపట్లటౌన్ : అమ్మపాలు అమృతంతో సమానమని ఏరియా వైద్యశాల వైద్యులు డాక్టర్ భాస్కర్ తెలిపారు. స్థానిక ఐసీడీ ఎస్ కార్యాలయంలో గురువారం ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీడీపీవో డి.గీతాంజలి అధ్యక్షత వహించగా, డాక్టర్ భాస్కర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పసిబిడ్డ ఏడుస్తుంటే ఆకలైందంటూ అమ్మపాలు పడుతోంది, అలాంటిది ఆధునిక సమాజంలో చాలా మంది తల్లులు బిడ్డలకు పాలు పట్టటంలేదని అభిప్రాయ పడ్డారు. శారీరక సౌందర్యం తగ్గుతోందన్న అపోహ ఒకటైతే, ఉద్యోగాలతో బిజిలైఫ్ మరొకటి అని అన్నారు. వివిధ కారణాలతో పిల్లలకు పూర్తిస్థాయిలో తల్లిపాలు అందించక డబ్బాపాలు, పౌడరు పాలు అలవాటు చేసే పరిస్థితి నెలకొందన్నారు. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని చెప్పారు. ఈ పరిస్థితులలో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకతను, కలిగే ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించేందుకే వైద్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ప్రతియేటా ఆగస్టు మొదటివారంలో ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. మంగళవారం నుంచి ఈ వారోత్సవాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి శిశువుకూ ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లిపాలని అన్నారు.శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో, వ్యాధి నిరోధక శక్తిపొందాలంటే తల్లిపాలు కీలకం అని వివరించారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోటమల్లేశ్వరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ చీరాల గోపాలరెడ్డి మృతి

కర్లపాలెం : మండలంలోని ఏట్రవారిపాలెం గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ చీరాల గోపాలరెడ్డి (గోపిరెడ్డి) బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన వారం రోజుల నుంచి ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం రాత్రి కన్నుమూశారని కుటుంబసభ్యులు తెలిపారు. గోపాలరెడ్డి గతంలో ఏట్రవారిపాలెం, పాతనందాయపాలెం, కొత్తనందాయపాలెం, నల్లమోతువారిపాలెం గ్రామాలన్నీ కలిసి ఉన్నప్పుడు నల్లమోతువారిపాలెం సర్పంచ్‌గా పనిచేశారు. కుటుంబసభ్యులు గోపిరెడ్డికి ఏట్రవారిపాలెం గ్రామంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు.



చందోలు వైన్స్‌షాపు వద్ద వాగ్వివాదానికి దిగిన మహిళలు, గ్రామస్తులు



రేకులను కర్రలతో పగలగొడుతున్న మహిళలు

మహిళల ఆందోళన

- చందోలు సమీపాన వైన్‌షాపు వద్దంటూ నినాదాలు
- వైన్‌షాపు నిర్వాహకులతో గొడవకు దిగిన కత్తివారిపాలెం గ్రామస్తులు
- రేకులు పగులగొట్టిన మహిళలు

చందోలు (పిట్టలవానిపాలెం) : మండలంలోని చందోలు పెట్రోలు బంకు వెనుక సమీపాన కొత్తగా ఏర్పాటైన వైన్‌షాపును తొలగించాలని కత్తివారిపాలెం మహిళలు ఆందోళనకు దిగారు. గురువారం మధ్యాహ్నం మహిళలు, గ్రామస్తులు ఒక్కసారిగా వైన్‌షాపు వద్దకు చేరుకొని వైన్‌షాపు నిర్వాహకులతో వాగ్వాదానికి పూనుకున్నారు. "ఇక్కడ వైన్ షాపు ఎవరు ఏర్పాటు చేయమంటే చేశారు.. ఏర్పాటు చేసిన అధికారులు వస్తేనే మిమ్మల్ని విడిచి పెట్టేది" అంటూ మహిళలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. పక్కనే ఉన్న కర్రలతో వైన్‌షాపు రేకులను మహిళలు పగలగొట్టారు. సమాచారం అందుకున్న చందోలు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో ఒక్కసారిగా గొడవ మొదలైంది. వైన్‌షాపు నిర్వాహకులు షాపుకు తాళం వేసి చందోలు పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 45, బీర: 20, బెండ: 30, టమోట: 40, దొండ: 24, దోస: 20, కాకర: 30, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 40, బీట్‌రూట్: 35, చేమ: 25, బంగాళదుంప: 16, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 35, గోరుచిక్కుడు: 25.

సినిమా గైడ్

అన్నపూర్ణ - ఫిదా
శ్రీనివాస - గౌతమ్‌నంద్
అలంకార్ - దండుపాళ్యం-2
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - కాటమరాయుడు
విజయలక్ష్మి(ఖాజీపాలెం) - గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) - ఫిదా

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240

గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు

శ్రీనివాసరావు , హౌసింగ్ ఏఈ

ఆఫీసర్స్ వాయిస్



పిట్టలవానిపాలెం : గ్రామాల్లోని ప్రతి ఒక్కరూ గృహనిర్మాణాలు నిర్మించుకునేందుకు ప్రధానమంత్రి అవాస్ యోజన కింద పిట్టలవాని పాలెం మండలంలో గ్రామసభలు నిర్వహిస్తున్నాం. 4వ తేదీన గోక రాజు నల్లిబోయినవారిపాలెం, పిట్టు వారిపాలెం, 5న భవనవారిపాలెం, కోమలి, 7న పిట్టలవానిపాలెం, మంతెనవారిపాలెం, 8న సంగుపాలెం, కోడూరు, 9 చందోలు,కొత్తపాలెం, 10న అల్లూరు, అలకాపురం, 11న ఖాజీపాలెం, పోతనకట్ట వారిపాలెం గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభలు జరుగుతాయి. గృహాలు నిర్మించుకునే వారు ఈ గ్రామసభలలో పేర్లు వివరాలు నమోదు చేసుకోవచ్చు.

అందరికీ కృతజ్ఞతలు

● మార్కెట్ యార్డు చైర్మన్ పెనుమెత్స ఆంజనేయరాజు

కర్లపాలెం : బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్‌గా తన నియామకానికి కృషి చేసిన అందరికీ ఎంతోగానో రుణపడి ఉన్నామని మార్కెట్ యార్డు చైర్మన్ పెనుమెత్స ఆంజనేయ రాజు అన్నారు. గురువారం అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బాపట్ల నియోజకవర్గంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు రైతులకు విశేష సేవలందించేందుకు అన్నంసతీష్ అడుగుజాడలలో నడుస్తూ వారి సహకారంతో యార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. తనను మార్కెట్ చైర్మన్‌గా నియామకానికి కృషి చేసిన అన్నంసతీష్ ప్రభాకర్‌కు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీరామ్‌మాల్యాద్రి తదితర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



రూ. లక్ష విరాళం అందజేస్తున్న ఆంధ్రాబ్యాంక్ ఏజీఎం ఇ.పెంచలయ్య

చారిటబుల్ ట్రస్ట్‌కు ఆంధ్రాబ్యాంకు సాయం

వెదుళ్ళపల్లి (బాపట్ల) : పేదకుటుంబాలకు చెందిన వారికి ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోపరాజు రామచంద్రరావు, రుక్మిణమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారికి వెదుళ్ళపల్లి ఆంధ్రాబ్యాంక్ వారు ఆర్థిక సహకారం అందించారు. 63 మందికి ఉచిత కంటి ఆపరేషన్‌ల నిమిత్తం ఆంధ్రాబ్యాంక్ సిబ్బంది రూ. లక్ష చెక్కును గురువారం అందజేశారు. ఆంధ్రాబ్యాంక్ అమలు చేస్తున్న పథకాలను, అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు, బ్రాంచ్‌మేనేజర్ వి.రవిబాబు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఇ.పెంచలయ్య, జోనల్ ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు.

ఇసుకను అధిక ధరలకు అమ్మితే చర్యలు

కొల్లిపర : ఇసుకను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇవ్వాలని ఆర్డీవో నరసింహులు అన్నారు. గురువారం మండలంలోని మున్నంగి, వల్లభాపురం గ్రామాల పరిధిలోని ఇసుక రీచ్‌లను ఆయన పరిశీలించారు. ఇసుక ధరల విషయంపై వాహనదారులతో చర్చించారు. ఇసు కను ఎక్కడకు తరలిస్తున్నారు... ఎంత ధరకు అమ్ముతున్నారు అని తెలుసుకున్నారు. నరసింహులు మాట్లాడుతూ వాహనదారులు ఇసు కను అధిక ధరలకు అమ్మినట్లు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు. ఇసుకను గుట్టలుగా పోసి అమ్మితే వారిపై కూడా కేసులు బనాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. వాహనదారుల దగ్గర ఇసుక ముఠా కూలీలు ఎక్కువ ధర వసూలు చేస్తే వారిపైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.

డాక్టరేట్ అందుకున్న జార్జి

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన దొడ్డా జార్జి ఇంగ్లీష్ పొయిట్రీ విభాగంలో ఆంధ్ర విశ్వవిద్యాల యం నుంచి డాక్ట రేట్‌ను అందుకున్నారు. విశాఖ పట్నంలో ఆంధ్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ నాగేశ్వరరావు నుంచి ఈ నెల 29న పీహెచ్‌డీ పట్టా పుచ్చుకున్నారు. డిలాన్ థామస్ థిమేటికల్ స్టడీస్ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. జార్జిని బీజేపీ కార్యాలయంలో గురు వారం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడ్లపాటి రఘునాథబాబు, వై.స్వరూపరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు కాట్రగడ్డ విజయ్‌కుమార్, నాయకులు శంకరరావు, కనకదుర్గ, లక్ష్మి, బాబాప్రకృద్దీన్, రమణ, రాజు, రవీంద్ర అభినందించారు.

ఎంఆర్ వ్యాక్సినేషన్ ప్రారంభం

చందోలు (పిట్టలవానిపాలెం) : తల్లి దండ్రులు 9 నెలలు నుంచి 15 ఏళ్ళ లోపు చిన్నారులకు మీజిల్స్-రుబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేయించాలని చందోలు గ్రామ సర్పంచ్ సుల్తానాబేగం అఫ్జల్ అన్నారు. మండలంలోని చందోలు నీలిబంగారయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం.ఆర్ వ్యాక్సిన్‌ను గురువారం ప్రారంభించి, విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు.

అప్పికట్ల (బాపట్ల) : ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని ఎంపీపీ మానం విజేత తెలిపారు. మండలంలోని అప్పికట్ల గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. అప్పికట్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కర్రెద్దుల అరవిందబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడారు. ఖరీదైన వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చందోలులో : నీలిబంగారయ్య పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ సుల్తానాబేగం అఫ్జల్



అప్పికట్ల: విద్యార్థులకు టీకాలు వేయిస్తున్న ఎంపీపీ మానంవిజేత

ఘనంగా ఎమ్మెల్యే కోన జన్మదినం

బాపట్ల : ఎమ్మెల్యే కోన రఘుపతి జన్మదిన వేడుకలను స్థానిక వైసీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కోన జన్మదిన కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా వైద్యశాలలోని రోగులకు అన్నదానం చేశారు. శ్రీ శంకరవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకులకు, వేదవిద్యార్థులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల కార్యదర్శి ఎ.ఎస్.వీ.ఆర్.ఎన్ చలపతిరావు, బి.బాబునాగేంద్ర, పీవీ.రామ్‌కుమార్, డబ్ల్యుఏజే మూర్తి, అధ్యాపకులు ఆంజనేయ శర్మ, అగ్నిహోత్ర అవధాని, పవన్, గోపాల కృష్ణ, అప్పలచార్యులు, దండిభొట్ల సుబ్రహ్మణ్యం, రమేష్, బ్రహ్మాండం బాలనారాయణ, వైసీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఏరియా వైద్యశాల లోని రోగులకు అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే రఘుపతి

దివ్యదర్శన యాత్ర విజయవంతం

బాపట్ల : దేవాధాయ, ధర్మాధాయశాఖ ఆధ్వర్యంలో దివ్యదర్శనయాత్రకు బయలుదేరిన భక్తులు ఈ తంతును పూర్తి చేసుకొని గురువారం నాడు పట్టణానికి విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ భావన్నారాయణ స్వామి దేవాలయానికి చేరుకున్న వారికి ఈవో జక్కా శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, జయదేవ్, ఫణికుమార్, రవికుమార్, రాజేంద్ర, నెమలికంటి హనుమంతరావు, బి.బాబునాగేంద్ర స్వాగతం పలికారు. తిరుపతి, శ్రీ కాళహస్తి, ఒంటిమిట్ట రామాలయం, తిరుచానూర్, వల్లూరమ్మతల్లి గుడి, త్రిపాంతకం తదితర క్షేత్రాలను సందర్శించారని వారు తెలిపారు.



దివ్యదర్శనయాత్ర ముగించుకొని వచ్చిన భక్తులు

ఉపాధ్యాయుడికి సన్మానం

బాపట్ల : మండలంలోని చింతావారిపాలెం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వేణు బదిలీ అయిన సందర్భంగా గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు వి.మేరీసామ్రాజ్యం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యులు వడ్డిముక్కల రత్నమణి , ఎంపీటీసీ చింతాజాన్‌వెస్లీ, ఎంఈవో ఎస్.నిరంజన్, ఉపాధ్యాయులు ప్రసాదరావు, జె.వినయ్ తదితరులు పాల్గొని ఆయనను సన్మానించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుఉలు, విద్యార్థులు పాల్గొన్నారు.

అపర పరమేశ్వరుడు..!

కడుపున పుట్టిన బిడ్డలే బరువవుతున్న ఈ రోజుల్లో ఎవరూ లేక బాల కార్మికుడిగా తన పంచన ఓ అనాథకు అన్నీ తానై అద్భుత జీవితాన్ని ప్రసాదించిన ఓ పరమేశ్వరుడి కథ ఈ కథనం.. కల్మషం లేని మనసుకు కులం అవసరంలేదని, మానవత్వానికి మతంతో పనిలేదని నిరూపించాడాయన.. బ్రాందీషాపులో సీసాలు తీసేందుకు వచ్చిన ఏడేళ్ల పిల్లాడికి విద్యాబుద్ధులు నేర్పించి అతడి జీవితంలో నూతన వెలుగులు ప్రసరించేలా చేశాడు.. పది మందికి విద్యాబుద్ధులు నేర్పే గురువుగా తీర్చిదిద్దాడు.. ఆయనే తోటకూర పరమేశ్వరరావు. ఉండేది నాగార్జున సాగర్‌లో..

● అనాథను చేరదీసి.. అన్నీ తానై చదివించిన బ్రాందీషాపు యజమాని

● బార్ షాపు నుంచి బడి పంతులుగా ఎదిగిన యువకుడు

● మానవతకు మచ్చుతునకగా నిలుస్తున్న వైనం..

పిడుగురాళ్ల, మాచర్ల: సమాజంలో ఇంకా మంచి, మానవత్వం బతికే ఉన్నాయనడానికి చక్కని నిదర్శనం ఈ ఉదంతం. మేఘావత్ వెంకటేశ్వరనాయక్ జీవితంలో ఏడేళ్ల వయస్సులో పెనుతుపాను. తల్లి అప్పటికే దూరం కావడంతోపాటు తండ్రి మరో పెళ్లి చేసుకున్నాడు. సవతి తల్లి పోరుతో వెంకటేశ్వరనాయక్, అతని చెల్లెలిని అంతమొందిచాలని ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రయత్నంలో వెంకటేశ్వరనాయక్ చెల్లి మరణించింది. ఎలాగో తప్పించుకున్న వెంకటేశ్వరనాయక్ ఇంటి నుంచి పారిపోయి నాగార్జునసాగర్‌లోని బ్రాందీషాపులో సీసాలు తీసేందుకు పనికి కుదిరాడు. ఖాళీ దొరికినప్పుడల్లా పేపర్ చదువుతుండటం, చదువుకు సంబంధించిన మాటలు శ్రద్ధగా వింటుండడం గమనించిన యజమాని తోటకూర పరమేశ్వరరావు ఒక రోజు పిల్లాడిని పిలిచి చదువంటే ఇష్టమా అని అడిగాడు.. దానికి వెంకటేశ్వరనాయక్ అవును సార్.. చదువుకోవాలని ఉంది.. కానీ నన్నెవరు చదివిస్తారంటూ కన్నీటిపర్యంతమయ్యాడు.. చలించిపోయిన పరమేశ్వరరావు వెంటనే ఆ పిల్లాడిని పాఠశాలలో చేర్పించాడు.

అన్నింటా ఫస్టే...

యజమాని సాయంతో వెంకటేశ్వర నాయక్ సాగర్‌లోని గిరిజన పాఠశాలలో విద్యనభ్యసించాడు. చదువు, తెలివితేటల్లోనూ చురుగ్గా ఉండటం గమనించిన ఉపాధ్యాయులు బాగా ప్రోత్సహించారు. పదో తరగతిలో కూడా మంచి మార్కులు సాధించిన నాయక్ పై చదువులు చదువుకుంటానని చెప్పడంతో పరమేశ్వరరావు ఇంటర్మీడియెట్‌లో చేర్పించారు. ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు టీటీసీలో కూడా సీటు పొందాడు. టీటీసీ అయిన వెంటనే ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీలో ప్రతిభ చూపి ప్రభుత్వ కొలువు సాధించాడు. ప్రస్తుతం వెంకటేశ్వరనాయక్ విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు.

అతని ఆసక్తే ఇంతటివాడ్ని చేసింది..



ఎందుకో తెలియదు కానీ 2003లో నా షాపులో పనిచేసేందుకు వచ్చిన వెంకటేశ్వరనాయక్‌ను చూడగానే కడుపుతరుక్కుపోయింది. ఏడేళ్ల వయస్సున్న కుర్రాడికి రాకూడని కష్టం వచ్చింది. చూస్తే చదువుపై చాలా ఆసక్తిగా ఉన్నట్లు కనిపించాడు. నేను ముందూవెనుక ఆలోచించలేదు. నాపిల్లల్లో ఒకడిగా భావించా. నేను చేసింది సాయం మాత్రమే. అతను చేసింది సాహసం. సమాజంలో ఇటువంటి వాళ్లకు మనవంతు సాయంగా చేయందిస్తే చాలు. వాళ్లే చక్కని జీవితాన్ని సాధించుకుంటారు.

\- తోటకూర పరమేశ్వరరావు

నాకు నిజమైన అమ్మానాన్న ఆయనే..



నేను అమ్మానాన్న ప్రేమకు చిన్నతనంలోనే దూరమయ్యా. అనాథగాఉన్న నన్ను ఆ మహానుభావుడు చేరదీయకపోతే ఏమయ్యేవాడినో ఏమో. ఈ జీవితం పరమేశ్వరరావు పెట్టిన భిక్షే. ఏ రోజూ నన్ను ఆయన పరాయివాడిగా చూడలేదు. భార్యభర్తలిరువురూ వాళ్ల ఇంట్లో పిల్లలతో సమానంగా సొంత పిల్లాడిలేగే చూశారు. నిజమైన అమ్మానాన్న ప్రేమను నేను ఆయన దగ్గర పొందుతున్నా. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొందడం కూడా ఆయన చలువే.

\- ఎం. వెంకటేశ్వరనాయక్

రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రుల సహకారం

● ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్



డిజిటల్ తరగతి గదులు ప్రారంభిస్తున్న జయరామ్

ఏబీపాలెం(పెదనందిపాడు): రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ అన్నారు. మండలంలోని ఎంఆర్ జిల్లా పరిషత్ పాఠశాలలో అమరావతి ఫౌండేషన్ కార్యదర్శి పెద్ది సాంబశివరావు సహకారంతో నిర్మించిన డిజిటల్ తరగతి గదులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. డిజిటల్ తరగతులతో హాజరు శాతం మెరుగవుతుందన్నారు. డిజిటల్ తరగతుల ద్వారా విద్యాభ్యాసం సులభతరమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. రాష్ట్రంలో 2,200 పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఐలు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటున్నారని, గ్రామాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన రూ.7 లక్షలతోపాటు రూ.3 లక్షల ఎన్‌ఆర్‌ఐ నిధులతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. ఇందులో గుంటూరులో జిల్లా ప్రథమ స్థానంలో ఉందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్స్‌కు ఎన్‌ఆర్‌ఐలు సహకారం ఉంటుందన్నారు. మాజీ మంత్రి మాకినేని పెదరత్తయ్య మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో గ్రామస్తుల పర్యవేక్షణ అవసరమన్నారు. కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు జయప్రసాద్(జేపీ), ప్రసాద్, చిట్స్ కళాశాల ఛైర్మన్ సుబ్బారావు, డిప్యూటీ డీఈవో రమేష్, ఎంపీడీవో షేక్ ఖాజాబీ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఏపీవో సుధీర్, పెద్ది సాంబశివరావు, పెద్ది శ్రీనివాసరావు, హెచ్‌ఎం లీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులకు రూ.6 వేలు గౌరవ వేతనం

● ఆత్మ పీడీ వి.సత్యనారాయణ



కిసాన్ గోష్ఠిలో మాట్లాడుతున్న పీడీ సత్యనారాయణ

వినుకొండరూరల్ : రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) పీడీ వి.సత్యనారాయణ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 57 మండలాల్లో 497 మంది రైతులకు ఏడాదికి రూ.6 వేలు చొప్పున గౌరవ వేతనం అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం కిసాన్ గోష్ఠి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆత్మ ఆధ్వర్యంలో వ్యవసాయ అనుబంధ సంస్థలకు జిల్లాలో రూ.2.65 కోట్లు నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ శాఖకు రూ.1.09 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.1.08 కోట్లు, ఉద్యాన శాఖకు రూ.27 లక్షలు, ఫిషరీస్‌కు రూ.19 లక్షలు, సెరీకల్చర్‌కు రూ.లక్ష నిధులు కేటాయించనున్నట్లు చెప్పారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సహకారంతో వినుకొండ ఉద్యాన శాఖకు రూ.5 లక్షలు నిధులు కేటాయించామని, ఈ నిధులతో పండ్ల తోటల సాగు ప్రదర్శన క్షేత్రాలను వీక్షించేందుకు అనంతపురం జిల్లాకు, కూరగాయల పంటల సాగును వీక్షించేందుకు మహబూబ్‌నగర్ జిల్లాలోని మానేపల్లికి రెండు బస్సుల్లో ఈ నెల 6న రైతులను పంపుతున్నామన్నారు. ఈఏడీఏ లక్ష్మి, లాంఫాం శాస్త్రవేత్త జి.డయాన, పశుసంవర్ధక శాఖ ఏడీ మాధవరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు, వైస్ ఛైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, ఏవో జి.వరలక్ష్మి పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాల తరలింపు తగదు

● పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు, డాక్టర్ టి.రాజారావు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ టి.రాజారావు

పొన్నూరు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణానికి పొన్నూరులోనే స్థలాన్ని సేకరించాలని జిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ టి.రాజారావు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులను కోరారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిరక్షణ కమిటీ ఏర్పాటుకు విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి బొద్దులూరి రంగారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో డాక్టర్ టి.రాజారావు మాట్లాడుతూ విద్యాకేంద్రంగా అభివృద్ధి చెందుతున్న పొన్నూరులోని పాలిటెక్నిక్ కళాశాలను వేరొక మండలానికి తరలించటం పట్టణాభివృద్ధిని గండి కొట్టడమేనన్నారు. పట్టణంలోని డీవీసీ కాలనీలోని మున్సిపల్ లేఅవుట్‌లో, నిడుబ్రోలులోని ప్రభుత్వ భూమి 21 ఎకరాల స్థలం, మండల పరిధిలోని కసుక్రులో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో సాధ్యాసాధ్యాలను పరిశీలించి పాలిటెక్నిక్ కళాశాలకు భవనాల నిర్మాణం చేపట్టవచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా మానవ హక్కుల వేదిక కన్వీనర్ జి.ఎస్.రాయల్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.రూత్‌రాణి, సీపీఐ నేత కీర్తి వెంకటేశ్వర్లు, గోగినేని పరశురామయ్య (సీపీఐఎంఎల్), వైసీపీ నాయకులు తజ్ముల్‌బేగ్, షేక్ షఫాయితుల్లా, షేక్ నాజర్, ఎం.జాకబ్‌పాల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరె.వెంకట్రావు పాల్గొన్నారు. అనంతరం అడహక్ కమిటీ కన్వీనర్లుగా డాక్టర్ టి.రాజారావు (గౌరవాధ్యక్షుడు), అధ్యక్షుడిగా షేక్ నాజర్, ప్రధాన కార్యదర్శిగా జొన్నకూటి లక్ష్మీకాంత్, సంయుక్త కార్యదర్శి ఆరె.వెంకట్రావులతో పాటు కమిటీ సభ్యులు పరశురామయ్య, షేక్ షఫాయితుల్లా, కీర్తి వెంకటేశ్వర్లులు ఎన్నికయ్యారు.

జీవో నెంబర్ 64ను తక్షణమే రద్దు చేయాలి



తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న విద్యార్థినులు

బాపట్ల టౌన్ : జీవో నెంబర్ 64ను రద్దు చేసి పాత జీవో 16ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు గురువారం తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఎంసెట్‌లో ర్యాంకులు తెచ్చుకుని ప్రభుత్వ కళాశాలల్లో చదువుకున్న తమకు ఉద్యోగాలు రావటం లేదని, ప్రైవేటు కళాశాలలకు ఇష్టానుసారంగా అనుమతులు మంజూరు చేసి విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐసీఏఆర్ ఎక్రిడేషన్ అవసరం లేకుండా ప్రైవేటు కళాశాలలకు అనుమతులివ్వటంతో నెలకు 4 రోజులు కళాశాలకు వెళ్లే విద్యార్థులు కూడా సర్టిఫికెట్లు పొంది వ్యవసాయశాఖలో ఎంపీఈవోలు, ఏవోలు, ఏడీఏలుగా ఉద్యోగాలు తెచ్చుకుంటున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం 64వ నెంబర్ జీవోను రద్దు చేయాలని, లేకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

అచ్చంపేట ఎంపీపీ పిచ్చమ్మ రాజీనామా

ఆంధ్రజ్యోతి - గుంటూరు: పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట ఎంపీపీ రుద్రపోగు పిచ్చమ్మ ఎన్నికల ఒప్పందాల మేరకు పదవి నుంచి వైదొలిగారు. 2014 స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేట ఎంపీపీని ఎస్సీ మహిళలకు కేటాయించారు. చిగురుపాడు ఎంపీటీసీగా గెలుపొందిన రుద్రపోగు పిచ్చమ్మను టీడీపీ అధిష్టానం ఎంపీపీగా ఎంపిక చేసింది. ఆ సమయంలో కుదిరిన ఒప్పందాల మేరకు పిచ్చమ్మ గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం తన పదవికి రాజీనామా చేస్తూ జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్యకు లేఖ అందజేశారు. అచ్చంపేట ఎంపీడీవో గబ్రునాయక్, పార్టీ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

7న వైకుంఠపురం దేవస్థానం మూసివేత

తెనాలి కల్చరల్ : స్థానిక వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీపద్మావతీ సమేత వేంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని ఈ నెల 7న పౌర్ణమి చంద్రగ్రహణ సందర్భంగా మూసి వేయనున్నట్లు ఈవో డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 8వ తేదీ ఉదయం 10 గంటల నుంచి భక్తులు స్వామి వారి దర్శనం చేసుకోవచ్చన్నారు. 7, 8వ తేదీల్లో స్వామి వారి శాంతి కల్యాణం నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు.

సిద్దార్ధ ఫార్మసీ కళాశాలకు ఫార్మా డీ కోర్సు మంజూరు

నరసరావుపేట రూరల్: సిద్దార్ధ ఫార్మసీ కళాశాలకు ఫార్మా డీ కోర్సు మంజూరైందని కళాశాల సెక్రటరీ కంఠంనేని గురు కిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాదికి 30 సీట్లు మంజూరయ్యాయని, మౌలిక వసతులు, బోధనా సిబ్బంది, ల్యాబ్ వసతులు, లైబ్రరరీ, ఆస్పత్రి సదుపాయలు కల్పించినందున న్యూఢిల్లీ ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోర్సు మంజూరు చేసిందని డైరెక్టర్ ప్రభాకర్ తెలిపారు. ఇంటర్‌లో సైన్స్ విద్యార్థులు అర్హులన్నారు. ఆరు సంవత్సరాల కోర్సు పూర్తయిన తరువాత ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ఎస్‌కే ప్రసాదరావు, కళాశాల అధ్యక్షుడు చంద్రమౌళి వివరించారు.

అధికారుల పనితీరుపై ఛైర్మన్ ఆగ్రహం

- అసంపూర్తి పనులపై అసంతృప్తి
- చెత్త ట్రాక్టర్లపై పట్టలు కప్పాలని ఆదేశం
- అధికారుల బాధ్యతారాహిత్యంపై మండిపాటు


డయల్ యువర్ ఛైర్మన్‌లో సమస్యలు స్వీకరిస్తున్న నాగసరపు సుబ్బరాయ గుప్తా

నరసరావుపేట: అధికారులు బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. మూడేళ్ళుగా చెత్త తరలించే ట్రాక్టర్లపై పట్టలు కప్పాలని చెపుతున్నా నేటికి అమలు చేయలేదని గురువారం మునిసిపల్ కార్యాలయంలో జరిగిన 'డయల్ యువర్ ఛైర్మన్' సందర్భంగా సమావేశమైన అధికారులపై ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు అధికారుల పని తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లు, కాలువలు నిర్మిస్తారు, అనంతరం మట్టి కుప్పలు తొలగించరు. ఎవరో చెప్పారని అభివృద్ధి పనులు ఆపి వేస్తారు. ఒక్కరు అడ్డు చెప్పారని మురుగు కాలువ నిర్మాణం నిలిపి వేయటమేమిటని? అధికారులను నిలదీశారు.

10వ వార్డులో కాలువల నిర్మాణం సందర్భంగా గృహాలకు తాగునీటి కనెక్షన్ల పైపు లైన్ తొలగించారు. వీటిని తిరిగి ఏర్పాటు చేయకుండా ఆ ప్రాంత వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇదేం పని తీరని? ప్రశ్నించారు. అభివృద్ధి పనులపై పర్యవేక్షణ ఉండటం లేదన్నారు. చెత్త ట్రాక్టర్ల ట్రాలీల ఎత్తు పెంచాలని, ట్రాక్టర్ల నుంచి చెత్తాచెదారం కింద పడకుండా పట్టలు కప్పాలని ఎన్నో సార్లు చెప్పా. ఒక్కరు ఆలకించ లేదు. పక్కన పురపాలక సంఘం వినుకొండలో చెత్త తరలింపు ఎలా జరుగుతుందో వెళ్ళి చూడండి అని ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. పట్టణంలోని వివిధ సమస్యలపై డయల్ యువర్ ఛైర్మన్‌కు 24 ఫిర్యాదులు అందాయి. నిమ్మతోటలో, 24వ వార్డులోని చైతన్య స్కూల్ ప్రాంతంలో వీధి దీపాలు వెలగటం లేదని చెప్పారు. 10వ వార్డులో తొలగించిన తాగు నీటి కుళాయిలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

డీలర్ సరుకులు పంపిణీ చేయటం లేదు

31వ నెంబర్ రేషన్ డీలర్ బియ్యం పంపిణీ చేయటం లేదని ఫిర్యాదు చేశారు. ఈ డీలర్ కార్డు దారులను ఇబ్బందులు పెడుతున్నాడని తెలిపారు. వెంగళరెడ్డి నగర్ మసీదు పక్కన రహదారి నిర్మించాలని కోరారు. రామిరెడ్డిపేటలోని పోస్టాఫీసు ప్రాంతంలో కల్వర్టు నిర్మించిన ప్రాంతంలో అడ్డుగా ఉన్న మట్టి కుప్పలను తొలగించాలన్నారు. ప్రకాష్ నగర్ 60 అడుగుల రోడ్డులో పైపులైన్ నిర్మాణం కోసం తవ్విన ప్రాంతంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న మట్టిని తీసివేయాలని కోరారు. రెండవ వార్డులో మురుగు కాలువలు నిర్మించాలన్నారు. బాపనయ్య నగర్ ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో గృహాల నుంచి 10 రోజులుగా చెత్త సేకరణ జరగటం లేదని తెలిపారు. మార్కెట్ యార్డు పక్కన అధ్వానంగా ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రపరిచేలా సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలన్నారు. 33వ వార్డు ఇస్కాన్ దేవాలయ సమీపంలో నిలిచిపోయిన కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఛైర్మన్ సుబ్బరాయ గుప్తా అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో కమిషనర్ ఏ భాను ప్రతాప్, ఎంఈ జీ వెంకటేశ్వరరావు, ఎస్ఎస్ ఈశ్వరరెడ్డి, డీఈ జే శివరామకృష్ణ, ఆర్వో ఏ శ్రీనివాసరావు, మేనేజర్ శర్మ, ఏఈలు రఫీ, ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రాములు, షఫీ, సారథి, టీపీఎస్ సునీత పాల్గొన్నారు.


యలమందలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

గృహాలను సత్వరమే పూర్తి చేసుకోండి

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట రూరల్: గ్రామాల్లో ఎన్టీఆర్ గృహ పథకం కింద మంజూరైన ఇళ్ళను సత్వరమే పూర్తిచేసుకోవాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. గురువారం మండలంలోని జొన్నలగడ్డలో రూ.1.16 లక్షలు, యలమందలో రూ.1.59 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఎన్టీఆర్ గృహ పథకానికి ఆయన భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గృహ నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఇస్తుందని చెప్పారు. ఈ ఏడాది సాగర్‌కు నీరు లేక పోయినా వర్షాధారంగా వేసిన పంటలు బాగానే ఉన్నాయన్నారు. వినాయక చవితికి చిన్న విగ్రహాలనే వినియోగించి అనవసరపు ఖర్చులు, దుబారా ఆపాలన్నారు.

ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కడియాల రమేష్ బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు గంగుల పెద్దిరెడ్డి, యర్రం వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి రామ్మోహనరావు, మానుకొండ కోటేశ్వరరావు, యర్రం ఆంజనేయులు, కల్లూరి శివయ్య, రాఘవయ్య, ఆర్డీవో గంధం రవీంద్ర, పీఆర్ ఏఈ హరినాథ్, ఆర్ఐ బీ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ అధికారి బీ ప్రసూన, ఎంఈవో జీ జయ కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిరాయింపుదారులకు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేసే నైతిక హక్కు లేదు

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబులరెడ్డి

నరసరావుపేట టౌన్: పార్టీ ఫిరాయింపుదారులకు, తహసీల్దార్ కార్యాలయంలో మామూళ్ళకు పాల్పడే వారికి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపై ఆరోపణలు చేసే నైతిక హక్కు లేదని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి పిల్లి ఓబులరెడ్డి అన్నారు. గురువారం వైసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధి ఉంటే చేసిన అవినీతి ఆరోపణలపై ప్రమాణం చేయటానికి సిద్ధం కావాలన్నారు. ఎమ్మెల్యేలకు అభివృద్ధి నిధులు ఇవ్వటం లేదని ముఖ్యమంత్రి చెపుతున్నారని, మరి ఏ విధంగా ఎమ్మెల్యే పర్సన్‌టేజ్‌లు అడుగుతారో టీడీపీ వారు చెప్పాలన్నారు. కల్తీ పాలు, ఆస్పత్రిపై ఆరోపణలు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధంగా ఉన్నామన్నారు. యువనేత అవినీతి గురించి ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని, పేదల బియ్యం విషయంలో, వైజాగ్‌లో ఇంటిని పగలగొట్టి చిన్నారిని కిడ్నాప్ చేసిన విషయంలోనూ నిరూపిస్తామన్నారు. సీఎం వద్ద ఆయనపై ఇంటిలిజెన్స్ నివేదికలు కూడా ఉన్నాయన్నారు. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యేని పిలవాలని, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం కోసం అధికారులు ఎమ్మెల్యేని పిలిచిన దాఖలాలు లేవన్నారు. ఎస్ఏ హనీఫ్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో నరసరావుపేట నియోజకవర్గంలో అవినీతి తప్ప అభివృద్ధి లేదని, శంకుస్థాపనలేగాని ప్రారంభోత్సవాలు లేవన్నారు. అభివృద్ధి, అవినీతిపై చర్చలకు రావాలన్నారు. ప్రజలను మభ్యపెట్టడానికి టీడీపీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజాత పాల్, నల్లపాటి రామచంద్ర ప్రసాదు, వేముల శివ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్‌కు ఎఫ్ఏపీటీవో ప్రతినిధుల వినతి

నరసరావుపేట టౌన్: మునిసిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎఫ్ఏపీటీవో పక్షాన వినతి పత్రాన్ని మునిసిపల్ కమిషనర్ ఏ భాను ప్రతాప్‌కు గురువారం అందజేశారు. అన్ని మునిసిపల్ పాఠశాలల్లో అన్ని తరగతులకు ఇంగ్లీషు మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలలో అసంబద్ధంగా ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలని, పండిట్ వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలకు గెజిటెడ్ హోదా ఇవ్వాలన్నారు. ప్రతి మునిసిపాలిటీకి ఎంఈవో, కార్పొరేషన్‌కు డిప్యూటీ ఈవో పోస్టులు మంజూరు చేయాలన్నారు. అంతర్ జిల్లాల బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు.


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు జీ ఆంజనేయులు, ఓ కోటేశ్వరరావు, టీ ఏడుకొండలు, టీ రాఘవయ్య, ఎస్‌కే మొహిద్దీన్ బాషా, బీ నిర్మలా బాయి, జే నాగరత్నం, ఎం ప్రేమ్ కుమార్, కేఎస్ మూర్తి, ఎన్ సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ ఛైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దండు పాళ్యం - 2
విజేత	దర్శకుడు
చిత్రాలయ	మన్యం పులి
శారదాంబ	నిన్నుకోరి
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	గౌతమ్‌నంద

నరసరావుపేట
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ: 20, క్యాబేజి:30, కాకర:50, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:40, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10



వ్యాక్సిన్ ఫ్లెక్సీలను ఆవిష్కరిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నేత కాసు వెంకట కృష్ణారెడ్డి

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్లపై అవగాహనకు ఫ్లెక్సీలు

నరసరావుపేట టౌన్: పట్టణంలోని సత్తెనపల్లి రోడ్డులో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ ప్రచారం కోసం ముద్రించిన ఫ్లెక్సీలను సీనియర్ కాంగ్రెస్ నేత కాసు వెంకట కృష్ణారెడ్డి గురువారం ఆవిష్కరించారు. లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల వరకు టీకాలు వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పొట్టి ఆంజనేయులు, సెక్రటరీ యు వెంకటేష్, కోశాధికారి కే శివ ప్రసాదు, జి సూర్యనారాయణ, ఎం నాగ ప్రసాదు, కొండారెడ్డి, బీఎల్ఎన్ బాబు, కేపీ రంగారావు, మద్ది రామబ్రహ్మానందరావు, పి వెంకటేశ్వరరావు, కే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో చిన్నారులకు ఎంతో మేలు

ఎంపీపీ రామారావు

రొంపిచర్ల: రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారుల కోసం ప్రవేశపెట్టిన రూబెల్లా వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎంపీపీ మొండితోక రామారావు పేర్కొన్నారు. గురువారం కొనకంచివారిపాలెం, సంతగుడిపాడు గ్రామాలలో వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క చిన్నారి టీకాను వేయించుకోవాలని పేర్కొన్నారు.

వైద్యశాఖ, అంగన్ వాడీ, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారన్నారు. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్ పోను గోటి సాంబశివరావు, వైద్యాధికారి గీతాంజలి, ప్రత్యేక అధికారిణి శాంతి, ఏఎన్ఎంలు, అంగన్ వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న ఎంపీపీ రామారావు

గౌరవప్రదమైనది ఉపాధ్యాయ వృత్తి

డీసీ వైస్ చైర్మన్ యాంపాటి కోటిరెడ్డి

రొంపిచర్ల: ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రదమైనదని డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ యాంపాటి కోటిరెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని మాచవరం ఎంపీయూపీ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న శారదా, వెంకటేశ్వరరావు, జొనాథన్‌లకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో కేపీ బాబురెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేశారన్నారు. రొంపిచర్ల న్యూ పాఠశాలలో బదిలీపై వెళ్తున్న మల్లికా బేగం, కొండలరావులకు సన్మానం జరిగింది. ఆయా కార్యక్రమాలలో సర్పంచ్‌లు గెల్లి చిన కోటిరెడ్డి, కేసరి రేవతి, హెచ్ఎంలు విశాలాక్షి, జ్ఞాన సుందరి తదితరులు పాల్గొన్నారు.

యలమంద పాఠశాలలో..

నరసరావుపేట రూరల్: మండలంలోని యలమంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన సైన్స్ ఉపాధ్యాయుడు ఏప మధుకుమార్‌కు గురువారం ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బోధనతో పాటు పాఠశాలలో సౌకర్యాలు కల్పించటానికి ఆయన చేసిన కృషిని గ్రామ పెద్దలు కొనియాడారు. అదే విధంగా పాఠశాల నుంచి బదిలీ అయిన వ్యాయామ ఉపాధ్యాయుడు పీ చినరామయ్య తదితర ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మానుకొండ కోటేశ్వరరావు, యర్రమాసు ఆంజనేయులు, హెచ్ఎం వై హనుమంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నకరికల్లులో...

నకరికల్లు: ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తే విద్యార్థులతో పాటు సమాజంలోను మంచి స్థానం పొందవచ్చని మండల విద్యాశాఖ అధికారి మన్నెం రామారావు అన్నారు. గురువారం మండలంలోని చాగల్లు ప్రాథమికోన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఈ కోటయ్య స్వామి, వి వినయ్ సాగర్, ఆర్ రత్నబాబు, కే కోటేశ్వరరావులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతుల రంగయ్య, కాంగ్రెస్ బిక్షయ్య, కొల్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, రామకృష్ణ, ఓబేదుల్లాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై పోలీసుల మాక్ డ్రిల్

నకరికల్లు: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పోలీసు యంత్రాంగం గురువారం మాక్ డ్రిల్ నిర్వహించారు. నకరికల్లు ఎస్ఐ జీ అనీల్ కుమార్ నేతృత్వంలో ప్రమాదం జరిగే తీరు తెన్నులను ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్టు వివరించారు. రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను, నిర్లక్ష్యాలను వాహనదారులకు అర్థమయ్యే రీతిలో వాహనాలతో, మనుషుల బొమ్మలతో సంఘటన తీరు ప్రత్యక్షంగా చూసిన విధంగా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, హెచ్‌సీ బెన్‌హర్‌బాబు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.


నకరికల్లులో రోడ్డు ప్రమాదాలపై డెమో నిర్వహిస్తున్న ఎస్ఐ జీ అనీల్ కుమార్, పోలీసు సిబ్బంది

రేపు వ్యాస రచన, వక్తృత్వం పోటీలు

నరసరావుపేట టౌన్: సాయి తిరుమల ఎన్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డివిజన్ స్థాయిలో వక్తృత్వం, వ్యాస రచన, డ్రాయింగ్, పాటల పోటీలు 5వ తేదీన నిర్వహిస్తున్నామని శ్రామిక సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డీ శివ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, అవరోధాలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై వక్తృత్వ పోటీలు, మహిళలపై హింస అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు, అభ్యుదయ, దేశభక్తి గీతాలపై పాటల పోటీలు, 70 ఏళ్ళ స్వాతంత్ర్యం, మహిళా స్థితిగతులు, పరిష్కారాలు అనే అంశంపై వ్యాస రచన పోటీలు జరుగుతాయన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు విజేతలకు అందజేస్తామన్నారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం, మహిళలు అనే అంశంపై ఆగస్టు 14న ఉదయం 10 గంటలకు గుంటూరులోని రెవెన్యూ కళ్యాణ మండపంలో రాష్ట్ర సెమినార్ జరుగుతుందన్నారు. సెమినార్‌లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ రజని తదితరులు పాల్గొంటారన్నారు.

ఫిరంగిపురంలో అంగన్‌వాడీల ర్యాలీ



ఫిరంగిపురంలో అంగన్‌వాడీల ర్యాలీ

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి స్థానిక బాల ఏసు చర్చి వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. గురువారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో సీడీపీవో ఎస్ నూరాణి, సూపర్ వైజర్లు పాల్గొన్నారు. తల్లిపాలే ఆరోగ్యం, తల్లి పాలు అమృతం, తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని వారు నినాదాలు చేశారు. అంతేగాక పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు తాగించాలని వారు నినదించారు.

ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు కృష్ణ కుమారి, ఎంవీ రత్నం, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకుల పంపిణీ

నరసరావుపేట టౌన్: వాగ్దేవి స్మార్త పురోహిత సంఘం కార్యాలయంలో గురువారం 13 మంది పేద బ్రాహ్మణులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అమ్మఒడి సేవా సమితి అధ్యక్షుడు బీఎల్ఎన్ బాబు చింతల పల్లి దుర్గాలక్ష్మికి జీవనాధారం కోసం కుట్టు మిషన్ అందజేశారు. మరో మహిళకు రూ.14,600 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం అధ్యక్షుడు ఆర్ సుబ్రహ్మణ్యం, ఎం సతీష్, ముత్తనపల్లి శివకృష్ణ ప్రసాదు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

నరసరావుపేట టౌన్: పట్టణంలో ఏంజల్ టాకీస్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని బూదాల బాబూరావు డిమాండ్ చేశారు.

ఎన్ఐటీలో ఎంబీడెడ్ సిస్టమ్‌పై సదస్సు

నరసరావుపేట టౌన్: నరసరావుపేట ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సీ ప్రోగ్రాంపై సదస్సు నిర్వహించామని కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బెంగుళూరు బాష్ సంస్థ రిసోర్స్‌పర్సన్ వరప్రసాదు ఎంబీడెడ్ సిస్టమ్స్‌లోని విద్యుత్ సంబంధ వస్తువులకు సీ లాంగ్వేజ్ ద్వారా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆపరేషన్ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బీ వెంకటరావు, సీఎస్ఈ విభాగాధిపతి ఈవీఎస్ లక్ష్మి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

నరసరావుపేట టౌన్: స్థానిక రామిరెడ్డిపేట నారాయణ స్కూల్‌లో గురువారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. చిన్నారులు పోలీసు, న్యాయవాది, వివిధ సంప్రదాయాలను తెలియజేసే వస్త్రధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఈ కిడ్డి ఇన్‌చార్జ్ హైమావతి, ప్రిన్సిపల్ వెంకట్, క్యాంపస్ ఏవో వెంకటరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయులు

చుక్కల భూముల రైతులు మీ సేవలో దరఖాస్తు చేసుకోండి

నకరికల్లు: చుక్కల భూములు కలిగిన రైతులు ఫారం - 3తో మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎం లీలా సంజీవ కుమారి కోరారు. మండలంలోని దేచవరంలో గురువారం చుక్కల భూముల గురించి గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. రైతులు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన హక్కును కల్పించే విధంగా చర్యలు తీసుకోనున్నట్టు ఆమె రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ఐ జానీ బాషా, వీఆర్వో బికారీ, గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

గరికపాడులో ఎంఆర్ వ్యాక్సిన్లు

కాకుమాను: మండల పరిధిలోని గరికపాడులో గురువారం ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. కార్యక్రమంలో కార్యదర్శి మోహన్‌రావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యామ్‌సుందర్, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆరోగ్య కార్యకర్తలు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

- వార్డులో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ఆకస్మిక పర్యటన
- అధ్వాన పారిశుధ్యంపై సిబ్బందిపై ఆగ్రహం
- సమస్యలు విన్నవించుకున్న స్థానిక మహిళలు





మురుగుకాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్, సమస్యలపై విన్నవిస్తున్న స్థానిక మహిళలు

పొన్నూరు టౌన్: పట్టణంలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. పట్టణంలోని 17వ వార్డులో గురువారం ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఆకస్మికంగా పర్యటించారు. ఉదయం వార్డులోని మురుగునీటి కాల్వలను పరిశీలించారు. పలుచోట్ల కాల్వల్లో సిల్ట్ పేరుకుని ఉండటం, మురుగు పారకపోవటం వంటి సమస్యలను గుర్తించారు. పలుచోట్ల పారిశుధ్య సిబ్బందిని పిలిపించి స్వయంగా సిల్ట్ తీయించారు. అనంతరం వార్డుల్లో పర్యటించి స్థానిక మహిళలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రంగారావును పిలిపించి.. మురుగుకాల్వల్లో సిల్ట్ తొలగించి మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురుగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న గృహాల మెట్లను తొలగించాలని ఆదేశించారు. స్థానికంగా నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ నిర్వాహకులు మురుగుకాల్వలు పూడ్చివేయటంపై చర్యలు తీసుకోవాలని బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. అడితీల సెంటర్లో మురుగు కాల్వలపై ఆక్రమణలు తొలగించటంతో ప్రవాహానికి అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించాలన్నారు. వార్డుల్లో రాకపోకలకు ఇబ్బందిగా మారిన భవన నిర్మాణ మెటీరియల్ తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ నిడుబ్రోలులో నిర్మించే గృహ సముదాయాల్లో తమకు గృహాలు మంజూరయ్యాయని, అయితే లబ్ధిదారుల వాటా కింద చెల్లించాల్సిన సొమ్ముకు గడువు పెంచాలని ఎమ్మెల్యేని కోరారు. వాయిదా మొత్తాలను పెంచటంతో పాటు నగదు చెల్లింపును సులభతరం చేయాలని కోరారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ చౌదరి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆరె వరప్రసాద్, మాజీ కౌన్సిలర్లు పిన్నమనేని కోటేశ్వరరావు, సయ్యద్ రబ్బానీబాషా, పఠాన్‌అహ్మద్‌ఖాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుచేయాలి

- కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన ఉపాధ్యాయులు

పొన్నూరు: పురపాలక సంఘంలోని 15 ప్రాథమిక, 3 మున్సిపల్ హైస్కూల్స్‌లో చదువుతున్న 1 నుంచి 9 తరగతులకు ఇంగ్లీషు, పదో తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు సమాంతర బోధన ఇప్పటివరకు అమలు చేయకపోవటాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావును కలిసి వినతిపత్రం అందచేశారు. తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలను సరఫరా చేయకపోవటంతో విద్యార్థులకు వెనుకబడిపోతున్నారని, ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాపోయారు. సమస్యలపై దశలవారీ పోరాటం లో భాగంగా స్థానిక మున్సిపల్ కమిషర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ నెల 17న మున్సిపల్ డైరెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషా, పట్టణ అధ్యక్షుడు ఎం.డి. జియావుల్‌హక్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. రాఘవేంద్రరావు, యూటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఇ.రామాంజనేయులు, గౌరవాధ్యక్షుడు పి.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

నేడు సామూహిక వరలక్ష్మీ వ్రతం

కాకుమాను: స్వయంభు శ్రీపోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం ఉదయం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	గౌతమనంద
పీవీఎస్	శమంతకమణి
శ్రీనివాస	దువ్వాడ జగన్నాథం
సుబ్బరాయ	నక్షత్రం

తల్లి పాల ద్వారా చిన్నారులకు రోగ నిరోధకశక్తి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత

మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ హేమలత

పొన్నూరు టౌన్: శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలను అందించటం ద్వారా వారిలో రోగ నిరోధకశక్తి పెంపొందించవచ్చని మున్సిపల్ ఛైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత అన్నారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో గురువారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించారు. సీడీపీవో సుజాతాదేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డాక్టర్ హేమలత మాట్లాడుతూ తల్లిపాలలో చిన్నారులకు అవసరమైన అన్ని పోషక విలువలు ఉంటాయన్నారు. తల్లి పాల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తట్టు, రూబెల్లా నుంచి రక్షించాలి: జానీమూన్



పిల్లలకు వ్యాక్సిన్ల కార్యక్రమంలో పాల్గొన్న జానీమూన్

కాకుమాను: తట్టు, రూబెల్లా వల్ల సంక్రమించే వ్యాధుల నుంచి కాపాడేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జానీమూన్ అన్నారు. కొమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీకాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జానీమూన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ప్రాణాంతక వ్యాధులైన తట్టు, రూబెల్లా పిల్లలకు సోకకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తట్టు వల్ల చిన్న పిల్లలకు న్యూమోనియా, మెదడువాపు వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, రూబెల్లా వల్ల దృష్టి వినికిడితో పాటు గుండె సంబంధిత లోపాలు కలుగుతాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో కెన్నడీ, ఏఎన్‌ఎంలు సురేష్, వేదమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం ట్రాక్టర్ బోల్తా

చేబ్రోలు: చేబ్రోలు-ముట్లూరు రోడ్డులో జరుగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు నత్తనడకన సాగటంతో ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గురువారం వట్టిచెరుకూరు మండలం కారంపూడిపాడుకు చెందిన ధాన్యం ట్రాక్టర్ చేబ్రోలు కూరగాయాల మార్కెట్ సమీపంలో బోల్తాపడింది. ఇరుకు రోడ్డులో మార్జిన్ లేకపోవటంతో ఒక్కసారిగా ట్రాక్టర్ బోల్తా కొట్టడంతో ధాన్యం బస్తాలు చెల్లాచెదురయ్యాయి. దీంతో చేబ్రోలు, ముట్లూరు రోడ్డులో సుమారు రెండు గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి.



ముట్లూరు రోడ్డులో బోల్తా పడిన ధాన్యం ట్రాక్టర్

విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ



పొన్నూరు: స్థానిక వనితా నికేతన్ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఉపకార వేతనాలు అందచేశారు. రూ. 30వేలు ఉపకార వేతనాలు ఇంటర్ విద్యార్థులు 17మంది, డిగ్రీ విద్యార్థులు ఇద్దరికి అందజేశారు. మరొక విద్యార్థికి రూ. 20వేల విలువ చేసే ల్యాప్‌ట్యాప్ అందజేశారు. మూడు సంవత్సరాల వయసు గల చిన్నారికి గుండె ఆపరేషన్ నిమిత్తం నికేతన్ తరపున రూ. 20వేల ఆర్థిక సహాయంచేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు సరోజ, కార్యదర్శి వి.పద్మజ, కోశాధికారి రాజేశ్వరి, నూతన కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో శారద, ఉమ, పద్మావత, కవిత, రాధిక, వనితా నికేతన్ సభ్యులు పాల్గొన్నారు.

మంచాలలో తల్లిపాల వారోత్సవాలు



చేబ్రోలు: మంచాల గ్రామంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామసర్పంచి మండలనేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై ప్రసంగించారు. తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాల వారోత్సవాలపై గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రచారంచేయాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమ, సాయిలీల, శ్రీదేవి, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల స్వచ్ఛభారత్



చేబ్రోలు: స్వచ్ఛభారత్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా గురువారం చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ టీమ్ ప్రతినిధి షేక్ సుభానీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 15 తేదీ వరకు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నారాకోడూరు జడ్పీ హైస్కూల్, పొన్నూరు బస్టాండ్, తెనాలి ఓల్డేజ్ హోం, వేజండ్ల రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎస్.ఆర్.రాఘవ తదితరులు పాల్గొన్నారు.

'పాలిటెక్నిక్'పై రాజకీయాలు తగవు

పొన్నూరు టౌన్: పాలిటెక్నిక్ కళాశాల తరలింపుపై వైకాపా నాయకులు చేస్తున్న ఆరోపణలు తగదని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు స్థలం, నిధులు మంజూరు చేయకుండానే నాటి కాంగ్రెస్ పాలకులు పొన్నూరుకు కేటాయించారన్నారు. విద్యార్థుల ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే నరేంద్రకుమార్ శ్రీరామా మున్సిపల్ పాఠశాల తాత్కాలికంగా కళాశాలను ఏర్పాటు చేయించి నిర్వహిస్తున్నారని చెప్పారు. పొన్నూరు ప్రాంతంలో ప్రభుత్వస్థలాలు లేకపోవటం, భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో కళాశాలకు స్థలాన్ని కేటాయించటం కష్టసాధ్యమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కళాశాలలో సౌకర్యాలులేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పొన్నూరు నియోజకవర్గంలోని వెనిగండ్ల గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కళాశాలకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వైకాపా నాయకులు నియోజకవర్గాల పునరుద్ధరణ జరిగితే కళాశాల పొన్నూరుకు కాకుండా పోతుందని ఆరోపించటం సరికాదన్నారు. సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆరె వరప్రసాద్, అహ్మద్‌ఖాన్, ఎద్దు సోంబాబు, చెన్నుపాటి భాస్కర్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

అందరి భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధి

● ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు



సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు అన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రావెల మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అన్ని గ్రామాల్లోని దళితవాడల్లో రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. ప్రధాన రహదారులను కూడా బాగుచేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన స్పష్టంచేశారు. ప్రజలు కూడా సహాయ సహకారాలు అందించాలని, అందరి భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు.

ఈ సందర్భంగా గొట్టిపాడులో ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ వరకు 32 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. 1.3 కోట్లతో నిర్మించిన ఎస్సీ కాలనీ రహదారిని, రావిపాటివారిపాలెంలో రెండు కోట్ల ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను, ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన మండల వనరుల కేంద్రాన్ని ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభం

ప్రత్తిపాడు: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు ప్రారంభించారు. చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ కుడికాలువ కమిటీ చైర్మన్ గుంటుపల్లి వీరభుజంగరాయల్, ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు డక్కుమళ్ల భాగ్యారావు, గొట్టిపాడు సర్పంచ్ గుంటుపల్లి బాబురావు, ఎంపీటీసీ ఆలపాటి లావణ్య, మండల టీడీపీ అధ్యక్షుడు గింజుపల్లి శివరామప్రసాద్, యడ్ల బాలాజీ, నూతలపాటి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

ప్రత్తిపాడు: తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా వుంటాడని, తల్లి పాలే బిడ్డకు అమృతంలా పనిచేస్తుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాణి అన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా గురువారం గొట్టిపాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. బిడ్డకు వ్యాధినిరోధక శక్తిగా పనిచేస్తుందన్నారు. ర్యాలీలో సర్పంచ్ గుంటుపల్లి బాబురావు, కార్యదర్శి ఖాజా, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు

చుక్కల భూమిపై గ్రామసభ



గ్రామసభలో రికార్డులు పరిశీలిస్తున్న తహశీల్దార్ కె.మోహన్‌రావు

జిజిపాలెం (పెదనందిపాడు): గురజవోలుగుంటపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం గ్రామసభ నిర్వహించారు. 327 సర్వే నెంబర్‌లో 83 సెంట్లు చుక్కల భూమి ఉందని, దీనికి సంబంధించి ఎవరైనా కొనుగోలుదారులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దీనికి సంబంధించి ఎటువంటి అర్జీ అందలేదని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ పాల్, వీఆర్వో కాలేషావలి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

స్పియర్ సాఫ్ట్ సొల్యూషన్స్‌తో 'మలినేని' అవగాహన ఒప్పందం



అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న స్పియర్ సంస్థ ప్రతినిధి సత్యాతోపల్లి, డాక్టర్ మలినేని పెరుమాళ్లు

వట్టిచెరుకూరు: హైదరాబాద్‌కు చెందిన స్పియర్ సాఫ్ట్ సొల్యూషన్స్, మలినేని లక్ష్మయ్య, మలినేని పెరుమాళ్ల ఇంజనీరింగ్ విద్యాసంస్థల మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. గురువారం విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ మానవవనరుల విభాగ ప్రతినిధి సత్యాతోపల్లి, మలినేని విద్యాసంస్థల ఉపాధ్యక్షుడు మలినేని పెరుమాళ్లు పరస్పర అంగీకార పత్రంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా స్పియర్ సాఫ్ట్ ప్రతినిధి సత్యాతోపల్లి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో సాంకేతిక రంగంలో నైపుణ్య శిక్షణ, పారిశ్రామిక అవసరాలకు అనుగుణమైన ప్రయోగాత్మక జ్ఞాన సముపార్జనపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో ఆచరణాత్మకమైన ప్రణాళికలతో ముందుకుసాగాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి మలినేని విద్యాసంస్థలు సరైన వేదికగా పరిగణించి అవగాహన ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారు. కంపెనీ మానవ వనరుల అభివృద్ధి శాఖకు చెందిన నాగేంద్రకుమార్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. కళాశాల అకడమిక్ సలహా సంచాలకులు ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు, సీనియర్ ప్రొఫెసర్లు ఆలూరు సుబ్రహ్మణ్యం, వివిధ శాఖాధిపతులు, విద్యార్థులకు, అధ్యాపకులకు వివిధ అంశాలను వివరించారు. ఒప్పందంలోని వివిధ విధానాల రూపకల్పన, ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా సమీక్షించిన కళాశాల ఉపాధి కల్పనా విభాగ అధికారి హేమాచౌదరి, కార్యదర్శి సురేంద్రలను పలువురు అభినందించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

పెదనందిపాడు: యువజన సర్వీసుల శాఖ స్టెప్ స్వశక్తి గుంటూరు వారి ఆధ్వర్యంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే వారికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో షేక్ ఖాజావలీ తెలిపారు. 13/1/1998 - 27/6/2001 మధ్య జన్మించిన ఇంటర్మీడియట్ టెన్ ప్లస్ టు తత్సమాన స్టేట్ సెంట్రల్ బోర్డ్ నందు అన్ని సబ్జెక్టులలో 50శాతం మార్కులు సాధించి, డిప్లమో కలిగిన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వింగ్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్, ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిన్‌ఫోర్స్ బోయినపల్లి, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సెప్టెంబర్ 11న గ్రూప్ వై ఐఏఎఫ్ ట్రేడ్‌లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో పాల్గొనే అర్హతగల అభ్యర్థులు బ్రహ్మానందరెడ్డి స్టేడియం గుంటూరులో అన్ని ధ్రువీకరణ పత్రాలతో శనివారం ఉదయం 7 గంటల నుంచి సంప్రదించాలని, సెలక్ట్ అయినవారికి 30 రోజులు శిక్షణ, ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు 0863-2234176 నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

తల్లిపాలలోనే రోగనిరోధక శక్తి: ఎంపీపీ



ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ ముద్దన నగరాజకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది

వరగాని (పెదనందిపాడు): తల్లిపాలలోనే రోగ నిరోధక శక్తి ఉంటుందని ఎంపీపీ ముద్దన నగరాజకుమారి అన్నారు. వరగాని సెక్టార్ పరిధిలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు బాలింతలకు, చిన్నారులకు, గర్భిణీలకు సక్రమంగా అందచేయాలన్నారు. తల్లికి సుస్థిర రక్షణ కల్పించటం, ప్రోత్సాహం, సహకారం అందించాలన్నారు. పుట్టిన శిశువుకు గంటలోపు తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల వరకు తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, 7వ నెల నుంచి తల్లి పాలతో పాటు కొద్దిపాటి ఆహారాన్ని అందజేయాలన్నారు. అనంతరం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి పోపూరి పుణ్యకుమారి, డాక్టర్ నందకుమార్, సీడీపీవో రూస్విరాణి, సూపర్‌వైజర్లు పద్మజ, విజయరాణి, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెముళ్లమూడిలో మద్యం బాటిళ్ల స్వాధీనం

వట్టిచెరుకూరు: మండలంలోని చెముళ్లమూడిలో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు గురువారం అల్లాడి ఆనంద్ అనే వ్యక్తి ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా 10 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. మండలంలోని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎస్ఐ అశోక్ ఆటోలో మైక్ ద్వారా ప్రచారం చేయించారు.

మోకాళ్లపై నుంచుని ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

పెదనందిపాడు: స్థానిక పాతబస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ బిల్లుకు జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత చేయాలని కోరుతూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మోకాళ్లపై నుంచి వినూత్న రీతిలో నిరాహార దీక్ష చేపట్టారు. వర్గీకరణ సాధన కోసం మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఏ ఉద్యమానికైనా మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కె.వీరయ్య, కారసాల జాకబ్, ప్రసాద్, జయచంద్రరావు, నాగేశ్వరరావు, మేరయ్య, పాపారావు, బెనాడ్ తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నుంచుని నిరసన తెలుపుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కాల్వలో పల్టీకొట్టిన కంటెయినర్ పొక్లయిన్

ఆగివున్న కంటెయినర్‌ను ఢీకొన్న లారీ

● ముగ్గురికి గాయాలు

పెదనందిపాడు: చిలకలూరిపేట-పెదనందిపాడు రోడ్డులోని పర్చూరు మలుపు వద్ద పొక్లయిన్‌తో ఆగివున్న కంటెయినర్‌ను గురువారం వెనుకనుంచి లారీ ఢీకొనటంతో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం మేదరమెట్ల నుంచి పెదనందిపాడు బ్రిడ్జి పనులకు కంటెయినర్‌పై పొక్లెయిన్‌తో వచ్చి చిలకలూరిపేట పర్చూరు మలుపు వద్ద ఆపి డ్రైవర్ నిద్రపోతున్నాడు. చిలకలూరిపేట నుంచి పెదనందిపాడు వస్తున్న లారీ దానిని ఢీకొనటంతో పక్కనున్న సైడ్ కాల్వలో పొక్లయిన్, కంటెయినర్ తిరగబడ్డాయి. నిద్రిస్తున్న డ్రైవర్‌కు స్వల్పగాయాలు, మరో ముగ్గురు సందీప్, మనోజ్, అశోక్‌లకు తీవ్రగాయాల్యాయి. వీరిని 108వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

భట్టిప్రోలు: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వచ్చిన నగదు చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తన నివాసంలో గురువారం అందజేశారు. మండలంలోని ఓలేరు గ్రామానికి చెందిన రావి ధనలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స నిమిత్తం ఆపరేషన్‌కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోగా, సీఎం రిలీఫ్ ఫండ్‌ను రూ.85 వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కును మంత్రి ఆనందబాబు అందించారు. ఆపరేషన్ నిమిత్తం నగదు వచ్చేందుకు కృషిచేసిన మంత్రికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో కుంటుపడిన పాలన

కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి మోపిదేవి శ్రీనివాసరావు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మోపిదేవి శ్రీనివాసరావు

రేపల్లె: రాష్ట్రంలో పాలన కుంటుపడిందని, ఎస్సీ, ఎస్టీలపై రోజురోజుకి అగ్రవర్ణాలు దాడులు పెరిగిపోయాయని, పట్టించుకోవాల్సిన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని కాంగ్రెస్ పార్టీ రేపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి మోపిదేవి శ్రీనివాసరావు అన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అబద్ధ హామీలతో ప్రజలను నట్టేటా ముంచారన్నారు. ఖరీఫ్ సీజన్ దగ్గరపడటంతో రైతులు చెప్పులరిగేలా బ్యాంకులచుట్టూ తిరుగుతున్నారే తప్ప ప్రయోజనం లేదన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉపయోగపడే పథకాలు ఒక్కటి లేవన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారే తప్ప ఒక్క అడుగు కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల ప్రధానమంత్రి సొంత రాష్ట్రంలో భార్యాభర్తలను వివస్త్రలను చేసి ఊరేగించి నానా ఇబ్బందులకు గురిచేశారన్నారు. కేంద్రప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుంచి దళితులపై దాడులు చేస్తున్నారని, ఇటీవల రాష్ట్రంలో డోకుపర్రు, ప్రకాశం జిల్లా పర్చూరులలో దాడులు జరిగాయన్నారు. అధికారులకు రక్షణ కరువైందని, ప్రభుత్వం పాలనా విధానం పూర్తిగా గాడితప్పిందన్నారు. ప్రజలు వెనుకబడిన తరగతులపై జరిగిన దాడులకు పాల్పడినవారిని వెంటనే అరెస్టుచేసి శిక్షించాలని కోరారు.

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బడుగు ఝకోవ్, మండల పార్టీ అధ్యక్షుడు దామెర్ల రాజారావు, షేక్ జమీర్, డొక్కు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి కమలాకర్


ధర్నాలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి పి.కమలాకర్

రేపల్లె: స్థానిక ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంప్లాయీస్ యూనియన్ సెక్రటరీ పి.కమలాకరరావు అన్నారు. గురువారం భోజన విరామ సమయంలో గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారం కేంద్రం వద్ద కాంట్రాక్టు సిబ్బందిని నియమించాలని, బస్సుల కండిషన్‌ను మెరుగుపర్చాలని కోరారు. డ్రైవర్లు, కండక్టర్లు రూట్ చార్టులు వేసే సందర్భంలో రోజుకో సమస్య వస్తోందని పేర్కొన్నారు. పాతపద్ధతి ప్రకారమే చార్టును అమలు చేయాలని తెలిపారు. గ్యారేజిలో ఏఎంఎఫ్ పక్షపాత వైఖరిని మానుకోవాలని డిమాండు చేశారు.

కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్, గ్యారేజి సెక్రటరీ వీవీ నారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి, ఎన్‌వీ రావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యాబోధన

ఎంఈవో బండారు నారాయణ



భట్టిప్రోలు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూంల ద్వారా విద్యా బోధనకు కృషి చేస్తున్నట్లు ఎంఈవో బండారు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వెల్లటూరు, ఐలవరం, పల్లెకోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతులు జరుతున్నాయన్నారు. కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యా బోధనను అందించేందుకు డిజిటల్ క్లాస్ రూంలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. డిజిటల్ క్లాస్ రూంలు ఏర్పాటుకు ఎన్‌ఆర్‌ఐలు, పూర్వ విద్యార్థులు, దాతల సహకారం కోరుతున్నామని త్వరలోనే మండలంలోని 53 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. దాతలు, ప్రభుత్వ సహకారంతో 8 ఉన్నత పాఠశాలలకు గాను 3 ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూంలు అందుబాటులోకి రావడం జరిగిందని నారాయణ వివరించారు.

భట్టిప్రోలు తహసీల్దారుగా ప్రసాదు బాధ్యతల స్వీకారం


కేఎల్ ప్రసాద్

భట్టిప్రోలు: మండల తహసీల్దారుగా కేఎల్ ప్రసాదు గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం నుంచి బదిలీపై భట్టిప్రోలు విచ్చేశారు. గతంలో ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన డీవీ సుబ్బారావు పదవీ విరమణ కావడంతో అప్పట్నించి డిప్యూటీ తహసీల్దారు ఎం.సుజన్‌కుమార్ ఇన్‌చార్జి తహసీల్దారు విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన కేఎల్ ప్రసాదు మాట్లాడుతూ రెవెన్యూ, సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అందరికీ అందుబాటులో ఉండి బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వోలు తహసీల్దారుకు పుష్పగుచ్ఛాలు అందించారు.

నాణ్యమైన దిగబడులు సాధించటమే లక్ష్యం

వ్యవసాయ శాఖ రేపల్లె ఏడీఏ


మాట్లాడుతున్న రేపల్లె ఏడీఏ వెంకటేశ్వరరావు

భట్టిప్రోలు: వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు సాధించటమే లక్ష్యంగా పనిచేస్తుందని వ్యవసాయ శాఖ రేపల్లె ఏడీఏ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన భట్టిప్రోలు మండల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని అయిదు మండలాల రైతులకు ఆత్మా ఆధ్వర్యంలో పొలం పిలుస్తోందిలో భాగంగా ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వలకు నీరు రావడం, ప్రకృతి అనుకూలించడంతో ఒకే అదునులో వెద పద్ధతిలో నాట్లు వేసే పనిలో రైతులు నిమగ్నమయ్యారన్నారు. కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించి, యాజమాన్య పద్ధతులను అవలంభించాలని సూచించారు. వందశాతం రాయితీతో జింకు, జిప్సంను అందిస్తున్నందున భూసార పరీక్షలు ఆధారంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు, యాంత్రీకరణ వ్యవసాయంపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో ఎంపీపీ వాకా సుధ, జడ్పీటీసీ బండారు కుమారి ఏవోలు విజయరాజు, ఆదాంబాబు, వేణుగోపాల్, బుష్, అంజిరెడ్డి, ఆత్మా బీటీఎం నాగరాజు, ఏఈవోలు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి పి.కమలాకర్

అన్ని పాఠశాలల్లో తెలుగు మీడియంను కొనసాగించాలి

ఉపాధ్యాయ సంఘ నాయకుడు సాంబశివరావు

రేపల్లె: పాఠశాలల్లో ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానం మేరకు అన్ని పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కూడా కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘ నాయకుడు ఆవుల సాంబశివరావు అన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలలో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పండిట్ పీఈటీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రస్తుతం ఉన్న ఖాళీలను పదోన్నతులతో భర్తీచేసి మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసును ఏకీకృత పరిధిలోకి తేవాలన్నారు. జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ వార్డును ప్రాతిపాదికగా బదిలీలు చేపట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులకు జీవో నంబరు 40 ప్రకారం అన్ని అధికారాలు ఇవ్వాలని కోరారు. ఆన్‌లైన్‌లో అంతర్ జిల్లాల బదిలీలు కల్పించాలని, పాఠశాలలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. ఉపాధ్యాయుల పనిభారం వారానికి 30 పిరియడ్‌లకు మించకుండా చూడాలని కోరారు.

కార్యక్రమంలో ఎస్టీయూ రేపల్లె అధ్యక్షుడు పి.శివరామకృష్ణ, జనరల్ సెక్రటరీ జి.మనోహర్‌బాబు, యూటీఎఫ్ పట్టణ అధ్యక్షుడు ఎం.రామకోటేశ్వరరావు, సెక్రటరీ సీహెచ్ రాము, ఉపాధ్యాయులు జి.నాంచారయ్య, మోక్షానందం, సాయిప్రసాదు, రవికుమార్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

చెరుకుపల్లి: చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని కావూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెడ్‌నర్సు సునీత అన్నారు. తట్టు, రూబేల్లా వ్యాధుల నివారణకు ప్రభుత్వం అందిస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్‌ను గురువారం లిటిల్ హార్ట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అందించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని చిన్నారులకు వ్యాక్సిన్ వేశామని చెప్పారు. సునీత మాట్లాడుతూ రెండు వ్యాధుల నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ దోహదపడుతుందని, తొమ్మిది నెలలనుంచి 15 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఈ వ్యాక్సిన్ అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త వి.లెనీవా, ఏఎన్‌ఎం లావణ్య, రాజ్యలక్ష్మి, న్యూట్రిషన్ శారద తదితరులు పాల్గొన్నారు.

సకల శాస్త్రాల అభివృద్ధికి మూలం గణితమే

ఏఎన్‌యూ గణితాచార్యులు ప్రొఫెసర్ సాంబశివరావు


ప్రొఫెసర్ సాంబశివరావును సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ దాసు, హనుమంతరావు

నగరం: సకల శాస్త్రాలు గణితాన్ని ఆశ్రయించి అభివృద్ధి చెందుతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ గణితాచార్యులు ప్రొఫెసర్ వి.సాంబశివరావు అన్నారు. స్థానిక శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో గురువారం యూజీసీ ప్రయోజిత గణిత శాస్త్రంలో ఆధునిక పోకడలు అంశంపై నిర్వహించిన జాతీయ సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ఆధునిక శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, కంప్యూటర్స్ సైన్సు, ఇంజినీరింగ్ తదితర సకల విషయాల పురోగతి గణితశాస్త్ర అనువర్తనాల మీద ఆధారపడి ఉందన్నారు. తెనాలి వీఎస్ఆర్ కళాశాల గణితశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎ.ఆంజనేయులు మాట్లాడుతూ గణితాన్ని అభ్యసించడం ద్వారా వ్యక్తిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.

కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సాతులూరు దాసు, గణితశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ గోగినేని హనుమంతరావు, షేక్ ఆశా, యూఎస్ ప్రసాదు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు. సెమినార్ అనంతరం కళాశాల ప్రిన్సిపల్ దాసు, హనుమంతరావు పూలమాలలు, దుశ్శాలువాలతో అతిథులను ఘనంగా సత్కరించారు.

చుక్కల భూముల వివరాలు తెలపాలి

ధూళిపాళ్ళ(సత్తెనపల్లిరూరల్): చుక్కల భూములు కలిగి ఉన్న రైతులు తగు ఆధారాలతో కూడిన పత్రాలను జతచేసి తమకు అర్జీ రూపంలో అందించాలని ఆర్ఐ నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ధూళిపాళ్ళలో గురువారం చుక్కల భూముల వివరాల నమోదుకు సంబంధించి గ్రామసభ జరిగింది. సభలో ఆర్ఐ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలన కోసం ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. గ్రామసభలో 24 ఎకరాల 80 సెంట్ల భూమికి సంబంధించి రైతుల వద్ద నుంచి 22 అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. సభలో వీఆర్వో మస్తాన్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

యోగాతో ఆరోగ్యానికి మేలు



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ షకీలా శ్రీధర్

సత్తెనపల్లి: యోగాతో ఆరోగ్యానికి మేలు జరుగుతుందని డాక్టర్ షకీలా శ్రీధర్ అన్నారు. పట్టణంలోని సత్యధ్యాన మందిరంలో యోగా గురువు రాజ్యలక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి యోగాపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో షకీలా శ్రీధర్ మాట్లాడుతూ ప్రతిరోజూ యోగాకు కొంత సమయం కేటాయించాలన్నారు. డాక్టర్ గీతా హసంతి యోగా ప్రాధాన్యతను వివరించారు. డాక్టర్ రాజమోహనరెడ్డి మాట్లాడుతూ యోగాతో ఆర్థోపెడిక్ సమస్యలను అధిగమించవచ్చన్నారు. యోగా గురువు రాజ్యలక్ష్మీ దంపతులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంబాల వెంకటేశ్వరరావు, ఎం అంతయ్య, రంగారావు, పూర్ణచంద్రరావు, శివారెడ్డి, మూర్తి, రోజారాణి, పొట్టి మహేశ్వరి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల బహూకరణ

గండ్లూరు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని గండ్లూరులోని అంగన్‌వాడీ కేంద్రానికి ప్రాథమిక పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న నాగరమణి గురువారం రెండు కుర్చీలు బహూకరించారు. గ్రామ పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన వంటపాత్రలను అంగన్‌వాడీ కార్యకర్తకు ఈవోపీఆర్‌డీ వెంగళరావు అందజేశారు. ముందుగా గ్రామంలో ఉపాధిహామీ పథకం గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొట్టిముక్కల వెంకయమ్మ, గొట్టిముక్కల భూపతి, పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఏపీవో కోటేశ్వరరావు, ఉపాధ్యాయుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ గృహాల పరిశీలన

ముప్పాళ్ళ: మండలంలోని తొండపి, రుద్రవరం గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఎన్‌టీఆర్ గృహాలను హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని అన్నారు. బిల్లులు రావటం ఆలస్యమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు.

భవిష్యలో స్నేహితుల దినోత్సవం



ఫకీరారెడ్డి, కృష్ణలను సన్మానిస్తున్న శ్రీధర్ తదితరులు

సత్తెనపల్లి: స్థానిక భవిష్య పాఠశాలలో గురువారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకుంటామని పాఠశాల డైరెక్టర్ ఐ శ్రీధర్ వివరించారు. స్నేహం యొక్క ప్రాధాన్యం గురించి తెలిపారు. తల్లి, తండ్రి, గురువు, దైవం తర్వాత స్నేహానికి కూడా ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. 25 సంవత్సరాలుగా స్నేహితులుగా కొనసాగుతున్న ఉపాధ్యాయులు ఫకీరారెడ్డి, జి కృష్ణలను శ్రీధర్ పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాకళ్యాణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో లక్కరాజుగార్లపాడు పాఠశాల

తరగతి గదుల్లో బిక్కుబిక్కుమంటున్న విద్యార్థులు .. పట్టించుకోని అధికారులు

లక్కరాజుగార్లపాడు(సత్తెనపల్లిరూరల్): మండలంలోని లక్కరాజుగార్లపాడు ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. పాఠశాలలో 1 నుంచి 5 తరగతుల విద్యార్థులు 152 మంది ఉన్నారు. వీరందరూ పేద బడుగు, బలహీన వర్గాలవారే. విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నా వసతులు మాత్రం సున్నా. పిల్లలకు సరిపడా గదులు ఉన్నప్పటికీ రెండు భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇందులో 1984లో నిర్మించిన భవనం ఒకటి కాగా, 2007వ సంవత్సరంలో నిర్మించిన మూడు గదుల కలిగిన భవనం ఒకటి. భవనం శ్లాబ్ పెచ్చులూడటంతో ఇనుపచువ్వలు బయటపడ్డాయి. చిన్నపాటి వర్షం కురిసినా శ్లాబ్‌లో నుంచి వర్షపునీరు కారుతూ గదుల్లోకి చేరుతోంది. వర్షాకాలంలో తరగతులు నిర్వహించటం కష్టమే. గతంలో శ్లాబ్ పెచ్చులూడి విద్యార్థులపై పడటంతో గాయాలైన సంఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రత్యామ్నాయంగా గదులు లేకపోవటంతో శిథిలావస్థకు చేరిన భవనంలోనే 3,5 తరగతులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు. ఒక పక్క ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని చెబుతున్న పాలకులు, అధికారులకు 152 మంది విద్యార్థులున్న ఈ శిథిల పాఠశాల కనిపించటం లేదా.. అని ఎస్సీ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.



పెచ్చులూడుతున్న భవనంలో చదువుకుంటున్న చిన్నారులు

పాఠశాల ఆవరణే రహదారి..


పాఠశాలకు ప్రహరీగోడ లేదు. ఎస్సీ కాలనీకి వెళ్ళే రహదారి కూడా లేకపోవంతో కాలనీ వాసులకు పాఠశాల ఆవరణే రహదారిగా మారింది. ప్రజలు మాత్రమే రాకపోకలు సాగిస్తే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. నిత్యం పాఠశాల ఆవరణలో నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు, ఎద్దులబండ్లు, పశువులు రాకపోకలు సాగిస్తుంటాయి. మధ్యాహ్నం భోజన సమయంలో, సాయంత్రం ఆటల సమయంలో వాహనాలు, పశువుల నుంచి విద్యార్థులకు రక్షణగా ఉపాధ్యాయులు నిలుస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.



ప్రాణనష్టం జరిగితేనే స్పందిస్తారా?
-జొన్నలగడ్డ మరియమ్మ, ఎస్సీ కాలనీ

శిథిల భవనంతో ప్రమాదం పొంచి ఉన్నా, గతంలో శ్లాబ్ పెచ్చులూడి పిల్లల మీద పడి గాయాలపాలైనా అధికారులు స్పందిచకపోవటం దారుణం. ప్రాణనష్టం జరిగితేగాని స్పందిస్తారా? వెంటనే చర్యలు చేపట్టాలి.

కొత్త భవనాన్ని నిర్మించాలి
-పచ్చల పిచ్చయ్య, ఎస్సీ కాలనీ



పాఠశాల దుస్థితిపై పాలకులు స్పందించాలి. పాత భవనాన్ని పూర్తిగా తొలగించి కొత్తభవనం మంజూరు చేయించాలి. విద్యార్థుల, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల భయాన్ని తొలగించాలి. లేకపోతే విద్యార్థుల సంఖ్య పూర్తిగా తగ్గే అవకాశం ఉంది.

మనసంతా పిల్లల మీదే
-జొన్నలగడ్డ సుధాకర్, ఎస్సీ కాలనీ



ఇంట్లో ఉన్నా, పనికి వెళ్ళినా మనసంతా పిల్లలమీదే ఉంటుంది. బడికెళ్ళిన పిల్లలు క్షేమంగా ఇంటికి రావాలని ప్రతీ క్షణం కోరుకుంటాం. ప్రైవేట్ స్కూళ్ళలో చదివించే ఆర్థిక స్థోమత లేకే ప్రమాదమని తెలిసినా తన పిల్లలను ఇక్కడే చదివిస్తున్నా.

పాఠశాల పరిస్థితిపై నివేదిక ఇచ్చాం
- చినపిచ్చయ్య, ప్రధానోపాధ్యాయుడు



పాటశాల పరిస్థితిపై గతంలోనూ, ప్రస్తుత మండల విద్యాశాఖాదికారికి నివేదిక ఇచ్చాం. నివేధికను ఉన్నతాధికారులకు పంపినట్లు ఎంఈవో చెప్పారు. త్వరగా నూతన భవనాన్ని మంజూరు చేయిస్తే విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఉంటుంది.

చైనా వస్తువులను నిషేధించాలని ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ ప్రతినిధులు

సత్తెనపల్లి : చైనా వస్తువులను నిషేధించాలని కోరుతూ ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కొత్తపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. చైనా వస్తువులు వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు నలబోతు వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, చలువాది చినసత్యన్నారాయణ, తొమ్మండ్రు సత్యన్నారాయణ, కె కొండలు పాల్గొన్నారు.

వాహన నిబంధనలు

పాటించకుంటే కటకటాలే : సీఐ



సత్తెనపల్లి: వాహనదారులు క్షేమంగా తిరిగి ఇంటికి చేరాలనేదే తమ ధ్యేయమని రూరల్ సీఐ కోటేశ్వరరావు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ వాహనదారులంతా తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. దీనిపై ప్రజల్లో ఇప్పటికే అవగాహన కల్పించామన్నారు. వాహనదారులు డ్రైవింగ్ సమయంలో నిబంధనలు పాటించకుంటే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సరైన రీతిలో వాహనాలు నడపకపోవటం, అవగాహన లేకపోవటం కారణంగానే ప్రమాదాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపటం వలన కూడా ఎక్కువగా ప్రమాదాలు జరుగతున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడేవారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారిపై కేసు నమోదుతో పాటు వారికి వాహనం ఇచ్చిన యజమానిపై కూడా కేసు నమోదు చేస్తామన్నారు.



ఇంటర్ విద్యార్థులకు అందని పాఠ్య పుస్తకాలు

సత్తెనపల్లి: ఇంటర్ తరగతులు ప్రారంభమై రెండు నెలలు గడిచింది. ఇప్పటివరకు ఒక్క పాఠ్యపుస్తకం కూడా సరఫరా కాలేదు. గత ఏడాది విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాలను తీసుకొని మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇస్తున్నారు. అదీ అందరికి పూర్తి స్థాయిలో అందలేదు. సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్రోసూరు మోడల్ స్కూల్లో చదివే ఇంటర్ విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు అందలేదు. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు మాత్రం అదిగో ఇదిగో అంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉచిత పాఠ్య పుస్తకాలు ముద్రణకు నోచుకోలేదు. వచ్చే ఏడాది ప్రథమ సంవత్సరం పాఠ్యాంశాలు మారనున్నాయని అధ్యాపకులు చెబుతున్నారు. దీంతో ఈసారి ముద్రణపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి



అమరావతి పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న పీపీ యూనిట్ సిబ్బంది

సత్తెనపల్లిరూరల్: ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడవచ్చని ఫణిదం పీహెచ్‌సీ వైద్యులు ప్రసాద్‌నాయక్ అన్నారు. మండలంలోని భీమవరం, గండ్లూరు, పాకాలపాడు, లక్కరాజుగార్లపాడు, ఫణిదం గ్రామాల్లో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. ఫణిదం జిల్లా పరిషత్ హైస్కూల్, గండ్లూరులోని డాక్టర్ జెమ్స్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఫణిదం పీహెచ్‌సీ సిబ్బంది ఆయా పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు వ్యాక్సిన్ వేశారు. 2171 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేయటం లక్ష్యంకాగా 1981 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ ప్రసాద్‌నాయక్ చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. తట్టు, రూబెల్లా వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పీపీ యూనిట్ సిబ్బంది పట్టణంలోని అమరావతి పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. నర్సరీ నుంచి 8వ తరగతి చదువుతున్న పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు గల బాలబాలికందరికి తల్లిదండ్రులు టీకాలు వేయించాలని ఆరోగ్య సిబ్బంది కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫణిదం హైస్కూల్‌లో బాలికకు వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్‌ఎం

మాదలలో..

ముప్పాళ్ళ: మండలంలోని మాదల గ్రామంలో 1,085 మందికి గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ శ్రీ జ్యోతి తెలిపారు. గ్రామంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 1200 మంది పిల్లలు చదువుతున్నారని, 1085 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. 15 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలందరికి వ్యాక్సిన్ వేయించాలని, వ్యాక్సిన్ వేయించటం వల్ల తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు దరిచేరవని అన్నారు. ఇరుకుపాలెంలో వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, ఎంపీహెచ్‌వో రమణరావు, హెల్త్ సూపర్‌వైజర్లు గోపాల్‌రెడ్డి, పీటర్‌డానియేల్, ఏఎన్‌ఎంలు, ఆషావర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ రామస్వామి జన్మదిన వేడుకలు





మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న చైర్మన్ రామస్వామి, పరివర్తన పాఠశాలలో అన్నదానం చేస్తున్న దృశ్యం

సత్తెనపల్లి: స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం రామస్వామి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్‌ను కట్ చేశారు. వేణుగోపాలస్వామి దేవస్థానంలో కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. 5వ వార్డు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వార్డు కౌన్సిలర్ అట్లూరి ధనలక్ష్మి కోటేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు ప్రత్తిపాటి హరేకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రామస్వామి పాల్గొని కేక్ కట్‌చేశారు. ఆదరణ వృద్ధాశ్రమంలో, పరివర్తన పాఠశాలల్లో పార్టీ నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా వైద్యశాలలో రోగులకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, మేనేజర్ శివప్రసాద్, టీడీపీ నాయకులు సయ్యద్ పెదకరిముల్లా, కంభాల వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, వక్కంటి అజయ్, బత్తుల చంద్రశేఖర్, డీలర్ సుబాని, అడుసుమల్లి కోటేశ్వరరావు, రాతంశెట్టి మహాలక్ష్మీ, దేవతి శివప్రసాద్, రెడ్డి శ్రీనివాస్, వై శ్రీనివాస్, జవ్వాజి రామ్మోహన్‌రావు, ఆరేపల్లి ఏడుకొండలు, శెట్టి ఆనంద్, పచ్చా సుధీర్, బేళ్ళ చిన్న శ్రీనివాస్‌యాదవ్, ఆర్వీ అప్పారావు, జిలాని, ఆదాంసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు యువత పట్టణ అధికార ప్రతినిధి శెట్టి ఆనంద్ ఆధ్వర్యంలో 22వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రామస్వామి జన్మదిన వేడుకలను నిర్వహించారు. రామస్వామి కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు, శెట్టి స్వామి, కౌన్సిలర్లు తోట అంబికా, పోట్ల స్రవంతి ఆంజనేయులు, ఫాతిమా అబ్దుల్లా, గుజ్జర్లపూడి మీనాసతీష్, నందం ఈశ్వరమ్మ కబ్బయ్య, కౌతరపు సావిత్రి శ్రీనివాసరావు, గంటా వెంకయ్య, గడ్డం వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ దంపతులపై కేసు కొట్టివేత

సత్తెనపల్లి: మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు ఆయన భార్యపై పెట్టిన ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసును కొట్టివేస్తూ గుంటూరు నాలుగో అదనపు జిల్లా జడ్జి గురువారం తీర్పునిచ్చారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆతుకూరి నాగేశ్వరరావు ఆయన భార్య ఉషారాణిపై 2015 డిసెంబర్ 31న మాధవి వైన్స్ వద్ద జరిగిన గొడవ నేపథ్యంలో వైన్స్‌లో పనిచేస్తున్న క్యాషియర్ వి ప్రసన్నబాబు చేసిన ఫిర్యాదుమేరకు అప్పట్లో పోలీసులు ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కింద కేసు నమోదు చేశారు. కోర్టులో నేరారోపణ రుజువు కాకపోవటంతో జడ్జి సత్యశ్రీ కేసు కొట్టివేస్తూ తీర్పునిచ్చారు.

దర్జీగా మారిన ఎమ్మెల్యే



నారాయణపురం (దాచేపల్లి) : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దర్జీగా మారారు. టైలరింగ్ మిషన్‌పై కూర్చుని దుస్తులను కుట్టారు. గురువారం నారాయణ పురంలోని యమ్స్ టైలర్ షాపుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన దర్జీగా మారి దుస్తులు కుట్టారు. కార్యక్రమంలో టైలర్ మందికుంట రామకృష్ణా, కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పంటలకు ప్రాణం పోస్తున్న నీటికుంటలు



బొల్లవరం అడ్డరోడ్డు వద్ద తీసిన నీటికుంట

ముప్పాళ్ళ: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వేసిన నీటికుంటలు రైతుల పంటలకు జీవం పోస్తున్నాయి. మండలంలో గత ఏడాది 196 నీటికుంటలను తవ్వగా, ఈ ఏడాది 25 నీటి కుంటలను తవ్వారు. భూగర్భజలాన్ని పెంచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రైతులకు రూపాయి ఖర్చు లేకుండా నీటికుంటలు తీయిస్తున్నారు. రైతు తనకున్న పొలాన్ని బట్టి నీటి కుంటలను 5 నుంచి 10 సెంట్ల విస్తీర్ణంలో కూడా తీయించుకోవచ్చు. నీటి కుంటలు వర్షాలు వచ్చినప్పుడు భూగర్భజల మట్టం పెంచేందుకు ఉపయోగపడతాయని, దీంతోపాటు రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు కుంటలు ఉన్న నీటిని వినియోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. మండలంలో 4,900 హెక్టార్లలో పత్తిని సాగు చేస్తున్నారు. వర్షాధారంగానే ఎక్కువమంది రైతులు పత్తిని సాగు చేస్తున్నారు. 47 హెక్టార్లలో మొక్కజొన్న, 226 హెక్టార్లలో మినుము, 41 హెక్టార్లలో పెసర, 189 హెక్టార్లలో నువ్వులు, 248 హెక్టార్లలో పసుపు, 33 హెక్టార్లలో కంది, 30 హెక్టార్లలో మిర్చి, 51 హెక్టార్లలో జూట్ పంటలను సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో నీటికుంటలతో రైతులు పంటలను కాపాడుకునే అవకాశం ఉంది.



నీటికుంట ఆధారంగా సాగు చేస్తున్న పత్తి పైరు

మతుకుమల్లి అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

మతుకుమల్లి(శావల్యాపురం): మండలంలోని మతుకుమల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం మండల అధికారులు తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం ఇస్తున్న పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని నిర్వాహకురాలు దేవికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంగ్రు హనుమంతరావు, ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాధాకృష్ణ, టీపీ హనుమంతరావు తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

● సీపీఐ మండల కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు


కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మనం దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

వినుకొండ: ప్రభుత్వం గ్యాస్ ధర పెంపుపై తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీపీఐ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక శివయ్యస్థూపం సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ అధికారంలోకి రాగానే విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కు తెప్పించి సామాన్య జన్‌ధన్ ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని ఇచ్చిన మాట బూటకమన్నారు. పాత నోట్లు రద్దు చేసి కొత్తనోట్లను ప్రవేశపెట్టిన ప్రభుత్వం నగదు కోసం వందల మంది ప్రజలు క్యూలైన్‌లో నిలబడి ప్రాణాలు విడిచినా పట్టించుకోలేదన్నారు. జీఎస్టీ బిల్లును అమలులోనికి తీసుకొని వచ్చి సామాన్యులు, చిన్నాచితక వ్యాపారస్తులను నయవంచనకు గురిచేసిందన్నారు. గ్యాస్ ధరపై పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు షేక్ సిలార్, సుబ్బరాయుడు, బాలాజీసింగ్, జి.వెంకటేశ్వర్లు, చిరంజీవి, షేక్ మస్తాన్, అక్బర్, బుజ్జి, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు


ప్రత్యేక అలంకరణలో అలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి

వినుకొండ: స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసి ఉన్న అలివేలుమంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు రెండోరోజు గురువారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి కల్యాణాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి ధ్వజారోహణ నిర్వహించి హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నవగ్రహారాధన పూజలు చేశారు. గరుత్మంతుని వాహనంపై మాడా వీధుల్లో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం హనుమత్‌సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, ద్రోణాదుల వెంకటప్పారావు, రామకోటేశ్వరరావు, కృష్ణప్రసాద్, ఆలయ పూజారులు నరసింహాచారి, కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.


భక్తులకు అన్నదానాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా సౌకర్యాలు

ఒక్కొక్క ఉన్నత పాఠశాలకు రూ.3 లక్షల కేటాయింపు

కబడ్డీ, ఖోఖో వాలీబాల్ కోర్టుల ఏర్పాటు ● క్రీడా ప్రతిభకు మరింత పదును

బొల్లాపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా వసతులు సమకూరనున్నాయి. విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించనున్నారు. నియోజకవర్గంలో 17 ఉన్నత పాఠశాలలకు ఒక్కోదానికి రూ 3.లక్షలు కేటాయించడం జరిగింది. సరైన మైదానాలు లేక పోవడం, ఉన్నచోట వసతులు లేక విద్యార్థులు క్రమేణా క్రీడలకు దూరం అవుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం క్రీడా వసతుల కోసం అవసరమైన చర్యలు చేపట్టింది. ఎన్నార్జైసీసీ నిధులు వినియోగించుకొని ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రతి హైస్కూల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో కోర్టు ఇతర ఆటల పోటీలకు అవసరమైన వసతులు కల్పించాలనే లక్ష్యంగా క్రీడా అధికారులు నిర్ణయించారు. ఆయా హైస్కూళ్ల పరిధిలోని జాబ్‌కార్డు కలిగిన కూలీలు ఈ పనిలో పాల్గొంటారు. మొత్తం రూ.50 లక్షలు కేటాయించి క్రీడా వసతుల పనులు ప్రారంభించారు.



క్రీడావసతులు ఏర్పాటు..

క్రీడా వసతులను అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నారు. బొల్లాపల్లి, వెల్లటూరు ఉన్నత పాఠశాలల్లో ఆటల పోటీలకు ఇబ్బందులు తీరనున్నాయి. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను ప్రోత్సహించే దిశగా సౌకర్యాలు సమకూరనున్నాయి.

– ఏపీడీ సురేంద్ర

క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది..



విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది. పాఠశాలలకు క్రీడామైదానాలు, ఇతర వసతులు అవసరం. క్రీడల వల్ల మంచి ఆరోగ్యంతోపాటు చురుకుదనం ఉంటుంది. ప్లేఫీల్డ్స్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం మంచి పరిణామం.

– టి శ్రీనివాసరావు, బొల్లాపల్లి, హెచ్‌ఎం

విద్యార్థులకు పెరగనున్న ఆసక్తి



ప్రభుత్వం ప్రతి హైస్కూలుకు ప్లేఫీల్డ్స్ ద్వారా ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి కలుగుతుంది. క్రీడా సాధనకు ఉపయోగపడతాయి. విద్యార్థులు మంచి క్రీడాకారులుగా తయారవుతారు.

– హెచ్‌ఎం జీబీ చంద్రశేఖర్, వెల్లటూరు

కళాశాల పరిసరాల్లో మద్యం దుకాణం వద్దు

విద్యార్థుల నిరసన


రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న కళాశాల విద్యార్థులు

వినుకొండ: కళాశాల పరిసరాల్లో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే ఉద్యమిస్తామని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు హెచ్చరించారు. స్థానిక నూజెండ్ల రోడ్డులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసరాల నందు మద్యం దుకాణం ఏర్పాటుకు నిరసనగా గురువారం కళాశాల విద్యార్థులు, స్థానికులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ప్రాంగణంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ద్వారా విద్యాకార్యక్రమాలకు విఘాతం కలుగుతుందని, అంతేకాకుండా కళాశాలలో విద్యార్థుల చేరికకు ఇటువంటి కార్యక్రమాలు ఆటంకంగా ఉంటుందన్నారు. బాబూజగ్జీవన్‌రామ్ కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీ పరిసర ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం ద్వారా కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి యువత నడుం బిగించాలి: మక్కెన

ఈపూరు: గ్రామాభివృద్ధికి యువత నడుంబిగించాలని డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో కాపు నేత గోలి వెంకటేశ్వర్లు విగ్రహాన్ని బుధశారం రాత్రి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడేవాడని, ఆయన ఆశయ స్ఫూర్తితో యువత సమాజసేవ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యు.వెంకట్రావు, బొల్లా రమేష్, మోహన్‌రెడ్డి, అగ్నిగుండాల సర్పంచ్ అంజయ్య, కె.ఆంజనేయులు, సుంకర శ్రీనివాసరావు, సుంకర కొండలు, ములకా రామతులసిరెడ్డి, ఎలిశెట్టి నరసింహారావు, పులగం శ్రీనివాసరావు, అహ్మద్‌సనా తదితరులు పాల్గొన్నారు.


గోలి వెంకటేశ్వర్లు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మక్కెన

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

వనికుంట(ఈపూరు): మండలంలోని వనికుంట గ్రామంలో సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు గురువారం బోనస్ పంపిణీ చేశారు. లీటరుకు రూ.3.50పైసలు చొప్పున రూ.4.40లక్షలను 25మందికి అందించినట్లు పాల శీతలీకరణ మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం ప్రెసిడెంట్ వెంకటేశ్వరరాజు, అల్లూరి శ్రీనివాసరాజు, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.


పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను పంపిణీ చేస్తున్న డెయిరీ మేనేజర్ యోగేశ్వరరావు

తల్లిపాలు అమృతం లాంటివి : ఎంపీడీవో రాధాకృష్ణ

శావల్యాపురం : తల్లిపాలు అమృతం లాంటివని ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాధాకృష్ణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, తప్పనిసరిగా తాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో అనసూయ, అంగన్‌వాడి సూపర్‌వైజర్ సమీమ్‌సుల్తాన్‌బేగం, ఈవోఆర్‌డీ చంద్రశేఖర్, చెరుకూరి చౌదరి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యర్థాల ద్వారా పంచాయతీలకు ఆదాయం

మతుకుమల్లి(శావల్యాపురం): వ్యర్థాల సంపద కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయం వస్తుందని ఇన్‌చార్జ్ ఎంపీడీవో రాధాకృష్ణ అన్నారు. మండలంలోని మతుకుమల్లి గ్రామంలో నిర్మిస్తున్నసంపద కేంద్రాన్ని గురువారం మండల అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంద్రు హనుమంతరావు, తహశీల్దార్ కోటేశ్వరరావు, ఆర్ఐ శంకరరావు, టీపీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఆట స్థలాలకు భూమిపూజ

శావల్యాపురం: మండలంలోని మతుకుమల్లి గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో ఆట స్థలాల పనులకు గురువారం సర్పంచ్ ముంద్రు హనుమంతరావు, తహసీల్దార్ కోటేశ్వరరావు, ఎంపీడీవో రాధాకృష్ణ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముంద్రు హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ప్రత్యేక నిధులతో క్రీడాప్రాంగణాలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ ముంద్రు, ఎంపీడీవో, తహసీల్దార్

వ్యవసాయ పథకాలను వినియోగించుకోవాలి

మార్కెట్‌యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు

వినుకొండరూరల్: ప్రభుత్వ వ్యవసాయ పథకాలను రైతులు వినియోగించుకోవాలని మార్కెట్ యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు కోరారు. స్థానిక మార్కెట్ యార్డు ప్రాంగణంలో శాస్త్రవేత్తల, రైతుల కిసాన్‌గోష్టి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదినేని ఆంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండకు హార్టికల్చర్ హబ్‌గా చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగా ఉద్యానవన పంటలకు నియోజకవర్గంలో తగు ప్రాధాన్యతను ఇచ్చి వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా చేయడం జరుగుతుందన్నారు. ఆత్మ ప్రోగ్రామ్ ద్వారా రైతులను వివిధ జిల్లాలు, రాష్ట్రాల్లోని వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలకు తీసుకెళ్లి పంటసస్యరక్షణ విధానాన్ని తెలియజేస్తుందన్నారు. రైతులు తమ పంట పొలాల్లో పురుగు మందులవాడకాన్ని తగ్గించి సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న యంత్ర పరికరాలను, పచ్చిరొట్ట విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశుసంవర్థక శాఖ ఏడీ మాధవరావు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా రైతులకు సేవలను మరింత దగ్గర చేశామని, ప్రతి గ్రామంలో పశువైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ వి.సత్యనారాయణ, ఏడీఏ లక్ష్మి, లాంఫాం శాస్త్రవేత్త డయాన, ఏవో జి.వరలక్ష్మి, నీలకంఠేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ అధికారులు, మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారులు, సెరీ కల్చర్ అధికారులు, ఆత్మ సిబ్బంది, ఐదు మండలాల ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్‌యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు

ఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా రోగనిరోధక శక్తి మెరుగు

వైద్యాధికారి సునీల్‌నాయక్

వినుకొండరూరల్: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్యాధికారి సునీల్‌నాయక్ అన్నారు. మండలంలోని నాగులవరం, గోకనగొండ, చెట్టుపల్లి, ఉమ్మడివరం గ్రామాల్లోని పాఠశాలల్లో 1050మందికి వేయాల్సి ఉండగా 920మందికి గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యాక్సిన్‌ను సెప్టెంబరు 8 వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో వేయనున్నారని, దీన్ని ప్రతిఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా పిల్లలకు న్యూమోనియా, దద్దుర్లు, జ్వరం, మెదడుకు సంబంధించిన వ్యాధులు రావని అన్నారు. 9 నెలలు నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పున్నయ్య, సీహెచ్‌వో బేబీప్రమీల, ఏఎన్ఎం అమల, ప్రతాప్‌రెడ్డి, ఆరోగ్య, ఆశ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **శావల్యాపురం** : మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వైద్యాధికారి జయప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మతుకుమల్లి, కారుమంచి, శావల్యాపురం గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్‌ల్లోని విద్యార్థులకు గురువారం వైద్యసిబ్బంది రూబెల్లా వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు, ముంద్రు హనుమంతరావు, సీహెచ్‌వో ఆంజనేయులు, హెల్త్ సూపర్‌వైజర్లు చలపతిరావు, సుజాత, రావమ్మలు పాల్గొన్నారు.

● **బొల్లాపల్లి :** మండలంలోని సరికొండపాలెం స్కూల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లను డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి రూబెల్లా, తట్టు రాకుండా టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● **నూజెండ్ల**: మండలంలోని ములకలూరు జెడ్పీ పాఠశాలలో వైద్యాధికారి కల్యాణ్‌చక్రవర్తి విద్యార్థులకు రూబెల్లా, మీజిల్స్ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అరుణా	దండుపాళ్యం-2
వెంకటేశ్వర	ఫిదా
సురేష్	శమంతకమణి
కీర్తి	గౌతమ్‌నంద

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్:రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

చుక్కల భూములపై మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి

తహసీల్దార్ శివనాగిరెడ్డి

వినుకొండరూరల్: చుక్కల భూములపై మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శివనాగిరెడ్డి అన్నారు. మండలంలోని నడిగడ్డ పంచాయతీ కార్యాలయంలో గురువారం చుక్కల భూముల సమస్యలపై గ్రామసభను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నివేదికను కలెక్టర్‌కు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీహెచ్. మురళీధర్‌రావు, వీఆర్వో వీరనారాయణ, రైతులు ఉన్నారు.

మతుకుమల్లిలో..

శావల్యాపురం: మండలంలోని మతుకుమల్లి గ్రామంలో గురువారం చుక్కలభూములపై గ్రామసభను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్ఎస్ఆర్ రికార్డులో చుక్కలు ఉన్న రైతులు ఈ నెల 10వ తేదీలోపు 12 సంవత్సరాలు పైబడి వారి ఆధీనంలో ఉన్న భూముల దస్తావేజులు, పట్టాదారు పాస్‌పుస్తకాలతో పాటు ఈసీ, 1బీ అడంగల్‌తో పారం-3 పూర్తి చేసి గ్రామరెవెన్యూ అధికారులకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంద్రు హనుమంతరావు, ఆర్ఐ శంకరరావు, వీఆర్వో జాన్‌సైదా తదితరులు పాల్గొన్నారు.

పమిడిపాడులో..

నూజెండ్ల : చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్ఐ సుబ్బారావు తెలిపారు. మండలంలోని పమిడిపాడు గ్రామంలో రెవెన్యూ అధికారులు గురువారం చుక్కల భూములపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆనందకుమార్, తదితరులు పాల్గొన్నారు.

రూ.పది నాణెంపై తగ్గని వదంతులు



బొల్లాపల్లి: పది రూపాయాల నాణేలు చెల్లవంటూ వస్తున్న వదంతులు ఆగడంలేదు. వ్యాపారులు తిరస్కరిస్తుండటంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. బ్యాంకర్లు పది నాణేలు లెక్కించడం వీలుకాక ఖాతాదారుల నుంచి తీసుకోడం లేదు. గత ఏడాది నవంబరులో పెద్దనోట్ల రద్దు సమయంలో పది నాణేలు కూడా చెల్వని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. విద్యుత్ చెల్లింపులు, హోటళ్లు, ఆటో డ్రైవర్లు, పెట్రోలు బంకుల్లో కూడా తీసుకోకపోతుండటంతో ప్రజలు బిక్కమోహం వేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య

ఫోన్ నెంబర్ : 9985411238

భవిత సెంటర్‌ను సందర్శించిన నెదర్లాండ్ బృందం

బొల్లాపల్లి : స్థానిక ఎస్సీ కాలనీలోని భవిత సెంటర్‌ను బుధవారం నెదర్లాండ్‌కు చెందిన హనీ, నరసరావుపేట ఇంటీగ్రేడ్ బృందం ఇందిర సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెంటర్‌కు కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తామన్నారు. అనంతరం ఒక వీల్‌చైర్, కార్నర్ సీటును అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో జప్రుల్లా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రాయితీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.పాపయ్య, ఐఈఆర్‌టీ బాబూరావు, శ్రీధర్, కాశీం వలి తదితరులు పాల్గొన్నారు.



భవిత కేంద్రంలో నెదర్లాండ్‌కు చెందిన హనీ బృందం